SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

ప్రజాశక్తి

Vol. 3, no. 3

(Jul. 21, 1943)

బెజవాడ, 1943

Record no. 683

Prajāśakti

Vol. 3, no. 3

(Jul. 21, 1943)

Bejavāḍa, 1943

Record no. 683

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25 A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

ప్రజాశక్తి : భారత కమ్యూనిస్టుపార్టీ ఆంధ్రకమిటీ పత్రిక -- Vol. 1, no. 1 [June 17, 1942] - Vol. 2, no. 115 [April 30, 1947]

బెజవాడ : Katragadda Rajagopalarao, 1942-1947.

310 v. ; 36 cm.

Weekly

In Telugu.

Published as Weekly from 1942-1946, and daily thereafter.

Vol. numbering irregular: Vol. 1 and Vol. 2 repeated after Vol. 7.

Library lacks: Vol.5, no. 18-21, Vol. 1, no. 374, Vol. 2, no. 18, 22-23, 65, 71, 78, 96, 105.

Record no. 683

Prajāśakti : Bhārata Kamyūnisṭupārṭī Āṃdhrakamiṭī Patrika -- Vol. 1, no. 1 [June 17, 1942] - Vol. 2, no. 115 [April 30, 1947]

Bejavāḍa : Katragadda Rajagopalarao, 1942-1947.

310 v. ; 36 cm.

Weekly

In Telugu.

Published as Weekly from 1942-1946, and daily thereafter.

Vol. numbering irregular: Vol. 1 and Vol. 2 repeated after Vol. 7.

Library lacks: Vol.5, no. 18-21, Vol. 1, no. 374, Vol. 2, no. 18, 22-23, 65, 71, 78, 96, 105.

Record no. 683

35mm microfilm

Image placement: IA (IIA) IB IIB   Date filming began: 6 February, 2006

12 పేజీలు : 0-2.0

PRAJASAKTI

Regd. No. M. 4486

: సంపాదకవర్గం :
మద్దుకూరి చంద్రశేఖరరావు
(సంపాదకుడు)
కంభంపాటి సత్యనారాయణ
పుచ్చలపల్లి సుందరయ్య
తుమ్మల వెంకటరామయ్య
చలసాని వాసుదేవరావు

ప్రజాశక్తి

భారత కమ్యూనిస్టుపార్టీ
ఆంధ్రకమిటీ పత్రిక

సంపుటి 3 | బుధవారం 21-7-43 బెజవాడ | సంచిక 3

జాతీయ నినాదాలవెనుక ప్రబల ప్రజాశక్తి కదలివస్తూంది

ఉత్తేజకరమైన కమ్యూనిస్టు ఊరేగింపు ప్రాధాన్యత

11-7-43 మరువరాని దినం బెజవాడ నగర చరిత్రలో - అంతేకాదు. ఆంధ్రదేశ చరిత్రలో అరుణాక్షరాలతో నిలిచిపోగలరోజు. ఆనాడొక అపూర్వ ప్రజాసంఘటనను జూచి, ఉత్తేజితులు కాగల మహదవకాశం బెజవాడ పౌరులకు లభించింది. ఐక్యప్రజా సంఘటిత స్వరూపాన్ని నమూనాచూచి ఆవేశపూరితులు కాగలిగారు బెజవాడ ప్రజలు.

భారత కమ్యూనిస్టుపార్టీ ఆంధ్రకమిటీ సమావేశ కార్యక్రమంలో ఆనాటి అంశం పార్టీ సభ్యుల, సానుభూతి పరుల ర్యాలీ. అంతకు ముందురోజు సాయంత్రం నుంచి వివిధ ప్రాంతాలనుండీ వందలకొలది పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, సుశిక్షిత సైనిక దళాల్లాగా బారులుతీరి బెజవాడ నగరాన్ని ప్రవేశించడం ప్రారంభించారు. రైలుస్టేషనునుంచి, బస్సుస్టాండునుంచి, పడవలరేవు దగ్గరనుంచి రెపరెపలాడే ఎర్రజెండాలతో, జయజయధ్వానాలతో, సమరగీతాలతో కమ్యూనిస్టు యోధుల దళాలు బారులుతీరి రాష్ట్రఆఫీసువైపు రాసాగాయి. మరునాడు (11 వ తేదీ) ఉదయం 8½ గంటలవరకు ఈదళాలువస్తూనేవున్నాయి. ఈ దళాలు రావడం, వాటివాటి విడుదులకు వెళ్ళిపోవడం అంతా సక్రమంగా సాగిపోతూంది.


సమరగీతాల మేలుకొలుపులు

11 వ తేదీ ఉదయం - ఇంకా చీకట్లు వదలిపోకముందే, అప్పుడే కొత్తగా వచ్చిన దళాలు విజయగీతాలతో రాష్ట్ర ఆఫీసు చుట్టుపక్కల ప్రజలను మేలుకొలిపాయి.

ఊరేగింపు 9-30 గంటలకు బయలుదేరాలని నిర్ణయించారు. 8-30 గంటల నుంచే ఆయా విడుదులనుంచి సభ్యులు, సానుభూతిపరులు బారులుతీరి ఆఫీసు దగ్గరకు వచ్చి, ముగ్గురేసి చొప్పున వరుసలుతీర్చి నిల్చోవడం ప్రారంభించారు. అలా, చూస్తూండగానే ఈ శ్రేణి ఫర్లాంగుల కొలది పెరిగిపోవడం ప్రారంభించింది. అప్పటికింకా వస్తూన్న కొత్తదళాలు, ఎంతో శిక్షణతో దానిలోచేరి పోతున్నాయి. ఇక కొద్దిసేపటికి ఊరేగింపు బయలుదేరుతుందనగా మహిళాదళాలువచ్చాయి.

ఈమహాసైన్యంలో, ఆంధ్రదేశంలోని అన్ని జిల్లాలనుంచి వచ్చిన దళాలున్నాయి. అగ్రభాగాన, ఎర్రజెండాను ఎంతో ఆప్యాయంగా గుండెకు అంటబట్టుకొని నిలచాడు 65 ఏండ్ల సుంకర రామచంద్రుడుగారు. అక్కడక్కడ చిన్నచిన్నదళాలుగ ఏర్పడి తమ లేత గొంతుకలతో విజయగీతాలను పాడుతూన్నారు 10,12 ఏండ్ల బాలసంఘ సభ్యులు. ఈ అట్టహాసాన్నంతాచూచి దిగ్భ్రమ పడుతూన్న చంటిబిడ్డలను బుజ్జగిస్తున్నారు మహిళాదళంలోనితల్లులు.

అంతా సిద్ధమయింది. "స్వతంత్ర భారత్‌కీ జై" అనే సింహగర్జన దిక్కుదిక్కుల మారుమోగింది. "కమ్యూనిస్టుపార్టీకిజై" అనే రెండో నినాదం నాలుగు దిక్కులవ్యాపించింది. "హిందూ ముస్లిం ఐక్యత కావాలి" "జాతీయ నాయకులను విడుదల చేయాలి" "జాతీయ ప్రభుత్వం కావాలి" "ఫాసిజాన్ని నాశనం చేయాలి" "తిండి కరువుపోగొట్టాలి" "చవుక బట్టలుకావాలి" అనే ప్రజానినాదాలతో ఊరేగింపు బయలుదేరింది.





ఊరేగింపులో అగ్రభాగం మొదటి వరుసలో ఎడమవైపున జెండాపట్టుకొన్న వృద్ధు సుంకర రామచంద్రుడుగారు (కుడ్యుగల్లు)

★

మూడువేలమంది సుశిక్షణతో, సాగిపోవడం ప్రారంభించారు. వారందరూ పార్టీసభ్యులు, సానుభూతిరులే. వారిలో నాలుగువందలమంది స్త్రీలు. ఊరేగింపు ఆరుఫర్లాంగుల వరకు వ్యాపించింది. ముందూ వెనుకా రెడ్‌గార్డ్సు అరుణపతాకాలతో సాగివస్తున్నారు.

"ప్రజాశక్తి కదిలింది"

కొంతమంది విజ్ఞానులు ఈబ్రహ్మాండమైన ప్రజాశక్తి ప్రదర్శనంచూచారు. "అబ్బ ప్రజాశక్తి కదలింది-ఇక దాని నెవరాపగలరు," అని ఉత్సాహాన్ని పట్టలేకపోయారు ఆనాడు ఊరేగింపు సాగిపోతూంటే-ఇరుప్రక్కల క్రోగయి చూస్తూన్న వేలాది ప్రజల కళ్ళల్లో ఈభావమే మెరసింది. తిండీ, బట్టకు, కరువై; దేశం దారి తెలియని దీనావస్థలోపడి ఆక్రోశిస్తున్న స్థితిలో కమ్యూనిస్టుపార్టీ ఐక్యతా సందేశాన్ని ఆశాజ్యోతిలా అందజేసింది. కరువును పోగొట్టడానికి, ప్రియనాయకులను విడిపించుకోడానికి, దేశసౌభాగ్యానికి ఒకమహత్తరమయిన ఆయుధాన్ని చూపింది. ఇదంతా వట్టిమాటలమూట కాదనే విషయం. మూడు వేల మంది కమ్యూనిస్టు యోధులు ఈఐక్యతా ఆయుధాన్నిబట్టి ప్రజల్ని ముందుకు నడపడానికి సిద్ధంగా వున్నారన్న సంగతి ఆనాడుప్రజానీకం గుండెలో నాటుకుపోయింది.

ఈ మూడువేలమంది మాత్రమే కాదు. వారి నాయకత్వాన నడుస్తున్న వేలకొలది రైతు, కార్మిక, యువజన, విద్యార్థి, మహిళా, బాల సంఘసభ్యులు ఈ ఆయుధాన్ని బట్టి దేశాన్ని నడిపింప నున్నారని గ్రహించారు. ఆశ, నూతనోత్సాహం, కొత్త చైతన్యం అగ్రోగయిన వేలాది ప్రజల కళ్ళల్లో మెరిసాయి.

ఊరేగింపు కొన్ని ఫ్యాక్టరీల ముందునుంచి పోతూంది. కార్మిక, కర్షకుల సుత్తీ కొడవలి జెండాక్రింద సాగిపోతూన్న ఆ ఉత్తేజకర ప్రదర్శనను చూచారు కార్మికులు. తమ సంఘశక్తికిఉప్పొంగిపోయారు. "కాంగ్రెసుతరువాత మనకమ్యూనిస్టు పార్టీయేనురా!అనిసగర్వంగా అన్నారు. చౌకధరలకు తిండీ, బట్ట ఇప్పించడానికి ఇప్పుడు జరుగుతూన్న కృషి ఇంకా అధికతరమవుతుందని నమ్మారు.

ఇంకా ముందుకు సాగిపోతూ ఊరేగింపు కొత్త సిమెంటు వంతెనల్ని సమీపించింది. అక్కడ మిద్దెలమీద నిలుచున్నవారికి సిమెంటువంతెనలు, కొద్దిదూరాన కనకదుర్గకొండలు చక్కగా కనబడతాయి. ఊరేగింపు వచ్చింది. అక్కడ పోలీసుస్టాండుగా ఉన్న దిబ్బనుచుట్టి అగ్రభాగం వంతెనమీదుగా సాగిపోయింది. ఆపైని మలుపు కూడా తిరిగి ఎంతో దూరం ముందుకు వెళ్ళింది. కాని ఊరేగింపు వెనుక భాగం ఇంకాఎక్కడో వెనుకఉంది. మిద్దెలమీదున్నవారు ఆశ్చర్యంతో నిశ్చేష్టులై చూస్తున్నారు. "ఇంత పెద్దసేన వున్న పార్టీ చేయలేనిదేమిటి!" అనుకున్నారు.

కూలీలు పనిచేసు కొంటున్న ప్రాంతంగుండా సాగిపోతూంది ఊరేగింపు. "కూలి సంఘాలకు జై," "రైతు సంఘాలకుజై." "తిండి కరువు పోవాలి, చవుకబట్టలుకావాలి," అనే ఒకొక్క నినాదం వారి హృదయాల్లో ఒక్కొక్క పండుగచేసింది. "ఇదంతా తమకోసమే. తమ క్షేమంకోసమే ఈ శక్తిఅంతా" అని గుండెనిబ్బరం పొందారు. వారి నిరుపేద ముఖాలలో ఆశ,ఆనందం మిలమిలామెరిశాయి.

మరికొద్ది దూరంగడిచాక బీద కుటుంబాల స్త్రీ లెందరో పనులు చేసుకుంటూ ఆగి చూశారు. తమ జాతివారే వందలకొలది ఆ ఊరేగింపులో సాగిపోవడం చూశారు. వాళ్ళల్లో కొన్ని తమకు పరిచయమయిన ముఖాలే చవుకడిపోదగ్గర ఎండనక, వాననక తమకోసం కష్టపడేవారున్నారు. ఆ ఊరేగింపులోని స్త్రీలల్లో, స్త్రీజాతికేదోవిప్లవం వచ్చినట్టు ఆవేశంతో మెరిసిపోయారు.

తాము నిరుపేద జీవనంలో కుంగిపోతున్నా తమవారు వరుగువరుగున ముందుకు పోతున్నారుకదా అని పొంగిపోయారు.

కుక్కకాటుకు చెప్పుదెబ్బ

ఆస్త్రీలలా ఆనందంతో చూస్తుంటే, ఇద్దరు చదువుకున్న పశువులు ఊరేగింపులోని స్త్రీలను గురించి ఏదో అన్నారు. ఈ బీదస్త్రీలు నడుం బిగించారు. "నీచుల్లారా- వాళ్ళ కాలిగోరుకు సరిపోలరుమీరు. కలవారి కుటుంబాల్లో పుట్టి కూడా వారు మాలాంటివారికోసం కష్టపడుతున్నారు. తిని తిరిగి కొవ్వెక్కి నోటికివచ్చినట్లు మాట్లాడుతున్నారా!" అని గద్దించేసరికి మన వీరులు తోకముడిచి కాళ్ళకు బుద్ధి చెప్పారు.

★

"కాంగ్రెస్ జిందాబాద్"

మరికొంత దూరాన ముస్లిం ప్రాంతం. ఆనాడు కుల మత విభేదాల నెరుగని ఒక పెద్దసేన బారులుతీరి, "హిందూ ముస్లింలు ఐక్యమవాలి," "స్వయం నిర్ణయ హక్కు అంగీకరించాలి" అంటూ గర్జిస్తూ ముందుకు పోతూండడం చూశారు. తమ హక్కులకు అండగా ఒక్క తమ లీగే కాదనీ, దేశభక్తులయిన వేలకొలది ప్రజల సంఘటితశక్తి కూడా ఉన్నదని గుర్తించారు. "కాంగ్రెసు జీవించాలి," "గాంధీని విడిపించాలి," అని వాళ్ళల్లో ఎన్నోగొంతుకలుఎలుగెత్తి చాటాయి. ఇలాంటి సంఘటిత ప్రజాశక్తులతో చేతులు కలిపితేనే తమకు, భారతప్రజలందరికీ ముక్తి అని గుర్తించారు. ఉప్పొంగుతున్న హృదయాలతో ఉరేగింపును దీవించారు.

ఆశాజ్యోతుల్ని వెదజల్లుకొంటూ ఊరేగింపు రైల్వేస్టేషన్ ఓవర్‌బ్రిడ్జిమీదుగా సాగిపోతూంది. మిలిటరీ రైళ్ళలో వున్న సైనికులు గుంపులు గుంపులుగా నిల్చొని చూస్తున్నారు. "ఫాసిజం నశించాలి", "దేశ రక్షణ చేయాలి," అనే నినాదాల అర్థంవారుతెలుసుకున్నారు. భారతదేశరక్షణలో తమ వెనుక నిలబడగల ప్రజాసైన్యాలు తయారవుతున్నా యని చూచారు. ప్రభుత్వం తగిన అవకాశాలిస్తే ఎంత బాగుంటుంది! అని గుర్తించారు.

ముందుకే, మున్ముందుకే సాగిపోతూంది ఊరేగింపు. సమావేశం జరుగనున్న జింఖానా మైదానాన్ని సమీపించింది. మొదటి వరుస గేటు దాటింది. తరువాత 20 నిమిషాలకు చివరివరుసలోపలికివచ్చింది. అక్కడ కామ్రేడ్ సుందరయ్య, రాష్ట్రనాయకులు తమఉత్తేజకర సందేశాలతోసిద్ధంగా వున్నారు.

ఆఊరేగింపు, అనాటి బ్రహ్మాండ మయిన బహిరంగసభపార్టీనిప్రజల్లోకితీసుకుపోయాయి.

ప్రజాశక్తి

బుధవారం 21-7-1943

ఆహారపరిష్కార సమావేశం

ఈనెల మొదటివారంలో సమావేశమయిన ఆహారపరిష్కారమహాసభయొక్క సూచనలపై ఇండియాప్రభుత్వం తన నిర్ణయాలను ప్రకటించింది. ఈసభజరుగకముందు ఆహారపదార్థాలపై కంట్రోలు తొలగించి, స్వేచ్ఛా వ్యాపారానికి అవకాశ మివ్వబడు తుందనే వదంతులు వ్యాపించాయి. స్వేచ్ఛావ్యాపార మనే పేరుతో ధాన్యపు వ్యాపారస్థులు, తిండిదొంగలు ఆరునెలలక్రితం గోధుమలపై కంట్రోలును రద్దుచేయించు కొన్నట్లే, తిరిగి ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి ప్రయత్నించారు. కాని, ప్రజాసామాన్యానికి వ్యతిరేకంగా నిల్వవ్యాపారస్తులు వేసిన ఎత్తులకు ప్రభుత్వం లొంగలేదు. ఇప్పటికే తీవ్రంగావున్న పరిస్థితులను యింకా విషమింపజేయడానికి ప్రభుత్వం నిరాకరించింది.

పట్టణాలలో రేషనింగ్‌ను క్రమక్రమంగా అమలుజరపాలని నిర్ణయించబడింది. ఇది ఎన్నాళ్లక్రితమో జరుగవలసింది. ఇప్పటికైనా ఆహ్వానించదగిందే. కాని మద్రాస్‌ప్రభుత్వ అడ్వైజరు సర్. హుడ్ 12 వ తేదీన మాట్లాడుతూ రేషనింగ్ స్కీముపై చన్నీళ్లుపోశాడు. రేషనింగు పెడితే మద్రాసునగరానికి యిపుడున్న ధాన్యం 15 రోజులకే సరిపోతుందనీ, చాలమంది ప్రజలు రేషనింగ్ కోరడంలేదనీ చెప్పాడు. అంటే, పట్టణాలలో రేషనింగ్‌ను అమలుజరపాలనే ఇండియాప్రభుత్వ నిర్ణయాన్ని మద్రాసుప్రభుత్వం బుట్టదాఖలుచేయ బూనుకుందని స్పష్టమవుతూంది. దుకాణాలలో జరుగుతూన్న మోసాలు ఉదాహరణగాచూపి, సర్ హుడ్ రేషనింగ్‌ను అమలుపెట్టినా వేచివుండటమనే యిబ్బంది వుంటుందని చెప్పాడు. ఆహారపదార్థాల పంపకంలో వున్న అరాజకాన్ని తొలగించడానికి, వర్తకుల మోసాన్ని అరికట్టి, ప్రజలకు తిండి సప్లయిచేయడానికి సమగ్రమైన ప్లాను, రేషనింగ్ అవసరం. కాని అడ్వయిజర్ కేవలం కష్టాలనుచూపి పరిష్కారమార్గాన్నే వదలివేస్తున్నాడు. ఇండియాప్రభుత్వం సూచించిన పట్టణాల రేషనింగ్ స్కీమును ప్రస్తుతం అమలుజరుప నిరాకరించాడు.

ఇండియాప్రభుత్వం ఆహారపదార్థాలకు ప్రస్తుతం గరిష్ఠధరను నిర్ణయం చేయ నక్కరలేదన్నది. రాష్ట్రాలు, సంస్థానాలు ఖరీదులను హద్దులలో వుంచడానికి అధికారం కలిగివున్నాయంది. అంటే, కేంద్రంనుంచి ధరలకంట్రోలు వుండదన్నమాట. అపుడు ధరలు అన్నిచోట్ల ఒక రకంగా వుండవు. ఇప్పటివలెనే బియ్యంధర ఒక రాష్ట్రంలో మణుగు 1కి రు. 6, మరో రాష్ట్రంలో మ 1కి 30 రూ. వుండి ధరలలో అరాజకం కొనసాగుతుంది. ధరలు ప్రజలకు అందుబాటులో లేనపుడు, ఆహారపదార్థాలు తగినంతగా దొరకనపుడు, ఆహారకరువు రానురాను మరింత దుర్భరమవుతుంది.

అన్నిటికంటే విషాదకరమైన విషయం, ఆహారపదార్థాలకులోటు వున్నరాష్ట్రాలను వాటిగతి నవేనిర్ణయించు కోవాలని వదలి వేయడం. కేంద్రప్రభుత్వం సమగ్రమైన ఒక ప్లానుప్రకారం ఆహారపదార్థాల పంపకాన్ని చేయ నిరాకరించింది. పంపకంలోవున్న అరాజకాన్ని, నిల్వవ్యాపారస్తుల మోసాన్ని, ఎదుర్కోడానికి అవసరమయిన పూర్తి కంట్రోలును చేపట్ట నిరాకరించింది.

బెంగాలులో కరువు విపరీతంగా వున్నపుడు సంయుక్త రాష్ట్రాలు, బీహారు, అస్సాం రాష్ట్రాలు హెచ్చుగా పండిన రాష్ట్రాలయినా, సహాయపడ నిరాకరించాయి. బీహారులో గోధుమపంట అచ్చటిప్రజల అవసరాలకంటే హెచ్చుగాపండినా, కేంద్రప్రభుత్వం దానికి సప్లయి చేయవలసివచ్చింది. పంజాబులో బాధ్యుడైన ఒక మంత్రి శ్రీ చోటూరామ్ వ్యవసాయదారులను సరుకు నిల్వచేయమని ప్రోత్సహించాడు. ఆహారసభలో కూడ పంజాబుప్రతినిధి గోధుమల వ్యాపారంలో లాభంపొందే విధానాన్ని సమర్థించుకొన్నాడు. ఈ విధంగా ధాన్యపు వర్తకులు, రాష్ట్రప్రభుత్వాధికారులు సంకుచితంగా ప్రవర్తించునపుడు ఆహారపదార్థాల పంపకానికి బాధ్యతవహించక పోవడమంటే, ఆకలిచే మాడుతున్న లక్షలకొలది ప్రజలను వారిగతికి వదలి వేయడమన్నమాట.

సర్వతోముఖమైన కంట్రోలు, పంపకం ఎర్పాటు చేయనిరాకరించినపుడు, తిండిదొంగలకు వ్యతిరేకంగా కఠినమైన చర్యలు తీసికొంటామనడం కేవలం వాగ్దానం గానే వుండిపోతుంది. ఇండియా ప్రభుత్వ స్కీములో ప్రజలకు స్థానమేలేదు. రేషనింగును అమలు జరుపుటలోగాని, దొంగమార్కెటును అరికట్టడంలోగాని ప్రజల సహకారం పొందడానికి ఎట్టిప్రయత్నం లేదు. బెంగాలు మంత్రివర్గం ప్రజల ఆహారకమిటీలను గుర్తించాకనే తిండిదొంగల నిల్వసరుకును కొంతవరకైనా బయటపెట్టి ప్రజలకు ఆహారాన్ని సప్లయిచేయగలిగింది. ఈ అనుభవాన్నిబట్టి అయినా ప్రతిచోట ప్రజల ఆహారకమిటీలను గుర్తించి, వాటిసహకారంతో ప్రభుత్వం ఆహారసమస్యా పరిష్కారానికి పూనుకోవాలి.

ప్రభుత్వం సమగ్రమైన ప్లాను వేయకపోవుటచే ప్రజలపైన, ఆహారకమిటీలపైన మరింత బాధ్యత పడింది. ఆహారకమిటీలు తిండిదొంగలకు వ్యతిరేకంగానూ, సంకుచిత రాష్ట్రాధికారులకు వ్యతిరేకంగానూ, ప్రజాభిప్రాయాన్ని సమీకరించాలి. ప్రజాపార్టీలు, సంస్థలు ధైర్యంతో చొరవతీసికొని అన్నిరాష్ట్రాలలోనూ పనిచేస్తే, నిల్వవ్యాపారస్తులను బట్టబయలు చేయవచ్చు. ఆహారసమస్యా పరిష్కారానికి సరియైన మార్గాలను సూచించి ప్రభుత్వం వాటిని అమలుజరుపునట్లు ఒత్తిడిచేయవచ్చు. అపుడే వేలకొలది ప్రజల ప్రాణాలను రక్షించి జపాన్ దురాక్రమణకు వ్యతిరేకంగా ప్రజల మనోనిబ్బరాన్ని కాపాడగలుగుతాము.

★ మన రాజకీయాలు

గాంధీజీ సూచించే పరిష్కారమార్గం

మనదేశ భవిష్యత్తును గురించి జాతీయవాదులలో వ్యాపించియున్న నిస్తబ్ధత, నిరుత్సాహం, క్రమంగా తొలగుతోంది. సామ్రాజ్యవాదుల చేతుల్లోఉన్న చొరవను మన దేశనాయకులు లాక్కో ప్రయత్నించడం ప్రశంసించవలసిన విషయం. సంయుక్తపరగణాల మాజీ పార్లమెంటరీ కార్యదర్శి, శ్రీ గోపీనాధ శ్రీ వాస్తవ కాంగ్రెసు దేశభక్తుల కొక చక్కని మార్గం చూపుతున్నాడు. జైళ్ళ బయటఉన్న అఖిలభారత కాంగ్రెసుకమిటీ సభ్యులు సమావేశమై, గత అగస్టులో ప్యాసైన తీర్మానాన్ని ఉపసంహరించుకోవలసిందని విజ్ఞప్తిచేశాడు. గాంధీజీకూడా మళ్ళీ వైస్రాయితో ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతున్నాడనీ, అగస్టు తీర్మానాన్ని ఉపసంహరించుకోవడానికి తాను సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశాడనీ, వార్తలు వ్యాపిస్తున్నాయి.

లొంగిపోవడం కాదు

ఏతీర్మానాన్ని జపాన్ ఏజంట్లు వినియోగించుకొని దేశరక్షణను భగ్నంచేయజూచారో, ఏతీర్మానం "స్వాతంత్ర్యపోరాటా"నికి పిలుపు అని దేశభక్తులు, ప్రజలు భ్రమపడ్డారో, ఏ తీర్మానాన్ని ఆధారం చేసుకొని బ్రిటిష్ సామ్రాజ్యవాదులు కాంగ్రెసుసంస్థను గూర్చి దుష్ప్రచారం చేశారో, అట్టి ఆగస్టు తీర్మానాన్ని ఉపసంహరించుకొని ప్రజల్ని దేశరక్షణ వైపు, జాతీయప్రభుత్వం వైపు నడుపడానికి పూనుకోవడం ప్రతిస్వాతంత్ర్య పిపాసికి ఉత్సాహంయివ్వకమానదు. దేశరక్షణ విషయంలో మన విధుల్ని నెరవేర్చడానికి, జపాన్ ఏజంట్ల దుష్ప్రచారాన్ని అరికట్టి వారి బలాన్ని నాశనం చేయడానికి, యీ చర్య మొదటిఅడుగు. దేశంలో వ్యాపించిన జాతీయ సంక్షోభాన్ని అంతంచేసి, నిరంకుశాధికారుల పన్నాగాన్ని ఓడించడానికిది చక్కని అయుధం. జాతీయైక్యతకు, జాతీయప్రభుత్వ స్థాపనకు యిది సోపానం. గాంధీజీ దేశానికి ఈ విధంగా మార్గం చూపడంవల్ల, కాంగ్రెసు-గాంధీజీ ప్రజలకునాయకులై దేశస్వాతంత్ర్యం వైపు వారిని నడపగల్గుతారు. కాబట్టి, ప్రతి కాంగ్రెసువాది, స్వాతంత్ర్యంకోరే ప్రతి దేశభక్తుడు, యీ మార్గానికి తమ అంగీకారం తెలియజేయవలసియుంది.

లీగ్ దేశభక్తులలో ఆవేదన

ఇటు ముస్లింలీగ్ దేశభక్తులలోకూడా జాతీయ సంక్షోభాన్ని పరిష్కరించి తీరాలనే ఆవేదన ఎక్కువౌతూంది. బెంగాల్‌లో, బోగ్రాజిల్లా ముస్లింలీగ్ కార్యదర్శి మౌల్వీ అబ్దుల్ సతార్ తరాఫ్‌దార్ జిన్నాకు గాంధీజీ రాసిన లేఖను యివ్వ నిరాకరించిన ప్రభుత్వ చర్యను ఖండించుతూ, యిలాచెప్పాడు: "మన దేశంయొక్క పెద్దనాయకు లిద్దరు లీగ్-కాంగ్రెసు ఐక్యతకై దగ్గరకొస్తున్నారు. వారుఉభయులూ సమావేశం కాగలిగితే, హిందూ-ముస్లిం సమస్య పరిష్కరించబడియుండేది." నవగొవాన్ ముస్లింలీగ్ కార్యదర్శి (రాజషాహిజిల్లా) యిలా రాశాడు: "ముస్లింలీగ్‌తో కాంగ్రెసు చేతులుకలప పూనుకోవడం ప్రశంసించవలసిన విషయం. కాని, కాంగ్రెసు జాతుల స్వయం నిర్ణయహక్కును గుర్తించవలసియుంది. అలాగే ముస్లింలీగ్ కాంగ్రెసు నాయకుల విడుదలకై కృషిచేయాలి." సంయుక్తపరగణాలలో, ఇటావా సిటీ ముస్లింలీగ్ కార్యదర్శి, యు. పి. రాష్ట్ర షియా కాన్ఫరెన్సు సహాయ కార్యదర్శి కూడా లీగ్-కాంగ్రెసు ఐక్యతకై కమ్యూనిస్టుపార్టీ గావించే కృషిని ప్రశంసిస్తూ లేఖలు రాశారు. "మీరు గాంధీజీని చూడ నిరాకరించడం సరికాదు. నేటి జాతీయ సంక్షోభాన్ని అంతంచేయడానికి మీరు గాంధీజీని కలుసుకోవడంఅత్యవసరం," అంటూ సుమారు 1 లక్ష మంది ఖాక్సార్లు జిన్నాకు టెలిగ్రాంలు, జాబులు, పంపి ఒత్తిడి తీసుకొస్తున్నారు.

బొంబాయి కార్మికుల విజయం

దేశరక్షణ విషయంలోను, ప్రతిష్టంభనను అంతమొందించి ప్రజలకు తిండి,గుడ్డ సప్లయి చేయడంలోను, బొంబాయి కార్మికవర్గం ముందంజవేసి దేశభక్తులకు మార్గం చూపుతోంది. బొంబాయి బట్టల మిల్లులన్నీ ఆదివారంనాడు మూసివేయబడ్డంవల్ల విద్యుచ్ఛక్తి అరోజున వృధా అవుతోందికాబట్టి తాము పంతులప్రకారం వారంలో ఒక్కొక్కరోజు సెలవు తీసుకుంటామని కార్మికులు సూచించారు. కాని, యజమానులు, ప్రభుత్వోద్యోగులు కలిసి, వ్యతిరేకించడమేగాక, కార్మికుల్ని పనినుండి తొలగించ ప్రయత్నించారు. కాని సంఘటిత కార్మికశక్తి యెదుట, ఆటంకాలు ఎక్కడ నిలవగలవు? కార్మికులసూచనను బొంబాయి ప్రభుత్వం అమలు పరచడాని కంగీకరించి, వివరాలతో గూడిన ఒక ప్లానును ప్రకటించింది.

బ్రిటిష్ ప్రజాభిప్రాయం

బ్రిటన్‌లోకూడా అభివృద్ధినికోరే ప్రజాభిప్రాయం భారతదేశ ప్రతిష్టంభనను అంతం జేయ పూనుకొంది. ఈనెల 15 వ తేదీని లండన్‌లో "భారత స్వాతంత్ర్య హక్కును గురించి అంతర్జాతీయంగా ప్రచారం చేసే కౌన్సిల్" సమావేశమైనప్పుడు, బివన్ అనే పార్లమెంటు సభ్యుడు యిలాఉపన్యసించాడు: "కేవలం నాజీలకు జయంకలుగకుండా చేయడానికేనా మన మీయుద్ధంలో ప్రవేశించినది? కాదు. కొన్ని ముఖ్యమైన సిద్ధాంతాలను అమలు పరచడానికి. అవి బ్రిటన్‌కు ఎంత వర్తిస్తాయో ఇండియాకుకూడా అంతే వర్తించాలి." ఈ సంస్థకు అమెరికాలోను, రష్యాలోను, చైనాలోను, కూడా శాఖలు స్థాపించబడబోతున్నాయని సభలో తెలియజేశారు. ఈనెల మొదటివారంలో జరిగిన 16 వ బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ మహాసభలో, బ్రిటిష్ ప్రభుత్వం ఫాసిస్టు వ్యతిరేక రాజకీయ ఖైదీలందరినీ విడుదల చేయాలనీ; వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కలిసి తాత్కాలిక జాతీయ ప్రభుత్వ స్థాపనకై సమావేశం కావడానికి అవకాశమీయవలసిందనీ, తీర్మానించబడింది. ఎమాల్గమేటెడ్ ఇంజనీరింగ్ యూనియన్‌లో కార్యనిర్వాహక సభ్యుడైన జోస్కాట్ యిలా ఉపన్యసించాడు: "నేడు బ్రిటిష్ ప్రభుత్వం అవలంబించే పాలసీవల్ల భారతీయులు ఫాసిస్టు వ్యతిరేక పోరాటంలో తీవ్రంగా పాల్గొనజాలకున్నారు. పాతకాలపు పద్ధతులు మారితీరాలి. మన మాదిరిగానే భారతీయులుకూడా ఫాసిజాన్ని బాగా అసహ్యించుకొంటున్నారు. అది నశిస్తే, మనవలె ఆనందిస్తారు; జయిస్తే, మనవలె బాధలకు గురిఅవుతారు.

ఈవిధంగా, దేశంలోను, దేశంబయట, పరిస్థితులుమనకనుకూలంగామారుతున్నాయి. ప్రపంచ ప్రజలకూ, మనకూ స్నేహసంబంధం ఎక్కువౌతూంది. మన దేశభక్తులుకూడా తమవంతు కర్తవ్యాన్ని నిర్వహించాలి. ప్రజలను నేడు పీడించుతున్న ఆహార సమస్య, బట్టల కరువు వగైరా యిబ్బందులను తీర్చడానికి అన్నిపార్టీల దేశభక్తులు కలసి పనిచేయాలి, తద్వారా దేశరక్షణ, ఆహార సమస్య, కాంగ్రెసు నాయకులవిడుదల, ముస్లింజాతుల స్వయంనిర్ణయహక్కుపై ఆధారపడిన జాతీయైక్యతలనునిర్మించాలి. దీనికి ప్రాతిపదికగా వైకార్యక్రమంపై పనిచేయ బూనుకొన్న సంయుక్త మంత్రివర్గాలను రాష్ట్రాలలో నిర్మించడానికి పూనుకోవాలి. ఆవిధంగా చొరవ చేయడంవల్లనే దేశభక్తులుమన మాతృదేశభావి చరిత్రను నిర్మించడాని కవసరమైన అధికారాన్ని హస్తగతంచేసుకోగల్గుతారు. జపాన్ దాడిని జయప్రదంగా ఎదిరించగల ప్రజోద్యమాన్ని, స్వాతంత్ర్యసాధనకవసరమైన ప్రజాబలాన్ని సమీకరించగల్గుతారు. 18-7-43

— కామ్రేడ్ కంభంపాటి సత్యనారాయణ

కమ్యూనిస్టు యోధులకు జోహారులు

★

8-7-43వ తేదీని కమ్యూనిస్టుపార్టీ ఆంధ్ర రాష్ట్ర సమావేశంలో యీ క్రింది తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించబడ్డాయి.

"భారత కమ్యూనిస్టుపార్టీయొక్క గత 15 సంవత్సరాల జీవితంలో కార్మిక, కర్షక ప్రజా వుద్యమాలలో పనిచేస్తూ, ప్రజాసేవ చేస్తూ, దేశస్వాతంత్ర్యంకొరకు పోరాడుతూ అనేక మంది కామ్రేడ్స్ ఆత్మార్పణం చేశారు. అట్టి అజ్ఞాత కమ్యూనిస్టు వీరులందరికి మా జోహారులు."

"కయ్యూరు కామ్రేడ్స్ నలుగురూ జాతీయ రక్షణకై పోరు సల్పవలసిందని సందేశమిచ్చి, నిజమైన దేశభక్తులవలె వురిస్తంభాల మీద ప్రాణాలు విడిచారు. వారి సందేశాన్ని ఆచరణలో పెట్టడానికి యీ సమావేశం ప్రతిజ్ఞ చేస్తోంది. జపాన్ దుండగీడులకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించుతూ ఫాసిస్టు ఏజెంట్లచే చంపబడిన వీరులకు, విధ్వంసకచర్యలనుండి ప్రజలను మరల్చడానికి కృషిచేస్తూ పోలీసు కాల్పులకు గురియైన వీరులకు ఈ మహాసభ జోహారులర్పించుతోంది."

"ఆంధ్ర ప్రెస్‌వర్కర్సు యూనియన్ స్థాపకులలో ఒకడైన చాపల వెంకటేశ్వరరావు కేంద్రపార్టీ పత్రికను, ప్రెస్సును జయప్రదంగా నిర్వహించాడు. కాని రహస్యజీవితం గడపడంలో క్షయవ్యాధికి ఈ కామ్రేడ్ బలి అయ్యాడు. ఈ కార్మిక యోధునికి మా జోహారులు. కామ్రేడ్ సర్వశనేని వెంకటేశ్వరరావు పార్టీపనిచేస్తూ రహస్య దినాలలో ప్రాణాలను గోల్పోయాడు. ఆ కామ్రేడుకు మా జోహారులు. బర్మాపై జపాను దాడి ఆరంభమయినపుడు అచటినుండి భారత దేశానికి తిరిగివచ్చి వ్యవసాయకూలీలలో పని చేస్తూ నిర్బంధానికి గురియై జైలులో ప్రాణాలను కోల్పోయిన కామ్రేడ్ రాపాక సూర్యనారాయణకు మా జోహారులు. సామ్రాజ్యవాద యుద్ధకాలంలో నిర్బంధింపబడి, జైలులో క్షయరోగపీడితుడై బయటకు వచ్చాక మరణించిన కామ్రేడ్ ప్రభల కృష్ణమూర్తికి మా జోహారులు.

"ప్రజాసేవలో తమ బోల్షివిక్ కర్తవ్యాన్ని నెరవేర్చుతూ ప్రాణాలర్పించిన కమ్యూనిస్టు వీరులందరికి మా జోహారులు. ఈ వీరుల ఆత్మార్పణ భారత స్వాతంత్ర్యంకొరకు, దేశరక్షణకొరకు మాలో ఉత్సాహాన్ని ఉత్తేజాన్ని కల్గించుతోంది. జాతీయైక్యతను నిర్మించడానికి, మన దేశరక్షణకై జాతీయప్రభుత్వాన్ని సాధించడానికి, స్వాతంత్ర్యకాంక్షగల ప్రపంచ ప్రజలతో భారతీయులందరూ చేతులు కలిపేలాగు సమీకరించడానికి, ప్రపంచ ప్రజావిముక్తికి, అకుంఠిత దీక్షతో పనిజేస్తామని పిడికిలిబిగించి ప్రతినబూనుచున్నాం."(ప్రక్క 2వ తీర్మానం)

జైలులో ఉన్న కామ్రేడ్సుకు అభివందనాలు

★

"నేడు జైళ్ళలో నిర్బంధింపబడివున్న పార్టీ కామ్రేడ్స్‌కు యీ మహాసభ అభివందనాలు తెలుపుతూంది."

"అగస్టు 9 తరవాత సంఘటనలలో ప్రజలకు పోలీసులకు మధ్య నిలబడి పనిచేసినందుకు, కాంగ్రెసునాయకుల విడుదలకొరకు, ఆహారసమస్యా పరిష్కారం కొరకు కృషి చేసినందుకు అనేకమంది కామ్రేడ్స్‌నిర్బంధించబడ్డారు. ఫాసిస్టు దండయాత్రనుండి దేశాన్ని రక్షించడానికి, పంచమాంగదళాన్ని రూపుమాపడానికి, విధ్వంసక చర్యలను ఆపి దేశభక్తులందరినీ దేశరక్షణ నిమిత్తం ఐక్యపరచడానికి యీ కామ్రేడ్స్ కృషిచేశారు."

"దేశరక్షణకొరకు జపాన్ దుండగీడులను ఎదిరించడానికి తమ సర్వస్వం అర్పించి పని చేస్తున్న కమ్యూనిస్టులను అరస్టుచేయడం, దేశరక్షణకు ప్రజలను సంఘటితపరచడానికి తహతహలాడుతున్న ఈ దేశభక్తులను విడుదల చేయకపోవడం పంచమాంగదళానికి సహాయపడటమేనని నిరంకుశాధికారవర్గం గుర్తించడంలేదు."

"జైళ్ళలోవున్న కామ్రేడ్స్ అందరికీ యీ మహాసభ అభివందనాలు తెలుపుతూంది. వారి విడుదలకొరకై నిరంతర కృషి చేస్తామనీ, వారిని ప్రజలమధ్యకు తెచ్చేవరకు విశ్రాంతి తీసుకోమనీ శపథం చేస్తున్నాం."

"ప్రతి కామ్రేడ్ యొక్క విడుదలకొరకు ప్రత్యేకంగా ఆందోళన చేయవలసిందని స్థానిక కమిటీలను యీ సమావేశం హెచ్చరిస్తోంది. వీరి విడుదలకై మనంజేసే ఆందోళనతో కాంగ్రెసు నాయకుల విడుదలకై చేసే ఆందోళనను జతచేసినట్లయితే అచొక బ్రహ్మాండమైన ఉద్యమంగా వృద్ధిచెందుతుంది. అపుడు నిర్బంధ విధానం వటావంచలుగాక తప్పదు. దేశభక్తులందరూ మనమధ్యకు వస్తారు. ఇందుకొరకు ఎడతెగని కృషిచేయాలని యీ సమావేశం బయట వున్న కామ్రేడ్సును, ప్రజలను హెచ్చరించుతోంది."

రెడార్మీకి, మిత్రరాజ్య సేనలకు జై

9-7-43 వ తేదీని యీక్రింది తీర్మానాలు పార్టీ సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించబడ్డాయి.

"3 వ ఆంధ్రరాష్ట్ర కమ్యూనిస్టు మహాసభ కార్మిక, కర్షకుల సైన్యమైన సోవియట్ రెడ్ ఆర్మీకి అభివందనాలు అర్పించుతోంది. గత రెండుసంవత్సరాలుగా నాజీ సేనలను ఎదిరించి రెడ్ ఆర్మీ ప్రపంచ ప్రజల స్వాతంత్ర్యాన్ని కాపాడింది. స్టాలిన్‌గ్రాడ్ విజయంతో కాకసస్ రంగంలో అక్షరాజ్య వ్యూహాన్ని భగ్నం చేసింది. దీనిఫలితంగా పడమటనుంచి నాజీలు, తూర్పునుంచి జపాను సేనలు, భారతదేశంపైకి కమ్ముకొని రావాలనే ఎత్తుగడ విఫలమయింది. ఈవిధంగా ఎర్ర సేన మనదేశానికి ఎంతో వుపకారం చేసింది; మన ప్రజలను జపాను దుండగీడులకు వ్యతిరేకంగా సమీకరించడానికి అవకాశమిచ్చింది.

" ఆఫ్రికాలోను, మధ్యప్రాచ్యంలోనూ, ఫాసిస్టుల్ని చావగొట్టి, ఇండియాకు పడమర నుండి ప్రమాదం తప్పించిన బ్రిటిష్, అమెరికన్ ఇదితర దేశాల సైన్యాలను మేము అభినందించుతున్నాము.

" జపాను దుండగీడులను భారతభూమి పైకి రాకుండా మన తూర్పు సరిహద్దును కాపాడుతున్న బ్రిటిష్, అమెరికన్ సేనలకు మా అభివందనాలు.

" అనేక రంగాల్లో జపాను సైన్యాలకు పని కలిగించి, వాటికి మన దేశంపైకి దుముకగల అవకాశం, సామర్థ్యం లేకుండా చేస్తున్న చైనా, ఆస్ట్రేలియా, న్యూజిలాండు సేనలకు మా అభివందనాలు.

" పైవిధంగా ప్రపంచప్రజలను నాగరికతను ఫాసిస్టు దురంతకులమండి రక్షించుతున్న మిత్రరాజ్య సేనలకు ప్రపంచప్రజలకు చేదోడువాదోడుగా భారతప్రజలందరినీ సంఘటిత పర్చడానికి సర్వశక్తులు వినియోగించి పనిచేస్తామని యీమహాసభ ప్రతిజ్ఞబూనుతోంది.

(ప్రక్క 2వ తీర్మానం)

భారత సేనలకు జోహారులు

"భారతసైనిక, నౌకా, వైమానికదళాల్లో చేరిన లక్షలాది భారత యువకులను ఆంధ్ర రాష్ట్ర కమ్యూనిస్టు మహాసభ అభినందించుతోంది. ఆఫ్రికా, ఇరాన్, బర్మా రంగాలలో ఫాసిస్టు దుష్టశక్తులపై పోరాటంలో మన భారతయోధులు ప్రపంచ ప్రజల ప్రశంసలను పొందారు. భారతదేశాన్ని, ఆసియా ఖండాన్ని ఫాసిస్టు దురాక్రమణనుండి కాపాడుటలో మిత్రరాజ్య సైన్యాలకు తోడ్పడ్డారు. ఆఫ్రికాలో ఫాసిస్టుల్ని చితకగొట్టడంలో ప్రముఖపాత్ర వహించిన నాలుగవ భారతసైన్యం ప్రపంచఖ్యాతిగాంచింది. ఈ సేనలకు, అస్సాం, బెంగాల్ సరిహద్దులను కాపాడుతూన్న ఇతర భారత సైనిక దళాలకు ఆంధ్రకమ్యూనిస్టు మహాసభ సోదర భావంతో అభివందనాలు అందజేస్తూంది.

" ఫాసిస్టు ప్రతికూల పోరాటంలో ప్రాణాల నర్పించి మాతృదేశాన్ని కాపాడిన భారత యోధులకు ఈ మహాసభ జోహారు అర్పించుతోంది.

" ఈ భారత యోధులు బ్రిటిషు-అమెరికన్ సైనికులతో కలసి శత్రువును ఇంతవరకు మన దేశంపైకి రాకుండా అడ్డగించారు. మన ఇల్లువాకిళ్ళను, మన సర్వస్వాన్ని, ఫాసిస్టుల బారినుండి కాపాడాలని దేశభక్తిగల ప్రతిపార్టీ ఆశించుతోంది. ఈ ఆశయాన్నే భారత సైనికులు నెరవేరుస్తున్నారు. తమశరీరాలనే రక్షణ దుర్గాలుగాజేసి మన సైనికులు ఫాసిస్టు మూకలను అడ్డగిస్తున్నారు. మనమందరం మన విభేదాలను మరచిపోయి, ఐకమత్యం సాధించి జాతీయప్రభుత్వాన్ని స్థాపించుకోగల అవకాశాన్ని వీరి త్యాగం మనకు ప్రసాదించుతోంది. జాతీయ ప్రభుత్వ నాయకత్వం క్రింద 40కోట్ల భారతీయులు సమాయత్తమైననాడు వారు సాధించగల మహత్కార్యాలను మన భారత సైనికులు మిత్రరాజ్యాలకు మచ్చు చూపిస్తున్నారు. అట్టి జాతీయ ప్రభుత్వాన్ని సాధించడం మనందరి కర్తవ్యం. భారతసైనికుల దేశాన్ని కాపాడడంద్వారా ఈ జాతీయ ప్రభుత్వాన్ని సాధించడానికి సాయపడుతున్నారు.

"ఈ సైనిక సోదరుల వెనుక యావద్భారత దేశాన్ని సంఘటితపరచడానికి ఈ కమ్యూనిస్టు మహాసభ ప్రతిజ్ఞతీసికొంటూంది. యుద్ధరంగంలో వీరికోర్కెలను బలపరచడానికి, ప్రజల మనోదార్ఢ్యాన్ని బలపరచడానికి, సాధ్యమైనంతత్వరతో జాతీయైక్యతద్వారా జాతీయ ప్రభుత్వాన్ని సాధించడానికి, భారతప్రజలందరూ ఒక్కుమ్మడిగా జపాను సేనలపై విజృంభించి ఆశియాప్రజలను విముక్తిచేయడానికి కృషిచేస్తామని యీ మహాసభ శపథంచేస్తూంది."

"భారత సైన్యాలలో దేశభక్తి ప్రచారంచేసి వారి మనోనిబ్బరాన్ని వృద్ధిచేయడానికి, భారత సేనలు మాతృదేశ రక్షణచేస్తూ దేశభక్తియుతమైన కర్తవ్యాన్ని నెరవేర్చుతున్నాయనే భావాన్ని ప్రజలలో కలుగజేయడానికి కామ్రేడ్స్ యీ క్రిందివిధంగా కృషి చేయాలి."

1. "ప్రజలలో, యుద్ధంలో పాల్గొంటున్న భారత సైనికులు మాతృదేశ రక్షణార్థమై పోరాడుతున్నారనీ, దేశభక్తుల కర్తవ్యాన్ని నెరవేర్చుతున్నారని ప్రచారం చేయాలి. ఆఫ్రికాలో 4 వ భారత డివిజన్ విజయాలు వగైరా వీరోచితగాధలు, అస్సాం-బెంగాల్ సరిహద్దును కాపాడుతున్న ఆంధ్ర సైనికులనుగురించి, విజ్ఞాన ప్రచారదళాలు ప్రచారం చేయాలి.

2. "భారత సైన్యాలకు మనోనిబ్బరాన్ని దృఢపరచడానికి, వారు చేస్తున్న యుద్ధం మాతృదేశ రక్షణ కొరకు జరుగుతున్న యుద్ధమని నచ్చచెప్పడానికి ఫాసిస్టు వ్యతిరేక విజ్ఞాన ప్రచారక దళాలను సైన్యాలలోకిపంపి ప్రచారం చేయాలి. స్థానిక సేనానుల అనుమతితో సైన్యాలకు ప్రదర్శనాలు చూపించాలి."

3. "సెలవులకు ఇండ్లకువచ్చిన సైనికులలోనూ, రిక్రూటు అవుతున్నవారిలోనూ నేడు యుద్ధంలో పాల్గొనుట దేశభక్తితో కూడినపని అని ప్రచారం చేయాలి. వారికి సన్మానాలు యిచ్చియు, బహిరంగ సభలు [illegible] (మిగతా 1 వ కాలంలో)

వించియు వాటిలో దేశభక్తిని రేకెత్తించాలి. ఫాసిస్టులకు వ్యతిరేకంగా యుద్ధంలో పాల్గొనుట ద్వారా వారు ఉత్తమమైన మాతృదేశ సేవ చేస్తున్నారనే ఆత్మవిశ్వాసాన్ని సైనికులకు కలిగించాలి. వారిచే ప్రజలకు ఉత్తేజం కలిగే వుపన్యాసాలిప్పించి, సైనికులు దేశరక్షణ చేస్తున్న యోధులుగా ప్రజలు వీక్షించునట్లు చేయాలి."

4. "మన రాష్ట్రంనుండి వెళ్ళిన సైనికుల కుటుంబాల కష్టసుఖాలను తెలుసుకొని వారికి తగు సదుపాయములు చేయుటకు పార్టీసభ్యులు ప్రజల సహకారంతో కృషి చేయాలి.

5. "దేశరక్షణకొరకు సైన్యంలో చేరాలనే భావం ప్రజలలో కలిగించి సైన్యంలో ఎక్కువ మందిని చేర్పించడానికి కృషిచేయాలి."

3 వ ఆంధ్రరాష్ట్ర కమ్యూనిస్టు మహాసభ

ఆంధ్రరాష్ట్రంలో పార్టీ నేడొక ప్రధాన రాజకీయశక్తి

మహాసభ గావించిన నిర్ణయాలు, యిచ్చిన కార్యక్రమం

భారత కమ్యూనిస్టుపార్టీ మూడవ ఆంధ్ర రాష్ట్ర మహాసభ యీనెల 8 వ తేదీని బెజవాడ దుర్గాఅగ్రహారంలో ప్రారంభమైంది. ఒక్క బళ్ళారి జిల్లా తప్ప, ఆంధ్ర జిల్లాలన్నిటినుండి మొత్తం 68 ప్రతినిధులు, 140 మంది ప్రేక్షకులు సమావేశానికి హాజరయారు. ప్రతినిధులలో 31 మంది రైతు కుటుంబాలకు చెందినవారు, స్త్రీలు 3 గురు కార్మికులు 3 గురు విద్యార్థులు 3 గురు మేధావులు 28 గురు. ప్రేక్షకులలో 25 గురు స్త్రీలు, 115 గురు పురుషులు ఉన్నారు.

పార్టీ చరిత్రలో యీ సమావేశం ప్రధానమైన ఒక నూతన ఘట్టం. 1934 లో కేవలం 40 మంది సభ్యులతో ప్రారంభమైన పార్టీ యీనాడు ఆంధ్రరాష్ట్రంలో ఒక ప్రధాన రాజకీయశక్తిగా వృద్ధిచెందింది. సమావేశానికి వచ్చిన ప్రతినిధులు రాష్ట్రమందలి 3250 మంది పార్టీ సభ్యులకు ప్రాతినిధ్యం వహించారు. వీరివెనుక అనేకవేలమంది పార్టీసానుభూతిపరులు, మిలిటెంట్లుకూడా ఉన్నారు. అంతేకాదు. రాష్ట్రమందలి 70 వేలమంది రైతుసంఘ సభ్యులు, 25 వేలమంది వ్యవసాయ కూలీ సంఘసభ్యులు, 14 వేల మంది కార్మిక సంఘ సభ్యులు, 8080 మంది విద్యార్థి సంఘ సభ్యులు, 3800 మంది మహిళా సంఘ సభ్యులు, 18,819 మంది యువజన సంఘ సభ్యులు, 10 వేలమంది రైల్వేపనివారలసంఘ సభ్యులు, పార్టీకి అండగాఉన్నారు. పార్టీనిధికి 2 లక్షలరూపాయలు వసూలు చేయబడ్డాయి. పలుకుబడివిషయంలోను, నిర్మాణబలంలోను పార్టీ మనరాష్ట్రంలో కాంగ్రెసు తరువాత రెండవస్థానం అలంకరిస్తోంది. అంతేగాక, అఖిల భారత కమ్యూనిస్టుపార్టీయొక్క ప్రాంతీయ కమిటీలలో ఆంధ్ర దేశానిది మూడవస్థానం.

1934 నుండి నేటివరకు, అనేక దశలలో సామ్రాజ్యవాదుల నిర్బంధవిధానానికి తట్టుకొని, అనేక త్యాగాలలో ఆరితేరి, మొట్ట మొదటి సారిగా పార్టీ బహిరంగ సమావేశం జరుగుతోంది.

ప్రారంభోత్సవం

8 వతేదీ ఉదయం 8½ గంటలకు కామ్రేడ్ వాసుదేవరావు ఎర్రజండాను ప్రతిష్ఠించుతూ, ప్రపంచప్రజల స్వాతంత్ర్యంకొరకు పోరాడే యీజండాయొక్క ప్రతిష్ఠను పార్టీసభ్యులంతా నిలబెట్టి, దేశరక్షణద్వారా మన మాతృదేశ విముక్తికి ఎలా పాటుపడాలో తెలియజేశారు.

"వేగరావోయ్ కార్మికా, వేగరావోయ్
కర్షకా
కలసి మెలసి పలుకవోయ్, అరుణ
పతాకకు జయ్"

అనే సమిష్టిగానం మధ్య సుత్తీ — కొడవలి హత్తిన ఎర్రజండా రెపరెపలాడుతూ ప్రతినిధుల్ని, ప్రేక్షకుల్ని, ఉత్తేజపరచింది.

తరువాత, ప్రత్యేకంగా నిర్మించబడిన పెండాలులో సమావేశం ప్రారంభమైంది. మార్క్సు, ఏంగెల్సు, గాంధీజీ, జిన్నా, పి. సి. జోషీల చిత్రాలతోను, ఎర్రజండా — కాంగ్రెసుజండా — ముస్లింలీగ్ జండాలతోను, పెండాల్ అలంకరించబడింది. సమావేశ చర్చలను ఎనిమిది రోజులూ నడుపడానికి వరుసగా యీక్రింది కామ్రేడ్స్‌ను అధ్యక్షవర్గానికి ఎన్నుకున్నారు:

1. ఆంధ్రరాష్ట్రంలో మొట్టమొదట పార్టీ కార్యదర్శిగా పనిచేసిన కామ్రేడ్ పోలేపెద్ది నరసింహమూర్తి.

2. నేడు ఆంధ్రరాష్ట్ర రైతుసంఘానికి అధ్యక్షుడుగా ఉన్న కామ్రేడ్ కడియాల గోపాలరావు.

3. రాష్ట్రవాలంటీర్ ఆర్గనైజర్ కొండపల్లి సీతారామయ్య.

4. ఆంధ్రరాష్ట్రవిద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి, కామ్రేడ్ తమ్మారెడ్డి సత్యనారాయణ.

5. గుంటూరు జిల్లాలో వ్యవసాయకూలీ ఉద్యమాన్ని అభివృద్ధి చేసిన వారిలో ఒకరైన కామ్రేడ్ కాకోతు రామస్వామి (వ్యవసాయ కూలీ).

6. గుంటూరుజిల్లా ముస్లిం ప్రజాసామాన్యంలో పార్టీప్రచారం చేస్తూన్న కామ్రేడ్ మహబూబ్.

7. ఆంధ్రరాష్ట్ర మహిళా ఉద్యమానికి అగ్రనాయకురాలుగా పనిచేస్తూ, తనయావదాస్తినీ పార్టీకి స్వాధీనంచేసిన కామ్రేడ్ మానికొండ సూర్యావతి.

మొదట కామ్రేడ్ రాజేశ్వరరావు యితర రాష్ట్రాలనుండి వచ్చిన సౌహార్ద్ర సందేశాలను చదివి వినిపించారు. తరవాత, కామ్రేడ్ సుందరయ్య (సెంట్రల్ కమిటీ సభ్యుడు) తన ప్రారంభోపన్యాసంలో ఈ 8 సంవత్సరాలలోను పార్టీ దేశ స్వాతంత్ర్యపోరాటంలో వహించిన పాత్రను వివరించి, యీక్రిందివిధంగా ముగించారు: "దేశంలో యీరోజున రాజకీయసంక్షోభానికి ఆర్థికసంక్షోభం తోడై, ప్రజల్ని జపాన్ దాడికి ఆహుతి చేసేటట్లుంది. దేశరక్షణకై ప్రజలందరినీ సమీకరించవలసిన జాతీయనాయకులే, దేశభక్తులే, ప్రజల్ని యీ ఊబినుండి బయటికి లాగలేకపోతున్నారు. ఆ బాధ్యత నేడు మన ఒక్కపార్టీమీద పడింది. కాబట్టి, ప్రతి పార్టీసభ్యుడు ఇప్పటికంటె నూరురెట్లు ఉత్సాహంతోను, పట్టుదలతోను, పనిచేయవలసి యుంది. ఇంతవరకూ మనం చేసిన లోపాలను వెంటనే సరిదిద్దుకొని, ప్రజల్ని దేశరక్షణవైపు నడుపవలసి యుంది."

తరవాత, దేశసేవలో ప్రాణాలర్పించిన కమ్యూనిస్టు వీరులకు జోహారులర్పించారు. జైలులోవున్న కమ్యూనిస్టు యోధులకు అభినందనాలందజేశారు.

రాజకీయ- నిర్మాణ రిపోర్టు

మధ్యాహ్నం 2 గంటలకు కామ్రేడ్ రాజేశ్వరరావు రాష్ట్రకమిటీ తరఫున రాజకీయ-నిర్మాణ రిపోర్టును చదివి, వివరించారు. ఆంధ్రరాష్ట్రంలో పార్టీ పుట్టుక, జాతీయైక్య సంఘటన దశలో (1935-39) పార్టీ సాధించిన విజయాలు, చేసిన పొరబాట్లు, సామ్రాజ్యవాద యుద్ధారంభంనుండి ప్రజాయుద్ధ దశవరకు పార్టీకి, యితర రాజకీయ పక్షాలకు, మధ్యగల సంబంధాలు, పార్టీ యొక్క నిర్మాణ పరిస్థితి, వివరించబడ్డాయి. ప్రజాయుద్ధదశ ప్రారంభ మనూత (జూన్ 22, 1941) జాతీయైక్యత ద్వారా ఎలాజాతీయప్రభుత్వాన్ని సాధించి దేశరక్షణను బలపరచుకొనగలమో తెలియజేస్తూ దేశం అంతటా పార్టీ సభ్యులు ప్రచారం గావించారు. దేశరక్షణను నాశనంచేసే విధ్వంసక చర్యలు స్వాతంత్ర్య పోరాటం ఎలాకాదో బోధించారు. ఈ కృషి ఫలితంగా పార్టీ, ప్రజలలో సాధించిన విజయాలేవో కామ్రేడ్ రాజేశ్వరరావు తెలియజేశాడు. అయితే, లెనిన్‌డే (జనవరి 21, 1943) నుండి మేడే (మే 1, 1943) వరకు పార్టీ సభ్యులు తాము సాధించిన విజయాలను నిర్మాణరీత్యా దిట్టపరచుకోక, కేవలం ప్రచారంలోనే నిమగ్నులై యుండడంవల్ల పార్టీపని వృద్ధికావలసినంతగా కాలేదనీ, దీసనుండి పార్టీసభ్యులు బయటపడి లోపాలను సరిచేసుకొంటూ నిర్మాణ రీత్యా ముందుకు పోవలసియున్నదనీ, రిపోర్టు హెచ్చరించింది. అట్టికార్యక్రమాన్ని కూడా ప్రతిజిల్లాకు వివరంగా యిచ్చింది. దాన్ని నెరవేర్చగలిగిననాడే పార్టీ నిజమైన ప్రజాపార్టీగా వృద్ధిచెందగలదనిస్పష్టంచేసింది. 9.10 తేదీలలో ఈరిపోర్టును అన్ని జిల్లాల ప్రతినిధి వర్గాలు చర్చించి, తమ తమ అభిప్రాయాలిచ్చారు. రిపోర్టులో ఉదహరించబడిన సాధారణ విమర్శనలన్నీ సరిగానే ఉన్నవనీ, అవి తమ తమ జిల్లాలలో ఎలా దశననెమియో, వివరంగా తెలియజేశారు. ఈ సంవత్సరాంతానికి తమ జిల్లాలో ఏయే కర్తవ్యాలను ఎంతవరకు నెరవేరుస్తారో సూచిస్తూ, కోటాలు తీసుకున్నారు. కామ్రేడ్ రాజేశ్వరరావు చర్చకు సమాధానమిచ్చిన తర్వాత, రిపోర్టు ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

ప్రతినిధుల సమావేశంలో ఒక దృశ్యం



రాజకీయ తీర్మానం

12 వ తేదీని రాజకీయ తీర్మానం ప్రవేశపెట్టబడింది. అందులో యిలాఉంది. "సాధారణంగా కాంగ్రెసువాదులలోను, ప్రజలలోను, యీనాడు దేశాన్ని ఆవరించియున్న ఆర్థిక, రాజకీయ సంక్షోభ నుండి బయటపడాలనే ఆవేదన ఎక్కువౌతూంది. నానాటికి దుర్భరమవుతూన్న ఆహార సంక్షోభాన్ని ప్రభుత్వం ఏ విధంగానూ పరిష్కారం చేయలేదనియూ, కాంగ్రెసు నాయకులు బయటికి వచ్చి, యితర రాజకీయ పార్టీలతో కలిసి పనిచేసినప్పుడే యీ సమస్య సమగ్రంగా పరిష్కరింపబడుతుందనియూ, రోజురోజూ వారు గ్రహించుతున్నారు.... ఆటుసామ్రాజ్యవాదం కాంగ్రెసు లేకుండానే కాంగ్రెసేతర మంత్రివర్గాలనువేర్పరచడంతో ప్రజలసమస్యలు పరిష్కరించబడుతాయనే భ్రమ ప్రజల్లోనూ, కొందరు కాంగ్రెసువాదుల్లోనూ, వ్యాపింపజేయడానికి చూస్తోంది. కాంగ్రెసునాయకులవిడుదల, జాతీయప్రభుత్వం, ప్రస్తుతపరిస్థితులలో అసంభవం అనియు, అందుచేతఎడైజర్లప్రభుత్వంకన్న యే మంత్రివర్గమైనా మెరుగేననియు, ప్రజలు దేశభక్తులు భావించేటట్లు ప్రభుత్వం చేయ చూస్తోంది. ఈ రీతిగా కాంగ్రెసు వ్యతిరేక మంత్రివర్గాన్ని ఏర్పరచడానికి ప్రయత్నించుతోంది. ఈ ప్రభుత్వ పన్నాగాన్ని భగ్నంచేయడానికి, ప్రతిపక్షం అంతం కావాలనే ప్రజల — కాంగ్రెసువాదుల వాంఛను ఆధారంగాగొని, ప్రజల సమస్యలను పరిష్కరించగల అఖిలపక్ష మంత్రివర్గాలను ఏర్పరచడానికి మనం పూనుకోవాలి. అఖిలపక్ష మంత్రివర్గాలు కాంగ్రెసునాయకుల్ని విడుదలచేయుటకు, ప్రజాసహకారంతో ఆహార సమస్యను సమగ్రంగా పరిష్కరించుటకు, పంచమాంగదళాన్ని అణగగొట్టి దేశరక్షణను సాగించుటకు, జాతుల స్వయంనిర్ణయహక్కును అంగీకరించుటకు, జాతీయ ప్రభుత్వం కావాలనే కోర్కెను బలపరచుటకు పూనుకుంటామని ప్రజలకు వాగ్దానం చేయాలి. బలమైన ప్రజా ఉద్యమం లేకపోతే, ఏమంత్రివర్గంగాని ప్రజల యేసమస్యను పరిష్కరించజాలదనే యదార్థాన్ని గుర్తించాలి. అందుచేత, పై కార్యక్రమాన్ని సంయుక్త మంత్రివర్గం అమలుజరుపుటకు మనం బ్రహ్మాండమైన ప్రజాఉద్యమాన్ని నిర్మించాలి." ఈసమస్యనుగురించి కాంగ్రెసువాదుల, కాంగ్రెసేతర పార్టీల, కర్తవ్యాన్ని స్పష్టంచేస్తూ, తీర్మానం ఒక కార్యక్రమాన్ని యిచ్చింది.

తీర్మానంపై సాకల్యంగా చర్చ జరిగిన మీదట, ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

అధికాహారోత్పత్తిపై తీర్మానం

తరువాత, కామ్రేడ్ కడియాల గోపాలరావు అధికాహారోత్పత్తిని గురించి తీర్మానం ప్రతిపాదించారు. తీర్మానంలో యిలా ఉంది: "ఆంధ్రదేశం ప్రధానంగా వ్యవసాయక ప్రాంతం. అందుచే ఆహార కొరతను తీర్చడానికి అధికపంటలను (మిగతా 9 వ పేజీ)

వివిధ ప్రాంతాలలో కాటక పరిస్థితులు

పల్నాడు, వినుకొండ తాలూకాలనుండి, నర్సారావుపేట, సత్తెనపల్లితాలూకాలలో కొన్ని ఫిర్కాలనుండి హృదయవిదారకమైన వార్తలు వస్తున్నాయి. రోజురోజుకు ఆహారసమస్య, పశువులకు మేతసమస్య విషమిస్తున్నాయి. అడవిలోకి వెళ్ళితే పశువు ధరకుమించిన లంచాలు జరిమానాలు. పశువులను రైతాంగం పోషింపలేక, తిండిబాధకు తాళలేక, కోడెలను పాడిగొడ్లను గూడా అమ్మివేస్తున్నారు. గత సంవత్సరం పునాస, పైర, రెండుపైర్లు పండలేదు. పల్నాడు ముత్యాలమ్మపాడు గ్రామం నుండి నాలుగింట మూడువంతుల ప్రజలు జన్మస్థానం వదలిపెట్టి కుటుంబాలతో లేచిపోయారు. తంగెడగ్రామంలోవున్న 100 మహమ్మదీయ కుటుంబాలకు 50 బీద కుటుంబాలు లేచిపోయినాయి. త్రాగటానికి నీళ్లకూడాలేవు. బిందె ఒక అణాచొప్పున కొనుక్కోవలసి వస్తోంది. పేటసన్నగిర్లలో జబ్బులతో పశువులు విపరీతంగా చస్తున్నాయి. మాచర్ల పశువులడాక్టరు వచ్చి 10 పశువులకు మాత్రం మందువేసి, యిక మందులేదని తిరిగివెళ్ళాడు. అగ్రహారం గ్రామంలో ఒకబీదరైతు 2 దినాలు పస్తున్నాడు. ఆకలిబాధకు తాళలేక అడవిలో కట్టెలు కొట్టి, అమ్మి, గిద్దెడు బియ్యం తెచ్చుకుందామని అడవికెళ్ళి సొషవచ్చిపడిపోయాడు. తోటి రైతుసోదరుడు ఇదిచూచి పిడికెడు అన్నం మజ్జిగలోకలిపితెచ్చి త్రాగించి ఆరైతుసోదరుని బ్రతికించాడు. సుబ్బారెడ్డిపాలెంలో ప్రజలు ఆకలిబాధకు తాళలేక, నిస్పృహతో దోపిడీలకు దిగారు. వినుకొండ తాలూకాలో రైతులు తమ పశువులను అమ్మేసుకుంటున్నారు. వినుకొండపట్టణంలో పట్టపగలు ఒక యింటబడి ఒక యువకుడు యింటిలో వున్న వెండిసామాను వదలిపెట్టి అన్నపుకుండను బయటకు తెచ్చి తింటుంటే. "దొంగ"ని పట్టుకున్నారు. అకష్టజీవి, తన విషాదగాథను చెప్పి చుట్టూవున్నవారి హృదయాన్ని కరిగించాడు. అతడు 4 రోజులు పస్తున్నాడట. చేద్దామంటే పనిదొరకలేదు. కడుపుమంట కోర్వలేకపోయాడు. సత్తెనపల్లితాలూకా ముప్పాళ్ళగ్రామములో రైతులు తిండిలేక మాడుతుంటే తిండి పదార్థాలను నిల్వచేసిన దొంగవ్యాపారి భయపడి, ధాన్యాన్ని నర్సరావుపేట—సత్తెనపల్లి గట్టలకు చేరవేశాడు. దీనితో 2 రోజులు 100 కి 90 కుటుంబాల పొయ్యి రాజలేదు.

తిండిగింజల నధికంగా పండించి ప్రజలకు —సైన్యానికి వాటిని అందించి, దేశాన్ని రక్షించుకోవలసిన రైతు సోదరులు దుర్భరబాధలకు గురి అవుతున్నారు. జిల్లాలోని ప్రజ లంతా, కరువువల్ల వీరు పడుతున్న బాధలను గమనించి అన్నివిధాలా తోడ్పడాలనీ, ధాన్యరూపంలోనూ, ధనం, పాతగుడ్డలు యేరూపంలోనైనా విరాళాలను విరివిగా వసూలుచేసి పల్నాటిసీమ కరువునిధికి ఇవ్వాలని గుంటూరు జిల్లా రైతుసంఘాధ్యక్షులు శ్రీ కొల్లా వెంకయ్యగారు (తెనాలి) విజ్ఞప్తి చేస్తున్నారు.

కంభంతాలూకాలో రైతుల అవస్థలు

కంభం తాలూకా (కర్నూలు జిల్లా) లో స్థానిక ప్రభుత్వోద్యోగులు అధికోత్పత్తికి అనేక ఆటంకాలు కల్పిస్తున్నారు. ఎగ్రికల్చరల్ డిమాన్‌స్ట్రేటరు పేరు వినబడింది. యిమ్ము కలపొడి తప్ప ఇతరమెరువులు సప్లయిచేయడంలేదు. తాలూకాలో అత్యధికంగా ఉన్న మెట్టభూములకు ఆ యెరువులు పనికిరావు. ఇక బంజరుభూముల విషయం. వీటి సాగుకు కనీసం యెకరం 1 కి రు. 50 అర్చు అవుతుంది. కాని, రివెన్యూ ఇన్‌స్పెక్టర్లు యెకరం 1 కి రు. 5 కంటె ఎక్కువ ఈయ నిరాకరిస్తున్నారు. తాలూకాలో అడవి ప్రాంతాలు ఎక్కువగా ఉన్నప్పటికీ పశువుల్ని పెర్మిట్లు లేనిదే అడవులలోనికి రానివ్వరు. అందువల్ల రైతులు తమ పశువుల్ని పోషించలేక, గత సంవత్సరమే అమ్మివేసుకున్నారు. ఈయేడు వాటిని తిరిగి కొనుక్కుందామంటే, మూడు రెట్లు- నాలుగు రెట్లు ధరలు పెరిగిపోయాయి.

ఇన్ని కష్టాలకు గురియైనప్పటికీ, రైతులు తమ ప్రాణాల నెలాగైనా నిలబెట్టుకోవాలనే కోర్కెతో, 2 నెలల క్రితం చినుకులుపడగా, దుక్కిలో జొన్నవిత్తులు చల్లారు. 1½ అడుగు ఎత్తుకు పెరిగాయి. కాని, ఉపయోగంలేకపోయింది. ఒక్క వానచినుకైనా పడలేదు. కోమలమైన జొన్న మొక్కలు ఎండిపోతున్నాయి. రైతులకు దారి తెన్ను తెలియడం లేదు. కృష్ణంశెట్టిపల్లె, మజరా ఉప్పలపాడు గ్రామస్థులు, సుమారు 100 మంది రైతులు 9 మైళ్ళ దూరంలోఉన్న భైరవస్వామి కొండకు కాలినడకని వెళ్ళి, ప్రార్థనలు చేశారు. దేశరక్షణకు ఎంతో తోడ్పడవలసిన రైతులు యీ విధంగా ఉత్సాహాన్ని కోల్పోతున్నారు. కాబట్టి, ప్రభుత్వం వెంటనే యీ క్రింది పనులు చేయవలసిందని కంభం తాలూకా రైతు సంఘ సహాయ కార్యదర్శి, కె. రామకృష్ణ నాయుడుగారు కోరుతున్నారు:—

1. వ్యవసాయశాఖ వారు మెట్టభూముల కవసరమైన యెరువులను సప్లయి చేయాలి; లేదా ఎరువులు కొనుక్కోవడానికి ధనసహాయం చేయాలి.

2. బంజరు భూముల సాగుకు యెకరం 1 కి కనీసం రు. 50 చొప్పున అప్పులివ్వాలి.

3. అడవి పచ్చికను బండ్లలో తెచ్చుకొని పశువుల్ని మేపుకోడానికి ఆర్డర్లు లేకుండా చేయాలి.

4. వ్యవసాయాని కవసరమైన కలప సామాను తెచ్చుకోవడాని కవకాశం ఇవ్వాలి.

5. పచ్చిఆకు యెరువును తెచ్చుకోవడానికి రైతులకు పెర్మిట్లు యివ్వాలి.

6. గ్రామరైతు సంఘాలద్వారా గాని, గ్రామ ఆహారకమిటీలద్వారాగాని, అమ్మకానికి బియ్యం - కిరసనాయిలు వగైరా వస్తువులను యిప్పించాలి.

★ ★ ★

సవరణ

30—6—43 పత్రికలో 4 వ పేజీలో, "300 బస్తాల కనగపిండిని ఇతరజిల్లాలకు ఎగుమతి గాకుండా బెజవాడ తాలూకా రైతుసంఘం పోలీసులకు పట్టించింది." అని పడింది. పట్టించింది రైతుసంఘంకాదు; తాలూకా వ్యవసాయశాఖ డిమాన్‌స్ట్రేటర్.

★ ★ ★

బర్మా కాందిశీకుల కడగండ్లు

ఉత్తర విశాఖపట్నం జిల్లాలో సుమారు 40 వేల మంది బర్మా కాందిశీకులున్నారు. కాని, వీరి సహాయార్థం ప్రభుత్వం చేస్తూన్న కృషి బహుస్వల్పం. ఇచ్ఛాపురం తాలూకాలో ఒక రిలీఫ్ కేంద్రాన్ని, సోంపేట తాలూకాలో ఒక రిలీఫ్ కేంద్రాన్ని స్థాపించి, దాదాపు 5000 మందికి రోడ్డు పనులలో పని కల్పించారు. కాని, కూలిరేట్లు రాయలసీమ కరువు నివారణ పనులలో యిచ్చేరేట్లు. ఈడబ్బులైనా వారాని కొకసారి యిస్తారు. అందులో మళ్ళి మేస్త్రీలకు కానీ చొప్పున లంచం. మిగిలిన డబ్బులతోనైనా నూగింజలు కొనుక్కుని తిందామంటే, దగ్గరలో డిపోలు లేవు. ఏకాయో, కసరో తిని, ఆ జానెడు పొట్ట నింపుకోవాలి. అందువల్ల కలరా అంకురించింది. కొందరు భయోత్పాతంతో లేచిపోయారు. ఐనప్పటికీ, తగిన వైద్య సదుపాయంలేదు. ఇక, గర్భిణీ స్త్రీల విషయం. వీరు ప్రసూతి సమయం వరకూ పనిచేయవలసిందే. ఇందువల్ల ఒకరిద్దరు ప్రసూతి ప్రమాదానికి గురి అయారు.

ప్రభుత్వం ఇంతవరకు సోంపేటలో 400 మందికి, టెక్కలిలో 300 మందికి, నరసన్నపేటలో 60 మందికి శ్రీకాకుళంలో 300 మందికి, మాత్రమే (ఇవి సుమారులెక్కలు) ధనసహాయం చేసింది. ప్రభుత్వ ప్రకటన ప్రకారం కాందిశీకులందరికీ ఉచితభృతి లభించవలసివుంది. కాని, స్థానిక తహసిల్దారులు వేలకొద్దీ దరఖాస్తులను మంజూరు చేయడంలేదు. వైద్యసహాయం లేక, లొద్దపుట్టుగ (ఇచ్ఛాపురం తాలూకా), హరుంపేట (టెక్కలి తాలూకా) గ్రామాలలో దాదాపు 200 మంది మలేరియాకు ఆహుతి అయారు. 27-10-42 వ తేదీని ప్రకటించబడిన జి. ఓ. ప్రకారం, కాందిశీక రైతులకు విత్తనాలకుగాను రు. 10 వరకు యివ్వవచ్చు. ఇండ్లు కట్టుకోవడానికి రు. 75 వరకూ యివ్వవచ్చు. కాని, యీ జి. ఓ. యొక్క ఉపయోగం కాందిశీకులకు బహుస్వల్పంగానే లభించుతోంది.

ఈ దారుణ పరిస్థితులనుండి బర్మా కాందిశీకుల్ని రక్షించడానికి ప్రభుత్వం వెంటనే యీ క్రింది పనులు చేయవలసి వుంది:

1. కూలిరేట్లు పురుషునికి 0-8-0, స్త్రీకి 0-6-0, పిల్లలకు 0-4-0 చొప్పున యివ్వాలి.

2. ఈకూలి రెండురోజుల కొకసారి యివ్వాలి.

3. కాందిశీకు లెక్కువగా ఉన్న కేంద్రాలలో అనాథశరణాలయాలను నిర్మించాలి.

4. చౌకడిపోలు తగినన్ని తెరవాలి.

5. వైద్యసహాయం విరివిగా లభించే యేర్పాట్లు చేయాలి.

6. స్త్రీలు ప్రసవించడానికి 1 నెలముందు, 1 నెల తరవాత సెలవులియ్యాలి.

7. ఉద్యోగుల లంచగొండితనాన్ని అరికట్టాలి.

8. కాందిశీకులకు బంజరు భూములను సేద్యంకొరకు యివ్వాలి.

9. రిలీఫ్‌కమిటీలతో అధికారులు సహకారం చేయాలి.

— కామ్రేడ్ పై. వెంకటేశ్వరరావు

ఇవీ - అవీ

కృష్ణాజిల్లా తేలప్రోలు గ్రామములో కామ్రేడ్ భీమవరపు రాజారావు, కస్తూరి పెండ్లిసందర్భములో కట్నాలు ఈ క్రిందివిధముగా యివ్వబడినవి.

కమ్యూనిస్టు పార్టీకి	58-0-0
రైతుసంఘమునకు	25-0-0
తాలూకా యువజన సంఘమునకు	25-0-0
శ్రీ వేమన గ్రంథాలయంకు	25-0-0
రాయలసీమనిధికి	20-0-0
వ్యవసాయకూలీ సంఘమునకు	10-0-0
జిల్లా మహిళాసంఘమునకు	10-0-0
తేలప్రోలు బాలసంఘమునకు	3-0-0
గ్రామ యువజన సంఘమునకు	4-0-0
మొత్తం	180-0-0

తూర్పు గోదావరి రాజవోలు తాలూకా అంతర్వేదిపాలెం కాపురస్థులు రుద్రరాజు జగన్నాధరావుగారు వారి కుమార్తె పెండ్లికాలమందు తాలూకా కమ్యూనిస్టుపార్టీకి 5-0-0 యిచ్చినారు.

ఉప్పాడలో తమ్మన సుబ్బారావు- రాజ్యంగార్ల వివాహసందర్భంలో, మహిళాసంఘానికి 10-0-0, కమ్యూనిస్టుపార్టీకి 5-0-0, రాయలసీమకు 2-0-0 విరాళం ఇచ్చారు. రాయలసీమనిధికి, కామ్రేడ్ జగదాంబ 69-0-0 లను వసూలు చేశారు.

[ఇకనుండి పెండ్లికట్నాలు పత్రికలో ప్రకటింపబడవు. ఆయా జిల్లా పార్టీ కమిటీకే రసీదులు యివ్వవలసియుంటుంది.]

ఏడిదలో చింతలపూడి కృష్ణమూర్తిగారు స్థానిక కమిటీకి 4-0-0 విరాళ మిచ్చారు. ఓ. శేషగిరిరావుగారు వివాహ సమయంలో పార్టీకి 1-0-0 ఇచ్చారు. ఆరాధ్యుల సర్వశాస్త్రిగారు తమ కుమార్తె వివాహ సందర్భంలో 1-0-0 ఇచ్చారు. గొట్టుముక్కల వెంకన్న (యం. యల్. ఎ.) సత్యవతిదేవిగార్ల వివాహ సందర్భాన (కడలి) వధూవరులు, ఇతరులు 7-14-9 రాయలసీమనిధికి ఇచ్చారు. నెల్లూరులో మల్లెంబాకు వెంకటేశ్వర్లుగారు తన సోదరి వివాహ సందర్భంలో పార్టీకి 5-0-0 ఇచ్చారు. వెంకటగిరిలో కె. రంగయ్యగారు పార్టీకి 2-0-0 ఇచ్చారు. సైదాపురంలో ఒక అభిమాని 1-0-0, మున్షీగారు 1-0-0 ఇచ్చారు. చేకిశెట్టిపాలెంలో వేమూరం సూర్యనారాయణగారు తన పెండ్లి సందర్భంలో తాలూకా కమ్యూనిస్టుకమిటీకి 1-0-0 ఇచ్చారు.

చైనా దినోత్సవం

సామర్లకోట, బాపట్ల, కప్పలదొడ్డి, పెడనలలో జరిగింది. వివిధసంఘాలు పాల్గొన్నాయి. చైనాకు సత్వరసహాయం చేయాలంటూ, బర్మాపై దాడి సాగించాలని, అందుకు జాతీయ ప్రభుత్వ స్థాపనకు, ఐక్యతకు కృషిచేయాలని కోరుతూ తీర్మానించబడింది.

బిచ్చగత్తె విరాళం

రాజమండ్రినుండి నిడదవోలు ప్రయాణం చేస్తున్న కామ్రేడ్స్, రాయలసీమకు నిధి వసూలుచేస్తున్నారు. గుడ్డి బిచ్చగత్తె ఒకతె, రెండుపైసాలిచ్చి, తన సానుభూతి వెల్లడించింది. అదిచూచి మరికొందరు త్యాగం చేశారు. ఈతెగువ అందరికీ ఎంతో ఎంతైనా వాగులుయును.

ఆంధ్ర కమ్యూనిస్టు మహాసభలో ★ అపూర్వ కళా ప్రదర్శనాలు



అన్నా చెల్లెలు

ఏనాడో ఆంధ్రదేశంలో విజ్ఞాను వెల్లి విరిసింది. మహారాజుల ఆస్థానాల్లో కళలు చిందులువేశాయి. కవులకు కనకాభిషేకాలు, కళాకారులకు అందలి ఊరేగింపులు, రాజసన్మానాలు, సర్వసాధారణ విషయాలుగా జరిగేవి. ప్రజలు అల్లంతదూరాన్నుంచి ఈ పటనర్లి చూచేవారు. ఏదో నాటకలాగా. ఆ కళలు, ఆ కవిత్వాలు తమను కొరకరాని కొయ్యలు. అదంతా ఒక ఆమోదప్రపంచం. దానికీ-తమకూ మధ్య రాజనగరుల రాతిగోడలు అడ్డువేవి.

తమను ఉల్లాసపరచే వీధినాటకాలు, ఉర్రూతలూపే జంగం కథలు, ఏమానుమాలూ, తమ మురికికొంపలమధ్య దాగిఉండేవి. పోషించేదిక్కు-లేకుండా, ప్రోత్సహించే నాథుళ్లేక, ఆ 'నాటు' కళలు గాలికి పుట్టి గంగని పెరుగుతుండేవి. ప్రజలు తైజవరచి, ప్రజాబలాన్ని సంఘటితపరచడం ఆనాటిమహారాజుల ఉద్దేశాలకు దూరం. అందువల్ల ఈ 'నాటు' కళలనుపోషించి, వాటిద్వారాప్రజలను చైతన్యవంతులను చేయాలనే దృష్టి ఎవరికి ఉండేదికాదనే చెప్పవచ్చును.

ఈ నాడు

కాని, ఈనాడు ప్రజాసామాన్యంలో ఇమిడి ఉన్న మహాశక్తిని అందరూ గుర్తించారు. ప్రజాసామాన్యాన్ని చైతన్యవంతంచేసి, ప్రజల్ని సంఘటిత పరచనిదేగాని దేశానికి, ప్రపంచానికి మోక్షంలేదని విజ్ఞానప్రదులు గుర్తించారు. అంతేకాదు- తమ సందేశాలను ప్రజల్లోకి తీసుకుపోవాలంటే, ఉత్తమోత్తమ సాధనాలు, అనాదు మురికికొంపల్లో దాగిఉండిన 'నాటు' కళలే అని గుర్తించారు. వాటిని, ప్రజలను చైతన్యవంతంచేసేగా అభివృద్ధిచేయ పూనుకున్నారు.

ఈ కృషిపరితాన్ని మొన్న పదవ తేదీ మధ్యాహ్నం మచ్చుమాత్రనిగాను. 8 వ ఆంధ్రరాష్ట్ర కమ్యూనిస్టు మహాసభ కార్యక్రమంలో ఆనాటి అంశం విజ్ఞాన ప్రచార ప్రదర్శన్ని ప్రదర్శించడం.

ఆప్రదర్శనల్లో విశాఖ, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, చిత్తూరు జిల్లాల నుండి, నైజాం నుండి వచ్చిన దళాలు పాల్గొన్నాయి. 25 పద్ధతుల్లో మొత్తం 52 ప్రదర్శనాలను చూపారు.

ఆనాడు ఏకంగా కళా ప్రదర్శనాలిండు జరిగింది. ఏడుగంటలసేపు ఏ విరామంలేకుండా ప్రదర్శనాలు జరిగినా, కూర్చున్న ప్రేక్షకులు ఏమాత్రం విసుగనిపించలేదు.

దేశభక్తి సందేశమే ప్రధానాంశం

కృష్ణాజిల్లా దళం, యువకులు-యువతులు కలసి, "విజయపతాక"గీతంతో ప్రదర్శనాలు ప్రారంభించింది. ఉద్రేకపూరితమైన గొంతుకలు విప్పి "ఎగురవేయ్ భారతపటమైపై-ఎర్రపతాకం" అని పాడుతూంటే సభికుల్లో వేడి రక్తం ఉరకలు తీసింది. ఈజట్టు పోయి పక్కల్లో ఏలిచె, "దేశదీన దీనులూ, ఉరుకు కర్తవ్య యువకుల్లారా ! ఉరికివచ్చే యువతుల్లారా!" అందు అని పిలిచే ఆగీగవా రెవరుబారా అనిపించింది.

ప్రదర్శనాలలో పాల్గొన్న ప్రతిదళం, ఆయా పద్ధతుల్లో అంతర్లీనం సందేశ మిదే. దేశాన్ని క్లిష్టపరిస్థితుల ఎదుర్కొంటున్నాయి వాటిని పరిష్కరించడానికి తగు కార్యక్రమం ఓకే ప్రజల్ని పురికొల్పడమే ఈప్రచారకదళాల ప్రధాన కర్తవ్యం. మన సమస్యలను విశదపరచడమే కాకుండా, స్వాతంత్ర్య సమరం సాగిస్తున్న ఇతరదేశాల్లోని దేశభక్తుల గాథలు కళ్ళముందుంచారు.

గుంటూరు బుర్రకథ దళం "చైనా గెరిల్లా మాత హ్యాంగ్" కథ చెప్పారు. జపాను ఫాసిజాన్ని ఎదుర్కోవాలంటూ అపూర్వమాత తన ఇద్దరుకొడుకుల ప్రజల్ని ఉద్బోధిస్తుంటే, వారు "హేకవేస్తా"మనలిదానా, రామకృష్ణా అని వదునుకాక యుద్ధం గిద్దం కావాలి సినిఅని కనరుతూ, అప్పుడమె-నాదేశం తగులబడుతూంటే, నా ఇద్దరు కొడుకుల ప్రజమున్నాళ్ళు చెక్కు లపుతూంటే, రామకృష్ణా అని కూర్చోవడమా-నిగ్గులేదా అని ఉత్తేజపరచే పట్టం మరువరాంది. తరువాత గుంటూరు మహిళా కామ్రేడ్సు వీర టన్యా కథ మచ్చు చూపించారు. దేశరక్షణకు మించిన కర్తవ్యం మరొకటి లేదని ఈరెండు కథలూ ఉద్బోధించాయి.

"తిండికరువునుతీర్చరండీపోదాం"

ఏలోజానమన్న నాలాజ ఎదుర్కొనేమార్గం ప్రజలకుచూపడమే ఈప్రచారకదళాల ముఖ్యోద్దేశం. ఈనాడు మనల్ని ఆవాటపరుస్తున్న సమస్య తిండి, గుడ్డ కరువు.

"కరువు కాటకు కాళే మన్నా" అ టూ వైశాల కామ్రేడ్ కరువుమొక్క భయంకర స్వరూపాన్ని కళ్ళముందుంచారు-ఆవెంటనే-రాయలసీమ పరిస్థితి మరింతవిషాదకరం. చిత్తూరు బుర్రకథ దళం రాయలసీమ పరిస్థితి ఉసురుతెలిసి సుడికోటరేదా కథ చెప్పారు. కృష్ణాదళం: "రాయలసీమ:తా దగటె కరవో యంపి - చేసిపో బాబయ్యా సాయమా-కంటతోనేయినా చూపోయిరా పీపూ" అంటూ ఎంతో జాలిగాచేసి పాడారు.


కరువు భీకరాన్ని చిత్రించడమే కాదు యీప్రచారకదళాల కర్తవ్యం, దాని పరిష్కారమార్గం కూడా చూపారు. కృష్ణాజిల్లా స్త్రీల కాపు పగలగొట్టే ట్యాక్టర్ కురిలిగా రయ వచ్చారు. రామ్యు కొడుకు, "ఓ సాయి బన్నయ్య - ఓ సాయి బన్నయ్య - వచ్చి దీదకరువు ఓ సాయి బన్నయ్య" అని హెచ్చరించారు. ఆ కోళ్ళ సై: సాయిబన్నయ్య: ఊటు - "ఓ కాపోరన్నయ్యా, ఓ కరణమన్నయ్యా - కరువు పల్లీ వస్తున్నాం కాపోళ్ళన్నయ్యా... నీకూ నాకూ లేదూ నా కాకో ఇద్దరికీ" అంటూ ఐక్యతతోనే తిండి కరువు నెదుర్కోవాలని ఉద్బోధించారు.

ఐక్యత కుదిరించటమంత్రాన కరువు తీరిపోదు. అందుకు ఏపా కృషిచేయవలసి వగిన కార్యక్రమం కావాలి. గుంటూరు దళం లోంచి ఇద్దరు కామ్రేడ్సు మెస్తుపాళ్ళు వేషం వేసుకొని రంగంమీదికి వచ్చారు. అన్న గుడ్డివాడు, చెల్లెలు కర్రపట్టుకొని ఆతన్ని నడిపిస్తుంటుంది. "ఎంత తిరిగిన ఏమి దొరకదు అన్న నేమిర అన్నయ్యా" అని చెల్లె లడుగుతుంది. "ఆర్జగా దిది కరువు వచ్చెను తెలిసి కొనవే చెల్లెలా" అని అన్న జవాబు చెబుతాడు. కరువుతీర్చడం ఎలాగని చెల్లె లడుగుతుంది. ఆరాకాలని ఆహారమిటిని ఎక్కువపండించి ఇంట్లవున్నటి లెక్కలు కట్టాలని, ఆ కాద్య వాలంటీర్లుగా పెట్టాలని, అన్న చెల్లెలి పోళ్ళకూ జవాబిస్తాడు.

"పెచ్చు పంటను పెన్నుసాగు చేయవలెనే చెల్లెలా
....
ఎదువుపేసి పంటనెక్కువ చేయమందునె చెల్లెలా
....
బంజరంతా సాగుచేసి బ్రతుకవచ్చునె చెల్లెలా-"

అని వివరిస్తాడు. ప్రభుత్వం బంజరుని బీదవారి కిస్తుందా అని చెల్లెలడుగుతుంది.

డా రా న కొం డ లు



... వంతెనపై ఊరేగింపు

"రైతు కూలీలెమైతే బంజరివ్వక పోదురా" అంటాడు అన్న. కులంత పైదాను, పే ఐక్యత ఏలా ఆటుంది చెల్లెలు.

"కారి కొక్కటు కులమ మతమూ కానరావె చెల్లెలా" అని జవాబు.

"ఉండపోవమూ వ్యగమదియే రైతుకూలీ దాబులు
తిండి కరవును తీర్పుననుము హాయిగుండము రండూ-"

అని చెల్లితోకాడు. ఎంతో సహజంగా కనిపించే వేషంతో, చక్కని గాత్రంతో, ఈవిధం అంతా ఇన్నడంతో విషయజ్ఞానంతోపాటు ఆనందాన్నికూడా అందచేశారు.

ఈనాడు కమ్యూనిస్టుపార్టీ ఉపశ్రేసేశ్యతా సందేశాన్ని మూడుమూలలకు తీసుకుపోతుంది, పోలీసుసమస్యమీద ప్రజాభిప్రాయన్ని నిర్మించి పాటుపడుతుంది.

కమ్యూనిస్టు ప్రోగ్రాములు సహజాన్ని ఉద్యవమేడదే పేపంటో, వివిధ రూపాల్లో ఈ సందేశాన్ని ప్రచారం చేస్తున్నారు.

ఐక్యతా సందేశం

పశ్చిమగోదావరినుంచి వచ్చిన కామ్రేడ్సు ఇద్దరు పకీరు వేషం వేశారు. "పకీరు నడుస్తే గలవాదు కూడా అంతుచ్చు మనవ్యక్తిగా గెలవారు అన్నది పంతుంటపరచిన విషయం. వారి వేషం, మాటలు పరికించుడు అందరిని ముస్లిమ్ చేసింది. బజారుల్లో ఆలాపించేవారిలో - పేలో తోరి, చెప్పేసి ఐక్యతాసందేశాన్ని ఆందంగాపద్ధతి రంగులబోయిని లగమి రాగుతారు. దేశపరిస్థితులు తెలుసుకుంటారు. అలోచిస్తూ ఇక్కుపెట్టారు.

ఈ కామ్రేడ్సే బర్మాలో జపాను రాక్షసుల సర్వస్వం పోగొట్టుకొని, ఇండియాకో మ్మకటి దిగిన అభాగ్యుల వేషం వేశారు. ఇదోకూడా వేషధారణ అద్భుత మనిపించింది. తాము వదినపాట్లను గుండెలు హత్తుకుపోయేలా వర్ణించారు. ఇండియాకు కూడా జపానుమూకలచేత రానున్నారని హెచ్చరించారు. 'మగాని మాతంది - ఇలాంటి మీకు పట్టకుండా వుండాలంటే అందరూ ఐక్యమై జపానువాళ్ళ నెదిరించండి," అని ఉద్బోధిస్తారు.

ఆతరువాత గుంటూరునుంచి మహబూబ్, ఖాసిం, అను ఇద్దరు ఐక్యతా సందేశాన్ని, పాకిస్తాన్ ప్రతిపాద దీనిను చక్కని ఉర్దూపాటల్లో వినిపించారు.

ఈ ఐక్యతా సందేశం, ఈ పాకిస్తాన్ ప్రతిపాదన - ఈపవారం అంతా దినపత్రికల్లో కూడా తీసుకుపోతేనే గాని ప్రజల మనస్సుల్లో నాటుకుపోదు. ఈ ఉద్దేశంతోనే పాట, పదపాట, తుమ్మెద (నాట్యవేస్తూ పాడుకోదగిన) పాట, కోలాటం రాశారు.

కృష్ణాజిల్లా దళంలోని మహిళా కామ్రేడ్సు నారు పట్టుకొని, అచ్చంగా వ్యవసాయప్పని వాళ్ళలాగా తయారయారు. మరొక కామ్రేడ్ పెత్తన వేసే రైతులాగా వివిధ్న్నాడు కర్రపుచ్చుకొని, "పాడలేపాడలే తుమ్మెదా-మంది పాటలెన్నో పాడుమ్మెదా" అంటూ నాట్యం చేయడం ప్రారంభించారు.

వరితోపాటు పాటసాగుతూంది. జర్మనీ, జపాను రాక్షసత్వాన్ని వర్ణిస్తూ-

"ఎరిన్యర్లలునుబద్దే తుమ్మెదా వారి వదవసా గోదారె తుమ్మెదా,
క్రేలహించిందారె తుమ్మెదా- వంటపే ఆ కరళెట్టారె తుమ్మెదా"

అని పాదారు. ఆలాంటి జపాను-

"భరతఖండమున్నైన తుమ్మెదా- వేగ వద వాయచున్నదే తుమ్మెదా
ఈనమయమందునా తుమ్మెదా-హిందు ముస్లిమూ లేకమై తుమ్మెదా
ఎదిరించ జాపాన్ని తుమ్మెదా,
ఎగరేసి ఎరకాల తుమ్మెదా."

అంటూ కర్తవ్యాన్ని బోధిస్తారు.

ఈ ఐక్యతా ప్రబోధాన్నే వడపపాట రూపంలో గుంటూరు దళం అందజేసింది. ఈ దళానికి నాయకుడు నాజర్ సాహెబ్. దళంలోని కామ్రేడ్సు వడవళ్ళ లాగా గోచీలు పెట్టి కుకునారు వేసుకొని, ఒకవడవ బొమ్మను తిప్పుకుంటూ పాడుతూ వస్తారు.

"వడవెళ్ళిపోవుచున్నది
ఐక్యతవడ వెళ్ళిపోవుచున్నది;
కమ్యూనిస్టుపార్టీతో కట్టారు ఈ వడవ;
పక్కావనికెదేమి పోచినవాండారు;
.....
ఎలారనక్షత్రము ఏతోగూడాలేదు;
అన్ని జాతులవారి కదుకుందీవడవ;
....
అస్పృశ్యోల్వులకాదు ఆగదు ఈవడవ;
జాతీయ ప్రభుత్వం వేదుకుందీవడవ;"

అంటూ పాడు ఈవడ వదుస్తున్నట్లు అభినయం ఎంతో చక్కగా పాడారు.

ప్రజలకోసమే రచనలన్నీ

ఒక్కమాటకు కూడా ఆభ్యంకి అవసరం లేకుండా రాశారు రచయితలు. నటులకి అభినయంలో ఇప్పటరమూ పరచనం-పాటకజనంలో వ్యాపించిపోగల పద్ధతులు. క్లిష్టమైన రాజకీయ ఆర్థికసమస్యలను ఇంత సునాయాసంగా అర్థంచేసుకొనేగల పద్ధతుల్లో చెప్పడం ఎలా సాధ్యమయింది? ఈపాటలను ఈ బుర్రకథ, హరికథ మొదలయిన వాటి నన్నిటిని రాసినవారందరూ ప్రజల్లోనుంచి వచ్చినవారు; ప్రజలమధ్యనే తేయిండి కృషి చేసేవారు. ప్రజలభాష వారికి తెలుసు, వారి మనస్తత్వం బాగా ఎరుగుదురు. కమ్యూనిస్టుపార్టీ ఆవస్కిచ్చిన విషయజ్ఞానాన్ని ఏదువంటిపెడితే రైతు-కూలీ-గ్యాదిలకు ఆందుకో గలరో ఎరుగుదురు, ఎకాలాల్లోను వీరు విగ్గురితేదిదు. అనుభవమే వీరి కీర్తిపద్ధతి ఆరాధ్యం ఆలనుభవాన్నిబట్టి ప్రజలు

★ 25 పద్ధతులు - 52 ప్రదర్శనలు ప్రజాకళల అభివృద్ధి

దృష్టితో పెట్టుకొని రచనలు సాగించారు. కనుకనే వీరి రచనలు ప్రజాకోసం; ప్రజలచే సృష్టించబడిన ప్రజాసాహిత్యకం అనిపించుకుంటున్నాయి. ప్రదర్శించేది 'ప్రజాకళల'ని పేరొందగలవు. వీటి నీనాడు ప్రోత్సహించి, అభివృద్ధికొస్తున్నది ప్రజాపార్టీ అయిన కమ్యూనిస్టు పార్టీ.

"ఎందుకయ్యా జాగునీకు భరత వీరుడా?"

ప్రజా ఐక్యతను సాధించి, ఫాసిస్టు దండయాత్రను నెదిరించి దేశాన్ని రక్షించడం ఈనాడు దేశభక్తులందరి కర్తవ్యం.

కృష్ణాజిల్లా ప్రచారకదళం 'సేనాని' వేషంతో ఈ కర్తవ్యాన్ని బోధించింది.

"ఎందుకయ్యా జాగునీకు భరతవీరుడా
నాజీహరణ- భరతవీర- కూరదిర."

అంటూ దేశరక్షణకు వెంటనేపూనుకొనమని ఆవేశం రేకెత్తిస్తున్నారు. గుంటూరు కామ్రేడు యోగివేషంతో కర్తవ్యారూపంతో;

"ఫాసిస్టు మూకలొచ్చేనురా ఓ దేశమా నేడు కర్తవ్యమనరా"

అంటూ దేశభక్తులకర్తవ్యం తెలిపారు.

రష్యదళం గెరిల్లా వేషం దాల్చి ఉత్తేజకరంగా ప్రదర్శించింది. దేశభక్తులయిన కొందరు స్త్రీలు, పురుషులు, బాదరు గెరిల్లాలుగా తయారయారు. జపానువాళ్ళను కసిపెట్టి హతమార్చడం చేరినన; సుత్తి, కొడవలి, సలుగు, పార, ఇది ఆది అకుండా - చేతికి దొరికినసాధనాలన్నిటిని పట్టి తయారయారు, చెట్లకొమ్మలు మాటుపెట్టుకొని;

"ఓ హోయ్-హోయ్-జపాన్-హోయ్-
మలయా బర్మా మ్రింగిన రాక్షస భారతశమైపై గవిసెనురా"

అంటూ హెచ్చరిక ప్రకటించారు.

"హిందూ ముస్లిం సోదరులారా ఏకవాటరండోయ్
....
బర్మా- చీనా మలయాల్లో
పిల్లల పీకపి- తల్లుల చెరచి
మక్కా చెక్కా ముదురుకి నరికి
పీనుగ పెంటల కానండి. చెడి
జపాన్ కుక్కల జంపేదానికి
కాకలు దీరిన కత్తిపట్టి
గ్రుక్కున రారండోయ్
స్వతంత్రభరతమను సాగిపోవ
శేరే వీరుడ- రారా దీరుడా"

అంటూ ఉత్తేజకరంగా, అభినయంతో పాడుతూంటే, జపాన్ వారు ప్రక్క నేన్నారు, వెంటనే వెళ్ళ లంఘించారు.

కృష్ణాజిల్లా దళం "అంధకన్యంపెట్టే" వేషం వేసింది. ఒక పెళ్ళిలో అంధా, దాని ఎదుట ఒకరు కొరదాతో కొట్టుతూండా అంధ నత్యం చాటుతుంటారు. కాని ఇతను చాకేది భారతాంధనత్యం.

"భారతాంధ పెదవుప్పది బాబయ్యో బాబయ్యో బయలుదేరిందీ బాబయ్యో"

అంటూ అనేకంతో దండుమాల్కల ఎదుటివారిలో ఉద్రేకాన్ని పొగుస్తారు.

"కత్తిదూసి దూకుదాం"

ఈలా దేశరక్షణ కర్తవ్యాన్ని ఉద్బోధింది ప్రచారక దళాలు.

"కదనమాతేసెదునాం
కత్తిదూసిదూకుదాం
పాసిజాన్ని రూపుమాపి
ప్రజాశక్తి చాటుదాం"

అని సమర శంఖం పూరిస్తాయి, నెల్లూరు కామ్రేడ్సు నభిస్తూ ఈ పాట పాదారు.

కృష్ణాజిల్లా దళంలోని మహిళలు కత్తులు చేబట్టి, నటిస్తిగింది, వీరనం ఉప్పొంగే ముఖాలతో,

"ఫూ వీరయువతి రారావే భూ వీరయువతి"

అంటూ మహిళాలోకానికి సమర సందేశం అందించారు.

"మేము భావి పౌరులము"

ఈ ప్రచారక కృషిలో బాలసంఘాలు వరుగుల్లిస్తూ ముందుకు వస్తున్నాయి.

సుశీల నాయకత్వంక్రింద నెల్లూరు బాలసంఘ దళం కత్తులెదుర్కొన్నట్లు అభినయిస్తూ "కదనభూమికేగుదాం" అని పాడుతూంటే, బాలసంఘాల్లో సంఘటితపడుతున్న మన భావి పౌరులను గురించి పరవశాదంపించింది.

చదువు సాముల వనన ఎరుగని వ్యవసాయ కూలీల బిడ్డలిలాలు వేదికలపై విశిష్టపాటల పాడుతూ ప్రపంచంచేసే సైతిక వస్త్నారు. గుంటూరుజిల్లా దావులూరు గ్రామంలోని వ్యవసాయకూలీ బాలబాలికలు-

"ఎన్నాళ్ళీగతి బానిసబ్రతుకు యోచనచేయరేలా"

అని హృదయానికి హత్తేలాగ ఎంతో చక్కగా పాడారు.

పశ్చిమగోదావరి నుంచి వచ్చిన బాలసంఘ నట్యులు, వాళ్ళవెంట హార్మోనియం వాయించు నతను- అంతా హరిజనులే. బాలసంఘం వారిని నాదు ప్రజలు ప్రచారదళంగా తెచ్చింది.

కృష్ణా జిల్లా పెనమలూరు బాలసంఘం ఎంతో చక్కగా ద్యమ్మచెక్క ఆటద్వారా మన కర్తవ్యాన్ని ప్రబోధించింది.

15000 ప్రజ



వేదిక పై సుందరయ్య

"వీరకారు మాది
వారమలమా మేము
వీరకోయ (టాన్యా)వోరె
క్యారకపోరోక్కన
గొర్రికోకోయ
సాయిమెత్తుకాము-"

అంటూ ఆటలోనే పాడుతూంటే ఇక పెద్దలకు తమ కర్తవ్యం ఏలా పూరుకు వస్తుందది?

గుంటూరు బాలసంఘదళంలో వి. సుదర రామశర్మ అని ఒక పసి కుర్రవాడున్నారు. అద్భుతమైన ప్రచారకదళాల పాటలు వింటూ తనకు తోచిన పదాలను కూర్చి, డక్కీ వాయిస్తూ ఇలా పాడారు.

"జపానోడు జర్మనోడు ఏంచేస్తాదు
మనకమ్యూనిస్టులదెబ్బ పెడితేనాకుతున్నాడె
మాఖాలసంఘం దెబ్బలు తెలుసుకున్నాడే
స్టాలిన్గ్రాడ్లోను తన్నించినట్లుగా తన్నినాడ్లు"

ముద్దుమాటలతో ఇలా నాను రాసినది ఈ బాలుడు పాడుతూంటే సభికులు ఉత్సాహాంతో ఉకికిపోయారు.

అంతర్జాతీయ పరిస్థితులపై

జాతీయసమస్యలపై ప్రజాభిలా ఉత్తేజ పరుస్తూ- మన ప్రచారదళాలు అంతర్జాతీయ పరిస్థితులను మరచిపోలేదు. అవతరాక్కాలు అవసానదళాలు చిత్రిస్తూ కృష్ణాజిల్లాదళం ఒక వీధి నాటకాన్ని ప్రదర్శించింది. బుర్రకథ, తోలుబొమ్మలాగా వీధి నాటకాలు ఆ ప్రదేశంలో - ముఖ్యంగా పల్లె ప్రదేశాల్లో సాధారణ విషయాలు. సాధారణంగా రామాయణ, భాగవత కథలను చిత్రిస్తుంటారు. కాని కృష్ణాదళంవారి వీధినాటకంలో-

"ముందువెనుక ముస్సోలిని టోజో,
కుడియెడమల గోరింగు గోబెల్సులు
బిరగమూతోతను కొలువుకూటముకు."

వెడలెను హిట్లర్, కాళ్ళకు గజ్జెలతోను, నెత్తిమీద స్వస్తిక గుర్తుతో కిరీటంతో, చేతిలో కొయ్యకత్తితో - హిట్లరు తన ప్రతాపాన్ని చెప్పుకుంటూ, ముసోలిని టోజోలకు అభయం ఇస్తాడు.

"స్టాలినెంత స్టాలిన్గ్రాడెంతరా
లక్షేసుర్లు అశ్వసైన్యం
అంపెద కత్తుల అంపెద-"

అని గంతులు వేస్తూంటే నవ్వు నాట్టక్కం లకా పోయింది. చివరకు దాపుదెబ్బలు తిన్నతరువాత రాగం మారి.

"ఏదిరా దారిక సోదరా మనకు
బ్రతికియుండ బక్క దప్పునే మేలు"

అని ఆలాపన ప్రారంభముంది.

గుంటూరు దళం చెంచీవేషం వేశారు. నెమలిపించాలతో, ఒంటివేషంతో ఎంతో ఆకర్షవంతంగా తయారైవచ్చి, రెడ్ఆర్మీ పరాక్రమాన్ని గుంచి, స్టాలిన్ దిట్టతనాన్ని గురించి పాడారు.

డాక్టరు రాజారావుగారు నృత్యం ప్రదర్శించారు. ఎర్రబెట్టతగెట్టి, సుత్తి కొడవలి పట్టుకొని, నాజీలిర్కాలమనగురించి చెప్పేటప్పుడు రౌద్రరసం, సుత్తికొడవలి కలిసి, ప్రపంచ బలాలకి చేస్తున్న మారించినప్పుడు ఆందనరస ఆకే ప్రదర్శిస్తూ ఎంతో విఖకంగా నృత్యంచేశారు.


వీరులకు జోహారులు

గుంటూరు కామ్రేడు కయ్యూరు మోహన కోతోటాడుర్చిస్తూ కోలాటం ఎంతో ఆకర్షవంతంగా ప్రదర్శించారు.

"ఆంధ్రాన చేతబట్టి కాయంగో
కయ్యూరు కాయంగో
మాతృదేశరక్షణకు ప్రాణాలు ఒడ్డీపట్టి
కయ్యూరుయోదులకూ జోహారులిస్తుకూ"

"వీరగన్న తల్లులారా వీరగంధవుసి త్రేసి
కోదుల బాదులకు బాలికల చేయుటకు
మాతృదేశరక్షణులారా రండి మాతోకగంది"

అని పిలుపిలు రైతుకూలీయుకులను, మహిళలను పిలుస్తూ పాడారు.



గెర్రిల్లా లు

"వీరమానంను స్మరించుటకు వేగమె క్రీలిక రారమ్మా" అంటూ నెల్లూరు దళంవారు పాదారు.

చివరకు కృష్ణాదళం:

"సాధుమూర్తు గు ప్రజలకెప్పుడు దాకిరి చేసెదము రా నేసుకలమవ్వముచా"-

అంటూ కోలాటంతుకుతూ, ప్రచారకదళం విజయోత్సవాన్ని చాటింది.

15000 ప్రజలయెదుట

10 వ తేదీన ప్రతినిధుల ఎదుట జరిగిన ప్రదర్శనాల్లో కృష్ణాదళం మొదటిబహుమానం, గుంటూరుదళంరెండవబహుమానం, పొందాయి.

మరునాడు లలితమదర్శంలో బ్రహ్మాండమైన బహిరంగసభ జరిగింది. ముందుగా ఏలాటి ప్రకటన జరగలేదు. అయినా మధ్యాహ్నం 3 గంటలకు నరుకు 15000 మంది ప్రజలు వచ్చారు. వారిలో వేయిమందికిపైగా స్త్రీలు. ఆసభలో మొదటిరోజు జరిగిన ప్రదర్శనాల్లో మేలయినవి ప్రదర్శించారు. ప్రదర్శనాలు జరుగుతూండగా 6½ గంటలకు పోదునవర్షం కురిసింది. అయినా నాగంటునందికిసైగా ప్రజలు కార్యక్రమం చివర వరకు అక్కడే వున్నారు. ఈ ప్రదర్శనాలు వారినెంత వరకులను చేశాయో వేరే చెప్పనక్కరలేదు. తమ జీవితానికి, దేశానికి సంబంధించిన విషయాలు, తమ కందుబాటయే రూపాలలో తెలుసుకొని, ఉత్తేజితులుకావడానికి దేవవరప్రజలకదే మొదటి సారి.

ఆసభలోనే కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెసు మహాసంస్థయొక్క, దేశభక్తియుత సాంప్రదాయాలు పంచుకోవటానికి మొట్టమొదటిసారి ప్రతినిధులుహాజర్చినికి వెళ్ళింది. ఆయింది. నిధి దున్నపాళెం మహాత్మాగాంధీ డబ్బు వస్తుల ప్రోగుచేశారు. ఈనాడు సుందరయ్యగారు. ఆడక్కుండానే పంటలకాంది డబ్బు, వందల విలువచేయ నగలు వచ్చి వర్షాయి. కామ్రేడ్ కోనేరు భ్రమరాంబ తన బొమ్మిది నవనలు బంగారు గొలుసును సుందరయ్యగారిచేతలో వేసింది. ఏలూరికి నారాయణమూర్తిగారు తన ముద్దుబిడ్డకేత 600 రూపాయల సుందరయ్యగారికి ఇచ్చారు. మనిషే ప్రజ్వలంగా తమ్ముగారు రు. 116 ఇచ్చారు. ఈవిధంగా ఆసభలో 991-11-6 రొఖ్ఖం, ఆగొలుసు, ఒక మంగళసూత్రం, రెండు లోలకులు, రెండు కప్పు దిడాలు, ఒకఉంగరం, ఒక బంగారు ముఖగు ..... పార్టీ నిధికి పోగయాయి. రాయలసీమ నిధికి 49-4-6 పోగయాయి.

రాజకీయంగా, ఆర్థికంగా, వైజ్ఞానికంగా, కమ్యూనిస్టు పార్టీ ప్రజలకోసం పాటుపడుతూంది. అది ప్రజాపార్టీ. ప్రజల దీవెన గుర్తించారు. మొన్నటి మహాసభే ఇందుకు నిదర్శనం. పార్టీ ఆర్థిక పరిస్థితులను, పార్టీ నిజాయితీని సంఘంలో, విశ్వ ప్రచారానికి ఒడిగట్టే పీదులకొ చెంపపెట్టు.

ఆనాడు మహాసభలో ప్రజల కమ్యూనిస్టు నాయకత్వాన్ని మందు పెందుకు ఒప్పుకోరి విధాయి. పెనమనే కెనుకనే కమ్యూనిస్టులకు తోరిని నిలవు. అనికరానే కమ్యూనిస్టులకు సోదరధీర శక్తుల సహకారంతోసోసిలిస్టు క్లిష్టపరిస్థితి నుంచి గట్టెక్కించి, ఐక్యతతోనే దేశ సౌభాగ్యాన్ని సాధిస్తారు.

ఆహారసమస్య : ప్రజాసంస్థల కృషి

ఏలూరు జనాభా సుమారు 70,000. వీరిలో నూటికి 95 మంది ప్రతిరోజూగాని, 10, 15 రోజుల కొకసారిగాని బియ్యం కొనుక్కుని కాలం గడుపుకోవలసినవారే. ఈప్రజలందరూ ఒకవారంరోజుల్లో కరువుబాధకు గురికాబోయే పరిస్థితులు ఏర్పడ్డాయి.

ఏలూరులో కలెక్టరు బస్తా 13 23-4-0 ధర నిర్ణయించాడు. కాని, ధాన్యం ఎక్కువధరకు కొనవలసివస్తూందనీ, చుట్టుపక్కల రైతులు, వ్యాపారస్థులు తమకు ధాన్యం అమ్మటంలేదనీ, తమకు నష్టంవస్తూందనీ, చెప్పి మిల్లుయజమానులు బియ్యం ఉత్పత్తి చాలా తగ్గించేశారు — మిల్లులు పని చేయడంలేదనే చెప్పవచ్చును.

దీనికితోడు ప్రభుత్వపు కొనుగోలు అధికారి మిల్లుల్లో మిగిలిన ధాన్యాన్నీ, బియ్యాన్నీ, తన ఇష్టం వచ్చిన ధరలకు కొనేస్తున్నాడని వార్త.

ఈకారణా లన్నిటివల్ల ఏలూరులో బియ్యం కరువేర్పడింది. ఇప్పటికి 5, 6 నెలలనుండి పనిచేస్తూన్న చౌకంగళ్ళు బియ్యం సప్లయిలేక పోవడంవల్ల మూసివేయబడ్డాయి.

వెంటనే ప్రభుత్వం ఈపరిస్థితులను అరికట్టి,మిల్లులు తిరిగి ఉత్పత్తిని ప్రారంభించేలా చేయకపోతే, ఏలూరు పట్టణమూ, ఆమిల్లుల మీద ఆధారపడే ప్రదేశాలూ, దోపిడీలకు, అరాచకాలకు గురికాకతప్పదు.

ఏలూరులోని ప్రజాసంఘాలు ఈపరిస్థితుల నన్నిటినీ వివరిస్తూ కలక్టరు కొక పిటీషన్ పంపారు.

ప్రస్తుత పరిస్థితుల్లో కొనుగోలు అధికారి ఏలూరునుంచి ఆహారపదార్థాలను ఏమాత్రం తీసుకుపోకూడదనీ; నిల్వ వ్యాపారస్థుల వద్ద నిలువ వున్న ధాన్యాన్ని మార్కెట్టు రేటుకు స్వాధీనం చేసుకోవాలనీ, ఈధాన్యాన్ని మిల్లులకు సప్లయిచేసి మిల్లులకు నూటికి 6 రూపాయల చొప్పున లాభం కలిగిస్తూ బియ్యం ఉత్పత్తిని సాగించాలనీ; ధాన్యం ధరకు, బియ్యం ధరకు సమన్వయం కుదర్చాలనీ; ఆహారపదార్థాల పంపకంలో ప్రజాసంస్థల సహకారం తీసుకొని, రేషనింగుపద్ధతిని అమలుజరపాలనీ కోరారు.

ఈ న్యాయమయిన కోర్కెలను గురించి చర్చించబోతే జిల్లాకలక్టరు ఏమాత్రం సానుభూతి చూపలేదు. డిప్యూటీకలక్టరు జ్వరం వచ్చిందనిచెప్పి మాట్లాడలేదు. చివరకు మునిసిపల్ చైర్మెన్ కాస్త సహకారభావం కనబరిచాడు. ఇది చాలదు. వెంటనే ప్రభుత్వం కలుగచేసుకోకపోతే ఏలూరుపట్టణపు 70వేలజనాభా ఆకలి మంటలతో వెంగాటాలాడవలసివస్తుంది.

"కమ్యూనిస్టు లున్నచోటనే ఆహారసమస్య" అట

విశాఖపట్నంజిల్లా, భీమిలి తాలూకా చిట్టివలస, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కలిసి గతమాసం చివరిరోజుల్లో విజయనగరం సబ్ కలక్టరుదగ్గరకు డెప్యూటేషన్ వెళ్ళి తమ 8 గ్రామాలకు 50బస్తాలబియ్యం సప్లయిని సాధించారు. కాని, ప్రజలందరికీ సక్రమంగా పంచడం ప్రారంభించేసరికి ఈ సప్లయి పొంకపోయింది.

దానిపై యీనెల 11 వ తేదీని ఈగ్రామాలనుండి 500 ప్రజలు సబ్ కలక్టరు దగ్గరకు డెప్యూటేషన్ వెళ్ళారు. కామ్రేడ్ కె. వెంకటేశ్వర్లు ఆయనతో మాట్లాడాడు.

"కమ్యూనిస్టు లున్నచోటనే ప్రజలకీసమస్యలు వస్తున్నాయ"ని చెప్పి అధికారి కసిరాడు. నిజమే! కమ్యూనిస్టు లున్నచోటనే ఆహారసమస్యను పరిష్కరించి, ప్రజల ఆకలిమంటలను చల్లార్చడానికి, దేశాన్ని అరాచకంబారినుండికాపాడడానికి కృషిజరుగుతూంది.

విజయనగరం సబ్ కలక్టరు ఒకవిధంగా నిజమే చెప్పాడు.

మొదటనుంచీ ఆయన ప్రజాందోళనపట్ల సానుభూతితో ప్రవర్తిస్తూ వచ్చాడు. కాబట్టి, మన కామ్రేడ్ ఓపికతో పరిస్థితులను వివరించగానే, పైఅధికారి అంగీకరించి స్థానురాగానే సప్లయి హెచ్చుచేస్తాను. ఈలోగా జిల్లాకలక్టరుకి అర్జీకూడా పెట్టుకోండి అని చెప్పాడు.

ఈ అర్జీని తయారుచేసి పంపడానికి ప్రజలు ఉత్సాహంతో పూనుకున్నారు.

కృష్ణాజిల్లా ఆహారకమిటీ ఎన్నికలు

కృష్ణాజిల్లా ఆహారకమిటీకి జనాబ్ మహబూబ్ అలీబేగ్‌గారు (ముస్లిం లీగ్) అధ్యక్షులుగాను; ఉపాధ్యక్షులుగా ని రాజగోపాలాచారిగారు (కాంగ్రెసు); రామినేని విప్పయ్య (కమ్యూనిస్టు) గారు ప్రధాన కార్యదర్శిగాను, సహాయ కార్యదర్శిగ వి. వెంకటరామశాస్త్రి (కమ్యూనిస్టు) గారున్నూ ఎన్నుకోబడిరి. వీరు కాక ప్రముఖులు, వర్తకులు, వివిధ ప్రజాసంస్థల సభ్యులు కలిసి మరి 11 మంది కార్యవర్గ సభ్యులు కలరు.

ఆహారకమిటీ సభ్యులు 25 గురు. వారిలో కార్యవర్గ సభ్యులు పోను మిగతా పదిమంది తాలూకా సంఘాల అధ్యక్షులు.

ఆహార సమస్య పరిష్కారానికి ప్రభుత్వముతో అన్నివిధాల సహకారం చేయడానికి ఈ కమిటీ తీర్మానించింది.

బందరులో

ఈ నెల నాలుగవ తేదీని బందరులో విన్నకోట వెంకటస్వామిగారి అధ్యక్షతను ఆహార మహాసభ జరిగింది. సుమారు 250 మంది సభకు వచ్చారు. డాక్టరు కస్తూరి సీతాపతిరావు, కాక్టరు రాళ్ళపల్లి అచ్యుతరామయ్య, ముస్లింలీగ్ కార్యదర్శి నయామ్, పట్టణ కమ్యూనిస్టుపార్టీ ఆర్గనైజరు వి. జి. కృష్ణగార్లు మాట్లాడారు. "ప్రజల ఇబ్బందులు ప్రభుత్వం తెలుసుకోలేదు. నిజంగా కష్టపడేవారికి రేషన్ కార్డులందడంలేదు. ప్రజలకోసం మనం అందరం కలిసి పనిచేయాలి"ని నయామ్‌గారు ఉపన్యసించారు.

ఆహార సమస్యా పరిష్కారానికి ప్రజాసంస్థల సహకారం ప్రభుత్వం తీసుకోవాలనీ చౌకడిపోలు ఎక్కువ పెట్టాలనీ, చౌకబట్ట కోఆపరేటివ్ స్టోర్సు ద్వారా అమ్మించాలనీ ఏకగ్రీవంగా తీర్మానించారు. 11 మంది సభ్యులతో ఆహార కమిటీని ఏర్పాటు చేశారు.

కాకినాడలో

కాకినాడలో ఆహార పదార్థాల ధరలు పెరిగిపోతున్నాయి. తక్కువ రేటుకు బియ్యం అమ్మడానికని రిలీఫ్‌కమిటీ తరఫున 5 కోఆపరేటివ్ స్టోర్సు ఉన్నాయి. కాని, బజారు రేటుకన్న రేటుకి ఒక కానీమాత్రమే తగ్గించి ఈ స్టోర్సులో అమ్ముతున్నారు. పట్టణంలో ముఖ్యంగా కూలీలు చాల బాధపడుతున్నారు. వీటిని తొలగించుకోవడంకోసం, పట్టణ ట్రేడు యూనియన్ కౌన్సిల్ కృషిఫలితంగా కూలీలు నివసించే వార్డులో నూరు మంది ప్రజలు సమావేశమయి ఆహారకమిటీని ఎన్నుకున్నారు. వార్డులో 400 కుటుంబాల లెక్కలు తీశారు. 20 మందిగల వాలంటీరు దళం తయారయింది.

ఇతర వార్డుల్లోకూడా ఇలాగే ఆహారకమిటీలను ఏర్పరచడానికి తీవ్రకృషి జరుగుతూంది.

కార్మికసమస్యలు

కాకినాడ మునిసిపల్ వర్కర్సు అండ్ ఎంప్లాయీస్ యూనియన్ చేసిన ఆందోళన ఫలితంగా లోగడ 0-3-0 యుద్ధ అలవెన్సు ఇవ్వనిశ్చయించారు. కాని, మే నెలలో ఇందులో 2-0-0 కోతకోశారు. తిరిగి యూనియన్ ఆందోళన చేయగా ఈ కోత ఇచ్చివేయడానికి మునిసిపల్ అధికారులు గత మాసం నిశ్చయించారు. అయినా రెండు కౌన్సిల్ సమావేశాలు జరిగినా క్రియా రూపంగా ఏమీ జరుగలేదు. ఈలోగా కార్మికుల్లో ఆందోళనతోపాటు,ఐకమత్యం పెంపొందుతూ వచ్చింది. మూడవసమావేశానికి ముందునుంచి తీవ్రంగా ఆందోళన చేశారు. దానిఫలితంగా ఆసమావేశంలో కోతమానివేయాలని తీర్మానం జరిగింది. వెనుకటి నెల కోతడబ్బుకూడా ఇచ్చివేశారు.

చుట్టలపనివారి ఆందోళన

కాకినాడ చుట్టలపనివారల సంఘ సాధారణ సమావేశం కొద్దిరోజుల క్రిందట జరిగింది. నలుగురు పనివాళ్ళకంటె ఎక్కువపని చేయకూడదనే నిర్ణయంవల్ల కార్మికులలో నిరుద్యోగం ఎక్కువవుతోంది. కాబట్టి ప్రభుత్వం ఈపద్ధతి రద్దయేలా చూడాలని తీర్మానించారు.

కామ్రేడ్ పర్వతనేని స్మారకదినం

ఈనెల మూడవతేదీకి కామ్రేడ్ పర్వతనేని వెంకటేశ్వర్లు చనిపోయి రెండు సంవత్సరాలూ పూర్తిఅయాయి. ఆనాడు కాకినాడ పట్టణ ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్‌వారు ఆయోధుని స్మారకదినం జరిపారు.

రాజమండ్రి ట్రేడ్‌యూనియన్ సమావేశం

రాజమండ్రిపట్టణ ట్రేడ్‌యూనియన్ సమావేశం శ్రీ బేతిన వీరన్నగారి అధ్యక్షతను జరిగింది. కామ్రేడ్ కె. రంగనాయకమ్మ జండాను ఎగురవేశారు. కామ్రేడ్ వి జగదాంబ ప్రారంభోపన్యాసం చేశారు.

కయ్యూరు యోధులకు జోహారు లర్పిస్తూ ఒక తీర్మానం చేశారు. దేశంలోని ఆహార పదార్థాల కరువు మొదలైన విషమ పరిస్థితులను తొలగించడానికి వెంటనే జాతీయనాయకులను విడిచిపెట్టాలనీ; ఈ అధిక ధరల రోజుల్లో కార్మికులకు 80% కరువుభత్యం ఇవ్వాలనీ, చౌకబట్టలు కార్మికులకంతా అందుబాటయేలా కార్మిక పేటల్లోనే అమ్మించాలని తీర్మానించారు. ఆహారకమిటీ లేర్పాటు చేయాలనీ, ఉత్పత్తి ఎక్కువకావడానికి కార్మికులకు, యజమానులకు సహకారముండాలని తీర్మానించారు.

రాబోవు సంవత్సరానికి కామ్రేడ్ వి. వి. నరసింహం, యం. యల్. ఏ. గారు అధ్యక్షులు గాను, సి. ప్రభాకర చౌదరి ప్రధాన కార్యదర్శిగను, ఎన్నుకోబడిరి.

రైల్వేకార్మికులు

ట్రాన్స్‌ఫర్లు అధికార్ల దయాదాక్షిణ్యాల మీద వున్నవి

1-7-43 తేదీన యం. యస్. యం. రైల్వే పనివారల సంఘ ప్రధానకార్యదర్శి కామ్రేడ్ కె. యల్. నరసింహం; సహాయకార్యదర్శి దేవసుందరం, గూడూరులో రైల్వే కార్మికుల సభలో వుపన్యసించారు. సభకు సుమారు 80 మంది వచ్చారు. ట్రాన్స్‌ఫర్లు దొరకటం చాలా కష్టంగావుందని ట్రాఫిక్ డిపార్టుమెంటు కార్మికులు తెలియజేశారు. ఒకస్టేషన్ కమిటీని ఏర్పాటుజేశారు.

ప్రాణంమీదకు వచ్చినా సెలవుదొరకటం దుర్లభం

పాకాల లోకోషెడ్డులో పనిజేస్తూవున్న కార్మికులకు సెలవులు దొరకటం చాలాకష్టంగా వుంది. ఈ విషయంలో కార్మికులలో ఎక్కువ అసంతృప్తివుంది. ప్రధాన కార్యదర్శి వెంటనే ఏజంటునుచూసి ఈవిషయాలు వారికి తెలియజేయాలని అచ్చటి కార్మికులు కోరారు. అచ్చట 2-7-43 తేదీన గొప్ప బహిరంగసభ జరిగింది. సభకు 300 మంది కార్మికులు హాజరు అయినారు. ఆసభలో యూనియన్ ప్రధానకార్యదర్శి కామ్రేడ్ కె. యల్. నరసింహం, సహాయకార్యదర్శి దేవసుందరంగార్లు రైల్వేకార్మికులు దేశరక్షణకుగాను చేయవలసిన దేశభక్తిపూరితమైన కర్తవ్యమునుగూర్చి హెచ్చరిస్తూ దేశరక్షణకుగాను యూనియన్ను బలపరచమని కోరారు. తరువాత అన్ని డిపార్టుమెంటు ప్రతినిధులతో కూడిన ఒక కమిటీని కార్మికులు ఎన్నుకున్నారు.

రేషన్ అలవెన్సులో కోత

మిలిటరీ యూనిట్సులో చేరిన కార్మికులలో Daily rated staff కు ఆదివారంలోను, ఇతర సెలవ దినాలలోను రేషన్ అలవెన్సు ఇవ్వకూడదని అధికారులు తెలియజేసినందున 5-7-43 తేదీన రైల్వేకార్మికులు బ్రహ్మాండమైన వూరేగింపు పెరంబూరులో జరిపారు. సాయంత్రం 5-30 గంటలకు యూనియన్ వాస్పించిపుపాధ్యక్షులైన కామ్రేడ్ కుప్పుస్వామి నాయర్ అధ్యక్షతక్రింద గొప్పసభజరిగింది. సభకు 2500 మంది హాజరు అయినారు. ఈ ఆర్డరును రద్దు చేయాలని తీర్మానించారు. కామ్రేడ్ కె.యల్. నరసింహం వుపన్యసిస్తూ కార్మికులు ట్రాన్స్‌పోర్టునిష్టంను చక్కగా నడుపుటకు యూనియన్‌ను బలపరచవలసినదిగా హెచ్చరించారు.

★

బాలసంఘాలనిర్మాణం

పశ్చిమగోదావరిజిల్లా, పెదపాడు బాలసంఘం తన బాధ్యతలను ఉత్సాహంతో నెరవేరుస్తూంది. రాయలసీమనిధి పోగుచేస్తూంది. అభివృద్ధి నిరోధకులు ఆభ్యంతరాలు పెట్టినా ఈ సంఘాభివృద్ధి ఆగడంలేదు.

సంఘానికి కొత్తగా అక్కినేని సుబ్బారావుని అధ్యక్షునిగను, పలమర్తి గోపాలకృష్ణమూర్తిని కార్యదర్శిగను ఎన్నుకున్నారు.

కృష్ణాజిల్లా చినవోగిరాలలో ఈ నెల 3 వ తేదీని 63 గ్గురు బాలురు, 12 మంది బాలికలు శ్రీ జె. సీతారామాంజనేయశాస్త్రిగారి అధ్యక్షతను సమావేశమయారు. బాలసంఘానికి చిట్టినేని జనార్దనరావు అధ్యక్షుడుగాను, కోడె వెంకయ్య కార్యదర్శిగ ఎన్నుకోబడిరి. ప్రతిరోజు ఆటపాటల కార్యక్రమం సాగుతూంది. 50 మంది బాలురు, 15 మంది బాలికలు వీటిలో పాల్గొంటున్నారు.

కృష్ణాజిల్లా, అయినపూరులో ఈ నెల మొదటి తేదీని బాలసంఘ సమావేశం జరిగింది. 24 బాలురు సంఘ సభ్యులుగా చేరిరి. కొండా పిచ్చిరెడ్డిని అధ్యక్షునిగను, తమ్మా రామిరెడ్డిని కార్యదర్శిగ ఎన్నుకొన్నారు.

ఇందుపల్లి గ్రామ బాలసంఘం ఈమధ్య ప్రథమ సాధారణ సమావేశం జరిపింది. కామ్రేడ్ జాలాది వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. కులమత భేదాలు లేకుండా అందరూ అన్నదమ్ముల్లాగా వుండాలని వుపన్యాసాలు జరిగినమీదట కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. నర్రా దామోదరరావు అధ్యక్షుడుగాను, దొండపాటి విశ్వనాథం కార్యదర్శిగ ఎన్నుకోబడ్డారు.

"ఏ ఒక్క పొరపాటు చేసినా దేశానికంతకూ నష్టంతప్పదు"

—పార్టీ సమావేశంలో కామ్రేడ్ సుందరయ్య

(4 వ పేజీ తరువాయి) పండించి, ప్రజాయుద్ధ పాలసీని అమలుజరపడంలో ప్రత్యేకబాధ్యత ఆంధ్రులపై ఉంది. యుద్ధరంగంలో భారత సైన్యాలు, మిత్రరాజ్యాల సైన్యాలు, జపాను దుండగీడులను భారత భూమిపై అడుగిడకుండా ప్రాణాలర్పించి పోరాడుతున్నాయి. భారత కార్మికులు యుద్ధ సామగ్రిని హెచ్చుగా ఉత్పత్తిచేసి, సైన్యాలకు సప్లయి చేస్తున్నారు. వారు ప్రజలకు కావలసిన వస్తువులను తయారుచేసి ప్రజల కందజేస్తున్నారు. ఆకలిమంటలకాహుతిఅవుతూన్న ప్రజలందరి కొరకు, దేశాన్ని రక్షించుతూన్న సైన్యాల కొరకు రైతాంగం కూడా అధిక పంటలను పండించాలి. ఇదే నేడు ఆంధ్ర రైతాంగం నెరవేర్చవలసిన దేశభక్తియుతమైన ప్రధాన కర్తవ్యం. ఈ కర్తవ్యాన్ని నెరవేర్చుటద్వారానే రైతులు తదితర కోర్కెలను సాధించగల్గుతారు; రైతుల ఉద్యమాన్ని నిర్మాణయుక్తంగా బలపరచుకొనగల్గుతారు." అందుకు తీర్మానం యీక్రింది కార్యక్రమాన్ని యిచ్చింది: సాగుకు లాయకైన బంజరు భూములన్నింటిని సాగుచేయాలి; అందుకు రైతు- వ్యవసాయకూలీలమధ్య ఐకమత్యం పునాదిగా ఉండాలి; జమీందారులక్రింద ఉన్న బంజరు భూమిని సాగులోనికి తేడానికి జమీందార్ల సహకారం కొరకు ప్రయత్నించాలి; జమీందారీ చెరువుల, ఇతర నీటి వసరుల, మరమ్మతుకు వారిపై ఒత్తిడి తేవాలి; జమీందార్లు బాగుచేయకపోతే, రైతులే దేశభక్తిగా ఎంచి బాగుచేసుకోవాలి; నీటి సౌకర్యాలు, ఎరువుల సప్లయి, పెనాల్టీల రద్దు, కేసుల ఉపసంహరణ, మొదలైన సౌకర్యాలకు ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలి; పొగాకు వగైరా వ్యాపార పంటల స్థానే ఆహారపంటలను ప్రోత్సహించాలి. తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

ఆహార సమస్య

13 వ తేదీని కామ్రేడ్ నండూరి ప్రసాదరావు ఆహారసమస్యపై తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, యిలా చెప్పారు. "డెల్టాప్రాంతాలలోని గ్రామాలలో ఆ గ్రామాలకు సరిపోయే ధాన్యమేగాక, ఇంకా అదనంగాకూడా ఉంది. కాని, యీ ధాన్యంలో ఎక్కువభాగం ధనిక రైతులవద్ద, నిల్వవ్యాపారస్థులవద్ద ఉంది. మెట్ట ప్రాంతాలలోని అనేక గ్రామాలలో వచ్చే పంటలకాలంవరకూ సరిపోయే ధాన్యం కూడా లేదు. రాయలసీమలో వర్షాలులేక, దుర్భరక్షామం ఏర్పడింది పట్టణాలలో ధాన్యం అంతా తిండి దొంగల రహస్య గిడ్డంగులలో వుంది. కాబట్టి, కొద్దికాలంలోనే గ్రామాలలోను, పట్టణాలలోను లూటీలు జరగడం, పట్టణబీదప్రజలు గ్రామాలమీదకి బందిపోట్లకు బయలుదేరడం, జరుగుతుంది. ఈవిధంగా దేశం అంతఃకలహాలకు, అరాజకానికి, గురియై, జపాన్‌దాడికి అనుకూలవాతావరణం ఏర్పడుతుంది. ఇండియాప్రభుత్వం ఈమధ్య గావించిన ప్రకటన ప్రకారం, పట్టణాలకు క్రిమాభివృద్ధిగా రేషనింగు వస్తుంది. నిల్వ వ్యాపారస్థులపై తీవ్రచర్య గైకొనబడుతుంది. స్వేచ్ఛా వ్యాపార పద్ధతిపోయి, ప్రభుత్వ ఏజన్సీలద్వారా ఒక రాష్ట్రానికిమరొకరాష్ట్రానికి మధ్యసప్లయిలు జరుగుతాయి. మిగులురాష్ట్రాల నుండితరుగురాష్ట్రాల ప్రభుత్వాలు స్వయంగా సరుకులను కొనవచ్చు. సమస్యా పరిష్కారానికి ప్రభుత్వం ఉద్దేశించిన యీ స్కీము జయప్రదంగా నెరవేరాలంటే, ప్రజా సహకారం తీసుకోవాలి. ఇందుకు మనమే ముందుకువచ్చి, ప్రజలమధ్య ఐక్యతను సాధించి, ఆహారసమస్యను జయప్రదంగా నెరవేర్చడానికి పూనుకోవాలి.

తీర్మానం పార్టీ సభ్యులకు యీక్రింది కార్యక్రమాన్ని యిచ్చింది: అన్ని పార్టీలు, ప్రజా సంస్థలు, వర్తకులు, ప్రభుత్వోద్యోగులు, ఉన్న ఆహార కమిటీలనుఏర్పరచాలి; అన్ని రాజకీయాభిప్రాయాలకు చెందినవారితో ప్రజారక్షణ దళాలను నిర్మించి, వారు ప్రజల జీవితావసరాల లెక్కలు తీయాలి; ప్రభుత్వం పెట్టబోయే రేషనింగు స్కీమును అమలు జరపడానికి ఆచరణయోగ్యమైన సూచనల నివ్వాలి; ధాన్యం అధికంగా ఉన్న డెల్టా గ్రామాలలో ప్రజలకవసరమైన ధాన్యంపోను మిగతా ధాన్యాన్ని పట్టణ ఆహారకమిటీలకు గాని, ప్రభుత్వానికిగాని, అమ్మాలి; తిండి దొంగలను ప్రజలనుండి వేరుపరచి, వారి స్టాకులను ఆహారకమిటీలకు లభింపజేయాలి: రైతుకు న్యాయమైన ధరలు గిట్టేటట్లు ధరల కంట్రోలును ప్రవేశపెట్టించాలి; చౌకడిపోలను విరివిగా స్థాపింపజేయాలి; గ్రామాలలో కూలీలకు పనిలేని సమయంలో అప్పులివ్వడానికి ధాన్యపు ఫండును వసూలు చేయాలి.

ఉత్పత్తి పంథా

పై తీర్మానం ఆమోదించబడిన తరవాత, 13 వ తేదీని కామ్రేడ్ పోలేపెద్ది ఉత్పత్తి పంథాను గురించి తీర్మానం ప్రవేశపెట్టారు. అందులో ముఖ్యభాగాలు యివి: "నేడు మన దేశాన్ని ఆవరించియున్న ఆర్థికరాజకీయసంక్షోభంనుండి, జపానుదాడి నుండి, మన మాతృదేశాన్ని రక్షించడం ప్రతిభారతీయుని దేశభక్తి పూరితమైన కర్తవ్యం. దేశరక్షణలో ఒకభాగమైన యుద్ధరంగాన్ని కాపాడడానికి సైన్యాలుగాని, జాతీయప్రభుత్వంగాని, ప్రజల చేతులలో లేనిమాట వాస్తవమేగాని, యుద్ధరంగంలో పోరుసల్పే సైనికులకు, వెనుకతట్టున ప్రజలకు, అవసరమైన పారిశ్రామిక వస్తువుల ఉత్పత్తి, ఆహార పదార్థాల ఉత్పత్తి దేశరక్షణలో రెండవభాగం. ఈరోజున కార్మికుల జీవితావసర వస్తువుల ధరలువిపరీతంగా పెరిగిపోతున్నాయి. వస్తువులు మార్కెట్టులో తగినంతగా దొరకుట లేదు. కార్మికుల జీతాలు కనీస జీవిత పరిమాణంకన్న చాల తక్కువ. అందువల్ల ఆకస్మికమైన సమ్మెలు వచ్చే పరిస్థితులు ప్రతి పరిశ్రమలోనూ ఏర్పడినవి. పంచమాంగదళం తనంతటతాను సమ్మెలను తెచ్చుగొట్టేస్థితిలో లేదు. గాని వాటంతట అవి వచ్చే సమ్మెలద్వారా కార్మిక వర్గంలో ప్రవేశించ ప్రయత్నిస్తోంది. ఈసమ్మెలకు నాయకత్వం వహించి ఆర్థిక నిధానాన్ని నాశనం చేయబూనుకొంది. ఈ విధంగా ఆగస్టు ఘటనలకన్న బ్రహ్మాండమైన ఘటనలు జరుగుతాయి. ప్రస్తుతం దేశాన్ని ఆవరించియున్న జాతీయసంక్షోభం, ఆహార సంక్షోభం, ఇంకా తీవ్రమై, దేశం అరాజకంపాలవుతుంది. ఈస్థితి జపానుదాడికెంతో అనుకూలంగా ఉంటుంది."

దేశాన్ని యీ ప్రమాదాన్నుండి కాపాడడానికి తీర్మానం యీక్రింది కార్యక్రమమిచ్చింది: ఉత్పత్తిని అభివృద్ధిచేయడం కార్మికుల దేశభక్తిపూరితమైన కర్తవ్యమనీ, తమ న్యాయమైన కోర్కెలను సాధించడానికి సరియైన మార్గం ఇదేననీ, నచ్చజెప్పాలి; కాంగ్రెసుసోషలిస్టుల్ని, ట్రాట్‌స్కీయిస్టుల్ని, ఫార్వర్డుబ్లాకును, ఇతర పంచమాంగదళముఠాలను, కార్మికులలోబట్టబయలుచేయాలి. ప్రతి పరిశ్రమలోను, మిల్లులోను, ఉత్పత్తిని యెక్కువచేసే ప్లానులువేసి, విమ్మట వాటిని సంయుక్త ఉత్పత్తి సభలలోను, జాయింటు కమిటీలలోను (యజమానులు, ప్రభుత్వోద్యోగులు, కార్మికులు, కలిసి ఉండేవి) అంగీకరింపజేయాలి; యూనియన్‌లలో 100 కి 100 మందినీ సభ్యులుగా చేర్చాలి.

వివిధ జిల్లా ప్రతినిధులు రిపోర్టులిచ్చాక తీర్మానం 14 వ తేదీని ఏకగ్రీవంగా ఆమోదించబడింది. 15 వ తేదీని 'ప్రజాశక్తి'ని గురించి, పార్టీ జమాఖర్చుల గురించి, తీర్మానాలు గావించబడ్డాయి.


రాష్ట్రకమిటీకి యీక్రిందికామ్రేడ్సు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు: కామ్రేడ్స్ చంద్రశేఖరరావు, వాసుదేవరావు, రాజేశ్వరరావు, కడియాల గోపాలరావు, బసవపున్నయ్య, కామ్రేడ్స్ ఎస్. వి. కె. ప్రసాద్; కొండేపూడి లక్ష్మీనారాయణ, క్యాండిడేట్సుగా ఎన్నుకోబడ్డారు. తరువాత, కామ్రేడ్ రాజేశ్వరరావు రాష్ట్రకమిటీచే పార్టీకి కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు.

ప్రముఖుల అభిప్రాయాలు

15 వ తేదీ సమావేశపు ఆఖరురోజు. మద్రాసునుండి వచ్చిన సౌహార్ద్ర ప్రతినిధుల తరపున కామ్రేడ్ చంచయ్యగారు సమావేశాన్ని గురించి ఈక్రింది అభిప్రాయంఇచ్చారు: "ఈ 8 రోజులు ఎడతెగకుండా, ప్రతి సమస్యను గురించి వివరాలతో మీరు గావించిన చర్చలు విని, ఆశ్చర్య చకితుణ్ణయ్యాను. మన దేశాన్ని నేడు ఆవరించిన జాతీయ సంక్షోభాన్ని పరిష్కరించాలను దృఢసంకల్పం మీలో ఎంతగట్టిగా నాటుకుందో యీ చర్చలేతార్కాణం." కామ్రేడ్ కాట్రగడ్డ నారాయణరావుగారు(ఎం. ఎల్. ఎ)ఇలాచెప్పారు; "ఈ సమావేశంచూచిన తరువాత, కమ్యూనిస్టుపార్టీ భారత జాతీయోద్యమంలో ఎంత ప్రధానపాత్ర వహిస్తోందో స్పష్టంగా తెలుసుకున్నాను." కామ్రేడ్ వావిలాల గోపాలకృష్ణయ్యగారు ఉత్సాహంతో ఇలా ఉపన్యసించారు. "నేను 23 సంవత్సరాలుగా కాంగ్రెసు సంస్థలో ఉండి దేశసేవచేస్తున్నాను. 11 వ తేదీన పార్టీ ఆధ్వర్యాన జరిగిన ర్యాలీని, వైజ్ఞానిక ప్రదర్శనాలను, చూచి, కమ్యూనిస్టుపార్టీ ప్రజలవిశ్వాసాన్ని ఎలా చూరగొన్నదో తెలుసుకొని, ఉప్పొంగిపోయాను. అవి నాజీవితానికి ఉత్సాహం యిచ్చాయి" మలబార్ నుండి వచ్చిన కామ్రేడ్ తిరువుంబు యీక్రింది అభిప్రాయమిచ్చారు: "మీరు ప్రదర్శించిన వైజ్ఞానిక కార్యక్రమం నుండి ప్రతిరాష్ట్రపార్టీ నేర్చుకోవలసిన విషయాలెన్నో ఉన్నాయి. మీసమావేశాన్ని చూచిన తరువాత మేము ద్విగుణీకృతోత్సాహంతో మలబార్‌కు బయలుదేరుతున్నాం." కామ్రేడ్ మానికొండ బుల్లెమ్మగారు కామ్రేడ్ మానికొండ సుబ్బారావుకు (కృష్ణాజిల్లా కమిటీ సభ్యుడు) తల్లి; కామ్రేడ్ సూర్యావతికి అత్తగారు. ఆమె సభావేదికయెక్కి, కరతాళధ్వనులమధ్య యిలా ఉపన్యసించారు: "పార్టీ రహస్య జీవితంలో నేను కమ్యూనిస్టులకు వంటచేసి పెడుతూ ఉండేదాన్ని. వారి సంభాషణలను వింటూ, ఉప్పొంగిపోయేదాన్ని. పార్టీ అంతా ఒక కుటుంబం మాదిరిగానాకు కనబడింది. వెంటనే నేనుకూడా సభ్యురాలనుగా చేరాను. హోల్‌టైమర్‌గా పనిచేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను"

★

సౌహార్ద్ర ప్రతినిధులు



(ఎడమవైపునుండి వరుసగా) కామ్రేడ్స్ కేసరి, తిరువుంబు, కాట్రగడ్డ నారాయణరావు, సరస్వతి, సుభద్రమ్మ, భట్టతిరుపాడ్, కణ్ణన్.

★

ముగింపు ఉపన్యాసం

కామ్రేడ్ సుందరయ్య తన ముగింపు ఉపన్యాసంలో యిలా చెప్పారు: "ఈరోజున మన పార్టీ ప్రజాపార్టీగా వృద్ధి చెందుతోంది. ఏ ఒక్క పొరబాటు జేసినా, మన పార్టీకే కాకుండా, ఆంధ్రదేశ ప్రజాసామాన్యానికంతకూ నష్టంవాటిల్లుతుంది. దేశానికంతకూ అది వ్యాపిస్తుంది. కాబట్టి, ప్రతిపార్టీసభ్యుడూ మార్క్సిజాన్ని ఒక చక్కని, పదునైన, ఆయుధంగా ఉపయోగించుకొనగల తరిఫీదు పొందాలి. ఆహారసమస్యయొక్క పరిష్కారం మన దేశరక్షణకు, జాతీయైక్యతకు, జాతీయ ప్రభుత్వ స్థాపనకు ఒక చక్కని సోపానం. వివిధరంగాలలో యీ సమస్యను పరిష్కరించుతూ పార్టీ ముందుకు నడవవలసియుంది."

"ఆంధ్రకమ్యూనిస్టుల కృషి మమ్ముత్సాహపరచింది"

వివిధ రాష్ట్రకమిటీల, ప్రముఖుల సందేశాలు

అఖిల భారత కిసాన్‌సభ కార్యదర్శి స్వామీ సహజానంద. పార్టీ కాన్ఫరెన్సు విజయాన్ని కోరుతూ ఇలా సందేశం పంపారు. "దేశమంతా ఆహారసంక్షోభం వ్యాపించి ఇతర సమస్యల నన్నిటినీ వెనక్కి త్రోసింది. ఈ క్లిష్టపరిస్థితినుండి, ఏక్షణమయినా బ్రద్దలుగా నున్న అరాజకము—వినాశనమునుండి దేశాన్ని రక్షించడమే, ఇప్పటి ప్రధాన సమస్య."

భారత కమ్యూనిస్టుపార్టీ స్థాపకులలో నొకరగు కామ్రేడ్ ముజఫర్ అహమ్మద్ అనారోగ్యకారణంగా సభకు రాజాలనని చెబుతూ ఇలా సందేశ మిచ్చారు. "కాన్ఫరెన్సుకు అభినందనాలు. చైనా కామ్రేడ్స్ తమ దేశంలో నిర్మించినట్లుగా, మనంకూడా భారతదేశంలో శక్తివంతమైన పార్టీని నిర్మించెదం గాక!"

బెంగాల్ రాష్ట్రకమిటీ ఇలా సందేశమిచ్చింది. "మీ విజయాలు మాకు ఉత్సాహాన్ని ఇచ్చాయి. మాతృదేశరక్షణకు, స్వాతంత్ర్యానికి మనం భుజంభుజం కలిపి విజయవంతంగా ముందుకు పోయెదంగాక!"

"మిమ్మల నుదాహరణగా తీసుకొని మే ముత్సాహపడుతున్నాం" అంటూ ఢిల్లీ కమిటీ తన అభివందనాల తెలియజేసింది.

బొంబాయి కమిటీ, తమ సభ్యులలో నొకరగు బి. డి. పరాబ్‌ను పంపుతూ ఈక్రిందిసందేశాన్ని ఇచ్చింది. "భారత కమ్యూనిస్టుపార్టీని దేశంలో మూడవరాజకీయపార్టీగా చేయడంలో ఆంధ్రపార్టీ ముందంజ వేసింది మాకు. యావత్‌పార్టీకి మీ రుత్సాహాన్ని ఇచ్చారు. జపాను కిరాతకులకు వ్యతిరేకంగా దేశరక్షణకై ఎలా ఐక్యంగావాలో, జాతీయసంక్షోభకాలంలో మీరు తెలియజేశారు. అఖిలభారత కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెసు, పార్టీని దేశంలో ప్రప్రథమ రాజకియసంస్థగా చేయాలనే బ్రహ్మాండ కర్తవ్యాన్ని ఇచ్చింది. ఈ మహా కర్తవ్యంలో మీరు ముందంజ వేస్తారని విశ్వసిస్తున్నాం. లాల్ సలామ్స్."

బొంబాయికమిటీ తరపున వచ్చిన కామ్రేడ్ బి. డి. పరాబ్ ఇలా ఉపన్యసించాడు.

"నేను కార్మికుణ్ణి. నాకు ఇతర భాషలు అబ్బలేదు. హిందీలో మాటాడతాను. "మన పార్టీని దేశంలో మూడవపార్టీగా చేయడానికి ఆంధ్ర చాల సహాయపడింది. దేశరక్షణకు, ఫేసిస్టులను హతమార్చడానికి మీరు గావించిన ప్రబోధం, వైజ్ఞానికదళాల ద్వారా చేసిన కృషి, అధికోత్పత్తికై మీరు గావించిన కృషి మాకు ఉత్సాహాన్ని ఇచ్చింది. మీరు అధికోత్పత్తి చేయండి! తిండిలేని మా కార్మికులకు సాయపడండి! మీకు బట్టల కొరతఏర్పడింది. నేతశాల కార్మికుల తరఫున, మేము బట్టలనధికంగా ఉత్పత్తిచేస్తామని వాగ్దానంఇస్తున్నాను. (హర్షధ్వనులు) ఈనాడు అధికోత్పత్తికి అనేక ఇబ్బందులున్నాయి. ఉదాహరణకు బొంబాయిలో విద్యుచ్ఛక్తికొరత ఏర్పడింది. 30 వేల మంది నిరుద్యోగులు కానున్నారు. ఇది పోగొట్టడానికి మేమిచ్చిన ప్లానులను యజమానులు అంగీకరించలేదు. కాని పోరాడి జయించుతాం."

తమిళనాడ్ కమిటీ ఈ క్రింది సందేశానిచ్చింది.

"తమిళనాడు తరఫున విప్లవాభివందనాలు. సోదర పార్టీలైన ఆంధ్ర- కేరళ పార్టీల పోషణలో మేము వాస్తవంగా పెరిగాము. ప్రతి దశలోను మమ్మల నడివిన కామ్రేడ్ సుందరయ్యను ఆంధ్ర మాకిచ్చింది. కేరళ మంచి ఆర్గనైజర్లను ఇచ్చింది. ఆంధ్ర మా కెప్పుడూ ఉత్సాహాన్ని కల్గించుతూవుంది. పార్టీ పతాకను ప్రజలలోకి కొనిపోవటద్వారా, మీ స్థాయికి రా ప్రయత్నించుతాం. మీ ఋణం తీర్చడానికి మార్గం, తమిళనాడులో పార్టీని ప్రధాన రాజకీయ శక్తిగా తయారు చేయడమేనని భావించుతాం. ఆవిధంగా, లెనిన్-స్టాలిన్-జోషీ-మా-సి-యంగ్‌ల పార్టీకి తగిన సభ్యుల మని ఋజువుచేసికో ప్రయత్నించుతాం.

తమిళపార్టీ ఇదివరకు ఎర్రజండాను పారిశ్రామిక ప్రదేశాలకు కొనిపోయింది. మీ అనుభవమూ- మార్గమూ- అనుసరించి గ్రామాలలోకి కొనిపోతాం.

"మనకు ప్రాణప్రదమైన స్వాతంత్ర్యాభివృద్ధుల రక్షించుకొనుటలో మన రెండు రాష్ట్రాలు చారిత్రకపాత్రను ప్రదర్శించవలసియుంది. మనం వాస్తవంగా యుద్ధరంగంలో ఉన్నాం. ఫాసిస్టుదాడి ప్రమాదమున్న రాష్ట్రాలలో నున్నాం. మన బాధ్యత పెద్దదే. కాని మన పార్టీ పతాకంక్రిందకు ప్రజలను సమీకరించి ఫాసిస్టు రాక్షసులను, వారి తొత్తులను హత మార్చగలం. మనందరికీ ఇది నేడు తక్షణ కర్తవ్యం. ఈ కర్తవ్యాన్ని నెరవేర్చడానికి ప్రతివారికి మీ కాన్ఫరెన్సు ఉత్సాహమిచ్చుగాక."

ఈ సందేశాన్ని వివరించుతూ, తమిళనాడ్ సౌహార్ద్ర ప్రతినిధి కామ్రేడ్ కన్నన్. ఇంకా కొన్ని విషయాలను తెలియజేశాడు. "మీ మహిళా ఉద్యమం, మీ వైజ్ఞానిక ప్రదర్శనాలు మమ్మల నుత్సాహపరిచాయి మీ పాటలవిన్న తర్వాత (వీరికి తెలుగు వచ్చును.) ఫాసిజం మన విజ్ఞానాన్ని చంపలేదు. మన విజ్ఞానమే ఫాసిజాన్ని చంపుతుంది. అని స్పష్టమయింది. పారిశ్రామిక కేంద్రాలలో ఇదివరకు మహిళా సంఘాలున్నాయి. మద్రాసులో కూడా ఏర్పడుతున్నాయి. ఇంకా ఇతర ప్రదేశాలలో ఏర్పాటుచేస్తాం."

"ఆంధ్రపార్టీ ధనసహాయంతోనూ, ఎప్పటికప్పుడు నడుపుతూను సాయపడింది. కేరళ, నిర్మాణ విషయంలో సహాయపడింది. ఇటీవలి మద్రాసు కాంగ్రెసు ఎన్నికలలో ఆంధ్ర పార్టీ, మాకు కర్తవ్యాన్ని గుర్తింపజేసి సహాయపడింది. మీఋణం, మా రాష్ట్రంలో పార్టీని బలపరచుటద్వారా తీర్చుకుంటాం."

కేరళ రాష్ట్రకమిటీ ఈక్రింది సందేశాన్ని ఇచ్చింది. కేరళపార్టీ, కేరళ ప్రజలు, ఆంధ్ర కామ్రేడ్స్‌నుగురించి గర్వపడతారు. కృతజ్ఞత తెలుపుతారు. కేరళపార్టీ పుట్టుక, పెరుగుదల, ప్రస్తుత ఉన్నతస్థితి, ఇదంతా ఆంధ్ర పార్టీ నాయకుడయిన సుందరయ్య కృషియే. సత్యాగ్రహ నిఫలం తర్వాత దారి తెన్ను గానక కొట్టుకొనుచున్న, మా యువక దేశభక్తులకు, కమ్యూనిజమే మంచి దేశభక్తియని కామ్రేడ్ సుందరయ్య బోధించాడు. కామ్రేడ్ సుందరయ్య, ఆంధ్రపార్టీ, మమ్మలను ప్రపంచంలోని ఫాసిస్టువ్యతిరేక — స్వాతంత్ర్యకాముక ప్రజలతోబాటు నడుంగట్టేటట్లు చేశారు. ఈ ప్రపంచ సంగ్రామంలో అంతిమ విజయానికి మీతోపాటు మన పతాకను ముందుకు గొంపోతామని శపథం చేస్తున్నాం.


"మీరిచ్చిన ఉత్సాహం, కేరళ స్త్రీలు తమ కర్తవ్యాలను నెరవేర్చి, తమ దేశాన్ని—కుటుంబాన్ని, గృహాల్ని రక్షించుకొనేందుకు, ముందుకు వచ్చేటట్లు చేస్తోంది.

"మీ చారిత్రిక సమావేశానికి వచ్చిన ప్రతినిధులకు, ప్రేక్షకులకు, స్త్రీలకు, బాలబాలికలకు పిడికిలి బిగించి మేం శపథం చేస్తున్నాం: మీ గొప్ప ఆంధ్రపార్టీ నాయకత్వాన్ని అనుసరించడం, మీనుండి ఉత్సాహం పొందడం, మాకు గొప్ప అవకాశంగా భావిస్తున్నాం."

"కేరళనుండి సౌహార్ద్ర ప్రతినిధిగా వచ్చిన కామ్రేడ్ సుబ్రహ్మణ్య తిరుముప్ (అఖిల కేరళ కిసాన్ సంఘాధ్యక్షుడు) ఇలాచెప్పాడు. "కేరళలో ఆహారపదార్ధాలు తక్కువ. ఆకొరత ఆంధ్ర మొదలగు ఇతర రాష్ట్రాలు తీర్చాలి. ఈవిషయాన్ని చెప్పడానికే నన్ను ప్రత్యేకంగా పంపారు.

"మా రాష్ట్రంలో ఆహారసమస్యా పరిష్కారానికి అన్ని రాజకీయ ముఠాలవారితో కూడిన ఆహారకమిటీ లేర్పరిచాం. తాలూకా, గ్రామ సంఘాలు కూడా ఏర్పడ్డాయి. ఆహార కాన్ఫరెన్సుకూడా జరిపాం.

"దాని ఫలితంగా, జమీందార్లు, భూస్వాములు ఉచితంగా భూమినిచ్చారు. కాని ఎరువులు విత్తనాలు లేవు. దేశభక్తిని ప్రబోధించి, వీటిని సంపాదించ ప్రయత్నిస్తున్నాం. మీరు, మరి బాపకు పని సహాయపడేటంతగా అధికోత్పత్తి చేయాలి. ఆకలివల్ల, ఏదో తుక్కు తినడంవల్ల కలరా వ్యాపించి చస్తున్నారు. ఇలాంటి పరిస్థితులు జపానుకు అనుకూలం. కాఫున ఈసమస్య తక్షణం పరిష్కరించాలి. బ్రహ్మాండమైన రైతుపుద్యమం నిర్మించిన మిమ్మలను అధికంగా పండించి మాకు పంపమని అడగడానికి మాకు హక్కువుంది."



జోహార్ కామ్రేడ్ వెంకటరత్నం

జులై పదోతారీఖు. మరునాడు నూతనోత్సాహంతో కమ్యూనిస్టు మహాసభ జరుగుతుంది. మహాసభకు వచ్చే వారితో రైళ్ళు, కార్లు కిటకిట లాడుతూ, కలకలలాడుతూ, విజయనినాదాలతో మార్మ్రోగుతున్నాయి.

తెల్లవారబోతోంది. 11 వ తేదీ ప్రవేశించింది. విజయధ్వానాలతోబాటు "జిందాబాద్ కామ్రేడ్ వెంకటరత్నం" అనే నినాదం విన పడింది.

ఎవరీ వెంకటరత్నం? గుండెల్లో రాయి పడింది. ఆ స్మరణీయుడెవరురా అనిపించింది. విజయ నినాదాలమధ్య, బారులుతీరి విశాఖ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలనుండి వచ్చిన కామ్రేడ్స్ విచారవదనాలతో నగరం ప్రవేశించారు.

మహాసభ సందేశానికి, కామ్రేడ్ సుందరయ్య సందేశానికి ఎదురుచూస్తున్నప్రజలకు, ఆనాటిసభ కధ్యక్షత వహించిన కామ్రేడ్ గోపాలరావు ఇలా అన్నాడు. "కామ్రేడ్స్ ఈ సభను ప్రారంభించబోయే ముందు, ఒక విచార వార్తను చెప్పడానికి చింతిస్తున్నాము. భూపతి వెంకటరత్నం అనే కామ్రేడ్ ఏలూరు నివాసి. స్టీమ్‌లాంచిలో వస్తుండగా ఎదురుగా ఉన్న పడవకు ఢీకొని, జాతీయగీతాలు పాడుతున్న అతని గుండె చలన మాగి మనలను వీడిపోయాడు. అతనే దీక్షతో ఈ సభకు రాదలచాడో, ఏ సందేశాన్నిట వినదలచాడో, ఆట్టి దేశరక్షణ- జాతియైక్యత అనే కృషికి మనం అందరం శక్తివంచన లేకుండా పనిచేస్తాం. అప్పుడే అతని జీవితాశయాలను నెరవేర్చినవారమౌతాం. అతని జీవిత ఆశయాలను నెరవేర్చడానికి ఇన్ని వేలమంది ఒక్కసారిగా ప్రతిబూనతున్నాం." అని అనగానేవేడిరక్తం ఒక ఆశయంతో ఉడుకెత్తింది.

ఎవరీ వెంకటరత్నం? ఏలూరు నివాసి. అగర్భదరిద్రుడు. తలి దండ్రులకు ఏకైక పుత్రుడు. మరో సోదరిమాత్రం వుంది. ఆకుటుంబాని కతనే ఆధారం. ఇరవైనాలుగు సంవత్సరాలుంటాయి. వర్ధంగంలో సిపుణుడు. భార్య నిండుచూలాలు. రైతులలో—కూలీలలో పనిచేసేవాడు. పార్టీమీద నమ్మకం, దాని కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగించాలనేపట్టుదలే ఈసభకు రావాలని పురిగొల్పింది. దురదృష్టవశాత్తు, పెదఅవుటపల్లి సమీపంలో మరణించాడు. ఒక నక్షత్రం చిట్లిపోయింది!

కామ్రేడ్ వెంకటరత్నం శవం ఏలూరులో ఊరేగింపు జరిగింది. ఇదివర కలాంటి ఊరేగింపు జరగలేదు. ఎర్రజండాల మధ్య, ప్రజాభిమానం చూరగొన్న ప్రజానాయకులయిన కమ్యూనిస్టుల మధ్యనుంచి కామ్రేడ్ వెంకటరత్నం వెళ్ళిపోతున్నాడు.

వెంకటరత్నం కుటుంబాన్ని గురించి ఏమి చేశారన్న ప్రశ్నకు ఏలూరు కామ్రేడ్స్ ఇచ్చిన జవాబిది.

— "అతని కుటుంబానికి వచ్చిన నష్టమేమీలేదు. కమ్యూనిస్టు అయి పుట్టినందుకు ఆతల్లిదండ్రులెంతో సంతోషించేవారు. మనమంతా వారి పుత్రులం, పుత్రికలం. తన కొడుక్కి ఇంతపెద్ద సంఘబలం ఉందని తెలుసుకొని ఆముసలి తల్లిదండ్రులు, దుఃఖాన్ని మరచిపోతున్నారు. స్టీమ్‌లాంచి మేనేజిమెం టుకోపం వల్ల కలిగిన ప్రమాదం కనుక యజమానులచే రెండువందల రూపాయలతని కుటుంబానికి యిప్పించాం. ఆతల్లి దండ్రుల వలెనే అతన్ని కోల్పోవడం పార్టీకిచాలనష్టం!" అనిచెప్పారు.

కొంతమంది కామ్రేడ్స్ నాటి మధ్యాహ్నం కామ్రేడ్ వెంకటరత్నం కుటుంబాన్ని చూడ్డానికి, ధైర్యంచెప్పడానికి వెళ్ళారు. అనిందు చూలాలు అడుగుతీసి అడుగువేయలేక పోతూ ఉంది. ఆ విగత భర్తృక దుఃఖభారంతో కృంగిపోతూవుంది. ఆతల్లిదండ్రులు తమ ఏకైక పుత్రుని విశేషాలు చెబుతూ, అతని పనితనాన్ని చూపుతూ పొంగివచ్చే దుఃఖజలధికి అనకట్ట వేయలేకపోతున్నారు. అతని వర్ధంగిపనిలో నగిషీపని చూచి కామ్రేడ్స్ ఆశ్చర్యపడ్డారు. ఆతల్లిదండ్రులకు సానుభూతి తెల్పి ఇవతలకు వచ్చేసరికి కామ్రేడ్ శ్రీరాములు అన్నాడు — "రేపోమాపో కామ్రేడ్ వెంకటరత్నం భార్య ప్రసవించనుంది. ఉగ్గుపాలతో పోసిన భావాలు తల ముగ్గుబుట్ట అయినా పోవు. అపుట్టబోయే పాపను పెంచడంలో శ్రద్ధవహించి, అభివృద్ధికి సాయపడి, విప్లవమూర్తిలా, తండ్రి ఆశయాలు తీర్చేటట్లుగా చేయాలి. ఇంతకంటె కామ్రేడ్ వెంకటరత్నం చిరస్మరణీయుడు కావడానికి చేయవలసిన కార్యమేదీ ఉండదు."

ఒక క్రొత్త చైతన్యం కల్గింది, నూతనభవిష్యత్ ఆశాపూరితంగా గోచరించింది. కామ్రేడ్ భూపతి వెంకటరత్నం చిరస్మరణీయుడు.

జోహార్, కామ్రేడ్ వెంకటరత్నం!
జోహార్, సోదరా వెంకటరత్నం!
నీ అడుగు జాడలు మా కర్తవ్యాలను
బోధించే ఛాయాచిత్రాలు.

— డాక్టర్ రాంబాబు

యుద్ధసమీక్ష

పశ్చిమ ఖండంలో హిట్లర్ కు వ్యవధి ఈయరాదు

ఓరెల్ రంగంలో కథ అడ్డ తిరిగింది. ఓరెల్ ఉత్తరాన్నుండి, తూర్పునుండి, దక్షిణం నుండి సోవియట్ సైన్యాలు ఎదురు దాడి సాగించాయి.

ఓరెల్ — బైలోగొరాడ్‌ల మధ్య - కొద్ది రంగంలో భయానకమైన కొత్త కొత్త టాంకులకు కేంద్రీకరించి, వేలకొలది విమానాలను జర్మనీ తుప్పించిన దెందుకు?

ఓరెల్-కుర్క్స్‌లమధ్యసోవియటు సైన్యాలను చుట్టుముట్టిహతమార్చాలని, ఓరెల్- కుర్క్స్ రైల్వేలైనును పట్టుకొని, ఓరెల్ - బైలోగొరాడ్‌లకు దక్షిణానికి రైలుమార్గం కలపాలని హిట్లర్ ఉద్దేశ్యం. అందుచేతనే, "పులి"టాంకులను, అధికంగా విమానాలనుఉపయోగించాడు.

కాని రెడ్ ఆర్మీ సిద్ధంగానే వుంది. బైలోగొరాడ్‌లో కొంత గండికొట్టినా, తిరిగి సోవియట్ ఆ స్థానాన్ని ఆక్రమించుకొంది. ఇచ్చట మొత్తం ఉపయోగించిన టాంకుదళంలో 100 కి 30 'పులి'టాంకులున్నాయి. కాని విమానాలలోగాని, టాంకులలోగాని, రష్యావే మంచి రకం అని తేలింది. స్టాలిన్‌గ్రాడ్‌లోవలెనే విమాన యుద్ధ తీవ్రత వున్నా, శత్రువుకు విపరీత నష్టం కల్గింది. "రెడ్‌స్టార్" చెప్పినట్లు "సోవియట్ కె. వి. టాంకులే, జర్మన్ పులి టాంకులకంటె బలమైనవి." అని ఋజువు చేయబడింది. కుర్క్స్ - బైలోగొరాడ్‌ల మధ్య 5 లక్షలమంది పాల్గొన్న యుద్ధంలో, ఒక్కొక్క సెక్టార్‌లో నాల్గేసివందల టాంకులు పాల్గొని పోరిన ఈయుద్ధంలో, జర్మన్లకు విపరీత నష్టాలు కల్గాయి.

జర్మనునష్టాలు

మొదటి 6 రోజులలో జర్మన్లు 2601 టాంకులను, 1037 విమానాలను పోగొట్టుకున్నారు. జర్మను నష్టాలను వ్యాఖ్యానించుతూ మాస్కో రేడియో ఇలా తెలియజెప్పింది. "ప్రతి మూడు లేక నాల్గేసి నిమిషాలకు హిట్లర్ ఒక్కొక్క టాంకును పోగొట్టుకొంటున్నాడు. అంటే మాస్కో యుద్ధంకంటె 12 రెట్లు చొప్పున నష్టపోతున్నాడు. మాస్కో యుద్ధములో 1941 సంవత్సరాంతంలో 20 రోజులలో 777 టాంకులను మాత్రమే నష్టపోయాడు."

సోవియటు సంసిద్ధంగా ఉన్నదనడానికి ఇదేనిదర్శనం, ఇదివరకటిహిట్లర్ ప్లానులవలెనే ఇదీ భగ్నమవుతుందనే ఆత్మవిశ్వాసం సోవియటుకున్నది.

"ఏం జరిగినా, యుద్ధంలో ఎంత క్లిష్టదశలు వచ్చినా, హిట్లరు ఈ నాడు సాగించే (జూదమాదే) తుదిదాడి భగ్నమయి తీరుతుంది."అని "ప్రవడ" చెప్పింది, అప్పుడే "హిట్లరుప్లానులు భగ్నమయ్యాయి." అని "ఇజ్వెస్టియా" చెప్పగల్గుతోంది. అంటే, చుట్టుముట్టి హతమార్చాలనే జర్మనుప్లాను భగ్నమయింది. ఓరెల్ - బ్రియాంస్కు రైల్వేకు 10 మైళ్ళలోపలను, ఓరెల్‌కుతూర్పున 15 మైళ్లలోను సోవియటు సైన్యాలువచ్చాయి.

ఇతమార్తైనా, హిట్లరు తీవ దాడి అప్పుడే నాశనమయిందని అంచనావేయరాదు. సోవియటు ఎదురుదాడి నాపడానికిఇంకా, టాంకుల్ని విమానాల్ని, సైన్యాల్ని హిట్లర్‌రప్పించుతూనే వున్నాడు.

ఇంతవిపరీత నష్టాలమధ్య, హిట్లరెందుకు ఈ దాడిని సాగించాడు. యూరప్ అందంలో మిత్రరాజ్యాల దాడి ఆరంభం కాలం దాపేవరకు రాదని హిట్లరు అంచనా ఈలోగా, రెడ్‌ఆర్మీకి పెద్దదెబ్బగొట్టాలని అతని వూహ. ఈ నాడు స్వాతంత్ర్య ప్రియప్రజలు సోవియటు నాయకత్వాన, హిట్లరును ఉరి తారుచుచుతున్నారు. ఎక్కడున్నా దానిని త్రెంచుకోవాలని హిట్లరుఆశ. అందుకే, ఆఖరి సారి, హిట్లరు పెద్దజూదం ఆడుతున్నాడు. ఈ సారికూడ, సోవియటు నిలబడగలదనుటలో సందేహంలేదు. కాని హిట్లరు ఫాసిజానికి అంత్యక్రియలు జరిపే తిరుగుదాడిని, సోవియటు ప్రారంభించాలంటే, యూరప్‌లో పలుప్రాంతాలలో మిత్రరాజ్యాలు దెబ్బగొట్టాలి. ఆ నాడే ఆక్రమిత ప్రజలు కూడ తిరుగుబాటు చేసి దెబ్బగొట్టగలరు.

సిసిలీయుద్ధం

ఈ నాడు సిసిలీలో యుద్ధం ప్రారంభించి. రష్యాకు సహాయం చేయడంలేదా అనవచ్చు. 1000 విమానాలను, 3 వేలనౌకలను ఉపయోగించిసాగించిన ఈ దాడి, సిసిలీఆగ్నేయ భాగాన్ని కొంతవరకాక్రమించింది. సిరాకస్ మొదలైన ముఖ్యరేవు పట్టణాలను, విమానకేంద్రాలను ఆక్రమించింది. సిసిలీలో 10 వ వంతు ఆక్రమించబడింది, కటానియా అను ముఖ్య పట్టణాన్ని మిత్రసేనలు సమీపించుతున్నాయి. అప్పుడే 20వేలమందిని ఖైదీలుగా పట్టుకున్నారు. ఇంతవరకేమంతతీవ్రప్రతిఘటన లేకున్నా ముమ్ముందు రావచ్చు.

సిసిలీ యుద్ధం, ఒక రకంగా రెండవ రంగానికి ద్వారం అనవచ్చు. సిసిలీ ఆక్రమణ ఇటలీపై దాడికి దారితీయవచ్చు. అయినా వెంటనే దాడికి పూనుకుంటారని భావించం. మధ్యధరాసముద్రంలోని ఇతరదీవులను ఖాళీ చేయడానికి మిత్రరాజ్యాలు పూనుకుంటాయి. ఆతర్వాత, మిత్రరాజ్యదాడి, ప్రారంభం కావచ్చు.

ఈవ్యవధి జూచుకొనే హిట్లరు రష్యాపై బడ్డాడు. మరొక విషయం, సిసిలీదండయాత్రవల్ల రష్యాబరువుఎంతతగ్గుకుంది? ఈవిషయమై రష్యను పత్రికల ప్రముఖుల అభిప్రాయం ఇది: "యూరప్తు ప్రాన్సులో ఉన్న జర్మను టాంకులకంటె ఎక్కువ, బైలోగొరాడ్‌లో వున్నాయి. బాల్కను రాజ్యాల యావత్తులో ఉన్న జర్మను సైన్యాలకంటె ఎక్కువ, ఓరెల్ బైలోగొరాడ్ రంగంలో ఉన్నాయి." అందుచేతనే త్వరితంగా దెబ్బతీయాలి. ఇంతేకాదు. మిత్రరాజ్యాలు, రష్యానుండి 50 డివిజన్లను మరల్చగల్గినప్పుడే, సహాయపడటమవుతుంది. ఇటలీపై దండయాత్ర సాగించినా అంత పెద్ద బరువు తగ్గదు. "రష్యా ఇంకా ఒంటరిగా పోరాడుచున్నది." అని ఇల్యాఎహ్రరన్‌బర్గ అను సుప్రసిద్ధ సోవియట్‌రచయిత అనడానికి ఇదేకారణం. కాబట్టి ఈనాటి ప్రశ్న రెండవ రంగమా కాదా? అన్నది కాదు. ఎంతతక్కువ కాలంలో ఎన్నిచోట్ల యూరప్‌పైమిత్రరాజ్యాలు దండయాత్ర సాగించడం అనేదేప్రశ్న. "ఆలస్యాదమృతం విషం" అన్న సూత్రం, ఈపట్ల బాగా వర్తించుతుంది.

హిట్లర్ - టోజో - బోస్‌లకుట్ర

హిట్లరు, ముస్సోలినీలంత దెబ్బ టోజో తినలేదనుమాట నిజమే. కాని, అమెరికన్ నౌకా - విమానబలాలు పెంపొందడంవల్ల, ఆస్ట్రేలియా - అమెరికా రాకపోకలకు భంగంకల్గకపోవడమే గాకుండా, గ్వాడల్ కెనాల్ వశమయింది. ఈనాడు రాబాల్ చుట్టూవున్న రక్షణ వలయాన్ని మిత్రసేనలు భేదించుతున్నాయి. మూండాను చుట్టుముట్టడం ఇందుకొరకే. కాని జపానుఇంకాపూర్తిగబలహీనపడలేదు. రాబాల్ వశమవడానికి ఇంకా చాలకాలం పడుతుంది.

ఉన్న వ్యవధిని కాస్తా జపాను ఉపయోగించుకోవాలి. అందుచేతనే చైనాపై ఈమధ్య అది దాడి గావించింది. అందుచేతనే, అది ఇండియాపై దెబ్బ గొట్టాలని చూస్తోంది. బర్మాకు విముక్తి గల్గించనిదే, చైనాసంపూర్ణమయిన తిరుగుదాడి చేయలేదు. బర్మాలో జరిగే తిరుగుదాడి సన్నాహాలు, ప్రజా సహకారం పొందలేని సామ్రాజ్యవాద ప్రభుత్వ సన్నాహాలు. అందుచే ఈ బలహీనతను చూసుకొని, ఐక్యంగాని ప్రజలపైదెబ్బగొట్టాలని టోజోఅంచనా. అందుకే, బెర్లిన్‌నుండిసుభాన్ బోస్ హిట్లర్ ఆజ్ఞానుసారం సింగపూరులో, టోజోతో షికార్లు చేస్తున్నాడు. జపాను సహాయంతో ఇండియాకు వస్తున్నానని ప్రగల్భాలు రేడియోలో కొడుతున్నాడు.

హిట్లర్—టోజో—బోస్‌ల కుట్రను మనం భగ్నం చేయగలం. అందుకు మనం ఐక్యంగావాలి, ఆత్మవినాశకరమైన, దేశరక్షణవిధ్వంసక కార్యాలకు పూనుకోరాదు. మనం స్వాతంత్ర్యం సంపాదించాలంటే, మన సోదర చైనాకు సహాయం చేయాలంటే, ఈ క్లిష్టసమయంలో, ఐక్యమవవలసిన బాధ్యత మరింత ఎక్కువయింది. 19—7—43

—తుమ్మల వెంకటరామయ్య.

(12 వ పేజీ తరువాయి) దేశభక్తి, చైతన్యంగావించితే, ఫాసిస్టులనుండి రక్షించిన మన దేశాన్ని ఇతరులకు దానం చేస్తారా?

ట్యునీషియాలో భారత సైన్యాలరక్తాన్ని ధారవోసి ఫాసిస్టుల నడ్డగించాయి. నేడు బర్మా హద్దున అందుకేనిలిచి వున్నాయి. అలాంటి సైన్యాన్నిగురించి గౌరవభావం కల్గించాలి. సెలవుల మీద వచ్చేవారికి సన్మానం గావించి, దేశభక్తి ప్రబోధించి, నైతికశక్తి పెంపొందించాలి. దేశభక్తులు జైళ్ళల్లో ఉంటే వారి కుటుంబ విషయం ప్రజలు చూచేవారు కాదా? అలాగే దేశానికై ప్రాణా ర్పించే యోధుల కుటుంబ రక్షణకు మనం సహాయపడాలి. సైన్యంలో చేరడం గౌరవం, సైన్యంలో చేరినా తన కుటుంబాన్ని చూచే ప్రజలున్నారు, అనే నమ్మకాన్ని సైనికులకు కల్గించాలి. విజ్ఞానకార్యక్రమాలద్వారా, దేశభక్తి, శౌర్యమూ ప్రబోధించాలి. ఇవి మన ప్రధాన కర్తవ్యాలలో ఒకటి."

★

నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు మహాసభ

నెల్లూరు జిల్లా కమ్యూనిస్టుల ప్రథమ మహాసభ రాష్ట్ర కమిటీసభ్యుని సమక్షంలో జూలై 3, 4 తేదీలలో నెల్లూరులో జరిగింది. సభకు వివిధ తాలూకాలనుండి 73 మంది పార్టీసభ్యులు 60 మంది సానుభూతిపరులు హాజరయ్యారు. 3-7-43 వుదయం 9 గంటలకు అంతర్జాతీయ గీతంతో సభ ప్రారంభమయింది. సభలో కామ్రేడ్సు సుందరయ్య, మద్రాసుకమిటీ కార్యదర్శి ముత్తయగార్లు పంపిన సందేశాలు చదువబడినాయి. పిమ్మట రాష్ట్రప్రతినిధి అఖిలభారత పార్టీ నిర్ణయాలను గూర్చి 3 గంటలు రిపోర్టు యిచ్చారు.

తర్వాత జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కృష్ణరావుగారు 5 గంటలసేపు జిల్లా రిపోర్టు యిచ్చారు. సామ్రాజ్యవాద యుద్ధానికి పూర్వము, యుద్ధకాలంలోనూ, ప్రజాయుద్ధ దశలోనూ, ఆగస్టు ఘటనల పిమ్మటా మన పార్టీ, తదితర పార్టీల కార్యక్రమం యెలా వుందీ వివరించారు. ప్రస్తుతం జిల్లాలో పని చేస్తున్న వివిధ రాజకీయ పార్టీలు అవలంబించే వైఖరీ, వాటిపట్ల మన మవలంబించవలసిన వైఖరీ, స్పష్టపరచారు. వివిధ తాలూకాల ఆర్థిక, రాజకీయ, నిర్మాణ సమస్యలను చర్చించి జిల్లాకు జనరల్ కార్యక్రమము యిచ్చారు. జిల్లా గ్రామాలలో, జమీందారీ ప్రాంతాలలోనూ కూడ అధికోత్పత్తికీ, ఆహార సమస్యా పరిష్కారానికి, దేశాన్ని రక్షించేందుకు మన జాతీయ ధర్మాన్ని నిర్వర్తించాలని అందుకు మన పార్టీని ప్రజా పార్టీగా వ్యాప్తి చేయాలనీ, చేయగలమనీ చెప్పారు.

మొత్తంమీద పార్టీసభ్యులంతా తమ యొక్క లోటుపాట్లను సవరించుకొనేటట్లు చేయగలిగింది కాన్ఫరెన్సు. కామ్రేడ్ కృష్ణారావుగారి అంత్యోపన్యాసం పార్టీ సభ్యులు, సానుభూతి పరులు అందరిలోనూ నూతనోత్సాహాన్ని, కార్యదీక్షను కల్గించింది. సభకు వచ్చిన పెక్కుమంది స్త్రీ కామ్రేడ్సు, వాలంటీర్లు, బాలసంఘం కనబరిచిన వుత్సాహం నెల్లూరు జిల్లా చరిత్రలో నూతన సాంప్రదాయం. జిల్లా అన్ని ప్రాంతాలనుండీ అరుదెంచిన కల్చరల్ దళాలు వైజ్ఞానిక కార్యక్రమం ప్రదర్శించాయి. జిల్లా కాన్ఫరెన్సులో ప్రదర్శింపబడ్డ కామ్రేడ్ జోషీ చిత్రం కోవూరు తాలూకా రు. 508 లకు, కామ్రేడ్ స్టాలిన్ చిత్రము గూడూరు తాలూకా రు. 200 లకు, కామ్రేడ్ లెనిన్ చిత్రము నెల్లూరు టౌన్ కామ్రేడ్సు రు. 205 లకు, ఎర్రజండాను ఆత్మకూరు బాలసంఘం రు. 25 లకు, పాడి గెల్చారు. మొత్తం అన్ని చిత్రాలు, కలసి అన్ని ప్రాంతాలవారూ రు. 1116-2-0 కు పాడారు.

జిల్లాకమిటీ సభ్యులుగా కామ్రేడ్సు కృష్ణరావు, బి. శంకరయ్య, వి. రామకోటయ్య, ఎ. గంగాధరరావు, సి. న. సుబ్బయ్యగార్లు ఎన్నుకోబడ్డారు.

గుంటూరుజిల్లా కమ్యూనిస్టు మహాసభ

పై మహాసభ యీనెల 1, 2, 3 తేదీలలో కామ్రేడ్స్ లోకనాథం, వి. వి. సుబ్బారావు, కోటమ్మగారల అధ్యక్షతక్రింద తెనాలిలో జయప్రదంగా జరిగింది. 7 తాలూకాలనుండి 74 గురు ప్రతినిధులు, 60 మంది ప్రేక్షకులు, చర్చలలో పాల్గొని, ప్రస్తుత దేశపరిస్థితులను గురించి ముఖ్యమైన తీర్మానాలు గావించారు. జిల్లాకమిటీకి ఈక్రిందివారు సభ్యులుగా ఎన్నుకోబడ్డారు: కామ్రేడ్స్ మోటూరి హనుమంతరావు (కార్యదర్శి), మాదల వీరభద్రరావు, లావు బాలగంగాధరరావు, కొల్లా వెంకయ్య, ముత్తేవి మాధవాచారి, కాండి దేట్సు గా కామ్రేడ్స్ వెనిగళ్ళ రామకృష్ణయ్య, కంఠంనేని కోటేశ్వరరావు, ఎన్నుకోబడ్డారు.

సంయుక్త మంత్రివర్గాల యెడల, సైనికుల యెడల, మన దృక్పథం ఏమిటి?

"చేయగల్గినంత పనిచేయడం కమ్యూనిస్టు లక్షణంకాదు— చేయవలసినదంతా చేయడం బోల్షివిక్కుల లక్షణం"

పార్టీసభ్యుల రాలీలో సుందరయ్య ప్రబోధం

జులై 11 వ తేదీన, జింఖానాగ్రౌండ్సు ఆవరణలో పార్టీసభ్యుల రాలీ జరిగింది. సభ్యులు-సానుభూతిపరులు, ఇతరులు 5 వేల మంది హాజరయ్యారు. కామ్రేడ్ కడియాల గోపాలరావు అధ్యక్షత వహించారు.

కామ్రేడ్ సుందరయ్య, పార్టీసభ్యుల కుపన్యసించారు. దాని సారాంశం ఇది:

"ఆంధ్రపార్టీ, అఖిలభారత పార్టీలు, ఈనాడింత బలిష్ఠమవడానికి కారణం మననినాదాలు, సంఘానికి ఉపయోగపడుటవల్లనే. ప్రపంచయుద్ధపర్యవసానంపైననే, మన స్వాతంత్ర్యం, ప్రపంచ ప్రజాస్వాతంత్ర్యం ఆధారపడివుంది. 50 సంవత్సరాల కాంగ్రెసు పోరాటం, 10 సంవత్సరాలుగా నెహ్రూ నాయకత్వాన ఫాసిస్టు వ్యతిరేక పోరాటం, ఫాసిజాన్ని మనదేశంలో ఆహ్వానించడానికికాదు చేసింది. దేశం మనది. ఫాసిజం వల్ల నష్టపడేది మనం. సామ్రాజ్యవాదుల వాంఛలేమైనా, మన దేశాన్ని రక్షించుకోవాల్సింది మనమే. ప్రపంచ ప్రజల సహకారంతో మనం ఈయుద్ధాన్ని నిర్వహించాలి. యుద్ధాన్ని వ్యతిరేకించే పనులుచేస్తే, మనం ఫాసిస్టు అనుకూల కృత్యాలను చేస్తున్నామని వారు భావించడంలో తప్పు లేదు. దేశాన్ని రక్షించాలంటే, కాంగ్రెస్ లీగ్ ఐక్యతాపునాదిపైన—అన్నిపార్టీలతోగలిసిన జాతీయ ప్రభుత్వం కావాలి. కాని బ్రిటిషుప్రభుత్వం మనం ప్రార్థించితే జాతీయప్రభుత్వం ఈయదు. మన ఐక్యతాశక్తివల్లనే లభించుతుంది. జాతీయ ప్రభుత్వం వచ్చేవరకు యుద్ధకృషి కుంటుపరచాలనే బెదిరింపు తీర్మానం కాంగ్రెసు నాయకత్వం గావించింది. అందుచే ఆగష్టు 9 వ తేదీన జాతీయసంక్షోభం ఏర్పడింది. దేశభక్తులే దేశరక్షణను ధ్వంసంచేశారు. నాయకులు జైళ్ళలో వున్నప్పుడు జపాను అనుయాయులయిన బోస్ పార్టీ, కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ, ఇతర జపాను ఏజంట్లు, దేశభక్తుల్ని రెచ్చగొట్టి దేశరక్షణను విచ్ఛిన్నం చేశారు. దీని ఫలితం, కాంగ్రెసును అణచజూచుట, ప్రజలలో నిరుత్సాహం, నిస్త్రాణత జపాను అనుకూల భావాలు ఏర్పడుట.

ఈవిధంగా జాతీయ సంక్షోభం బయలుదేరింది. దీనికితోడు 1942 డిసెంబరులో ఆహార సంక్షోభం వచ్చింది. రాజకీయ సంక్షోభపు మరో రూపమే ఇది. దేశభక్తి పేరిట తిండి దొంగలు ధాన్యాన్ని దాస్తున్నారు. అలాంటి దొంగలయెడ మనం ముఖావం వహించం. ఆహారసమస్యా పరిష్కారాన్ని ప్రజాసహకారంలేని ప్రభుత్వమొక్కటే చేయలేదు. తిండి సమస్య పరిష్కరించకపోతే, అరాజకం ఏర్పడి దేశరక్షణ, దేశస్వాతంత్ర్యం సున్న ఔతుంది.

జపాను కాకినాడ విశాఖపట్టణం, కలకత్తా, చిటగాంగులపై బాంబులు కురిపించింది. కలకత్తాపై గావించిన దాడి, చిటగాంగ్ మొదలైన వాటిమీద నిరంతరదాడి ప్రజలమనోస్థైర్యాన్ని చెడగొట్టి దేశీయ ఆర్థిక జీవనాన్ని నాశనం చేయాలనే. కలకత్తాలో కమ్యూనిస్టుల కృషి ఫలితంగా, ప్రజలు పారిపోలేదు. ట్రాములు పనిచేశాయి. పౌరుల ఆరోగ్యం కాపాడబడింది. ఆనాడు మన కృషి లేకపోతే, జపాను ఆరకాన్‌లో గాక, బెంగాలులో వుండేది.

కాంగ్రెసు-లీగు ఐక్యత; జాతీయైక్యత; జాతీయ ప్రభుత్వం; అధికోత్పత్తి; అనే నినాదాలపై మనం పనిచేశాం. జాతీయైక్యతకు స్వయంనిర్ణయ హక్కును ప్రచారం చేశాం. స్వయం నిర్ణయహక్కు ఏమిటి?

మద్రాసు రాజధానిలో, ఆంధ్రులు, తమిళులు, కేరళీయులు మొదలైన వారున్నారు. అలాగే ఉత్తరాన సింధులు, పంజాబీలు మొదలైనవారున్నారు. కొన్నిచోట్ల ముస్లింమతాన్ని చాలమంది స్వీకరించారు. కాబట్టి ముస్లింజాతులంటున్నాం. మనం ముస్లిం జాతులను నిర్బంధించడంవల్ల ఐక్యతరాదు. బ్రిటీషు పెత్తనం ఉన్నంతకాలం, ఈహక్కును నిరాకరించడం వల్ల ఐక్యతరాదు. స్వాతంత్ర్యంరాదు. ఈ హక్కుకు, ఆటంకాలు దేశరక్షణకై పనిచేసినప్పుడే తొలగుతాయి. భారతీయులందరిచేత ఈ విషయం ఒప్పించాలి. తిండికోసం, బట్టలకోసం ఐక్యంగండని ప్రబోధిస్తున్నాం. ఈసోపానంతో జాతీయైక్యత సంపాదించి జాతీయ ప్రభుత్వం సంపాదించగలం.

ఇట్టికార్యక్రమం అవలంబించే, మనం అనేక విజయాలను సంపాదించాం. మనం బలంగా ఉన్నచోట అరాజకం తగ్గింది. మనం బలహీనంగా వున్నచోట్ల అరాజకం హెచ్చింది. ప్రభుత్వం పెట్టే ఆడ్డంకులదాటి ఉత్పత్తిని హెచ్చించాము. వివిధరంగాలలో దేశభక్తిని వేలకొలది ప్రజలకు ప్రబోధించాం. ఈ పరిస్థితిలో మరేపార్టీయైనా తుడుచుపెట్టుకపోయేదే. ప్రభుత్వనిర్బంధం, దేశభక్తుల కోపాగ్నుల మధ్య మనమీ విజయాలను సంపాదించాం. నేడాంధ్ర కమ్యూనిస్టులు 76 గురు జైళ్లలో ఉన్నారు. మొత్తందేశంలో 700 మంది కమ్యూనిస్టులు జైళ్ళలో మ్రగ్గుతున్నారు. 100 మంది యావజ్జీవశిక్షననుభవిస్తున్నారు. 4 గురు ఉరి తీయబడ్డారు.

పై కార్యక్రమం మనమొక్కరమేగాక యావత్ కాంగ్రెసుసంస్థా అవలంబించినట్లయితే, మనదేశం ఎంతకట్టుదిట్టంగా ఉండేది!

మనం బలపడ్డామని ఆత్మసంతృప్తి పనికిరాదు మనకర్తవ్యాలెన్నో ఉన్నాయి. ఆహార సమస్య పరిష్కరించాలి. ఐక్యతను స్థాపించాలి. జపానును వెనక్కితరమాలి సోవియటు, చైనాలతో సహకారం చేయాలి.

సోవియటూ, ప్రజలూ తప్పక గెలుస్తారు. కాని ఎంత త్వరలో అన్నది, మనం మన బాధ్యత తీర్చుటపైవుంది.

మరొక మూడు నెలలో ఆంధ్రలో వ్యవసాయకూలీలకు తిండీ, పనీలేక సంక్షోభం ఏర్పడుతుంది. దోపిడీలవగైరా వస్తాయి. అలాంటి సమయాలే శత్రువులకు ఆదను. అందుచే దీన్ని పరిష్కరించడానికి ప్రయత్నించడమేగాక, మన దేశసైన్యాలకు ప్రజాసహకారం బాగా ఈయాలి.

నిస్పృహ పనికిరాదు. ఆత్మ సంతృప్తి వద్దు. చేయగల్గినంత చేయడం కమ్యూనిస్టుల లక్షణం కాదు. చేయవలసిన పనినంతా చేయడమే కమ్యూనిస్టుల లక్షణం. కాబట్టి వెంటనే మనం చేయాల్సిన పనులు :



రాలీలో కామ్రేడ్ సుందరయ్య ఉపన్యసించుతున్న దృశ్యం

అఖిలపక్ష మంత్రివర్గాలకు కృషిచేయాలి. మన రాజధానిలో పరిస్థితి ఏమిటి? తమంతట తామే 35 మంది కాంగ్రెస్ యం. యల్. ఏ. లు సంయుక్త మంత్రివర్గంలో (కాంగ్రెసులేని) చేరదలచుతున్నారు. ఇది చీలికలకు కారణం అవుతుంది. మనం కోరేది కాంగ్రెసుతో గూడిన సంయుక్త మంత్రివర్గం. కాంగ్రెసునాయకుల విడుదల—ఆహారసమస్యా పరిష్కారం—పంచమాంగదళాన్ని అణచి దేశరక్షణ సాగించుట—స్వయంనిర్ణయ హక్కును అంగీకరించుట. ఈ నినాదాలతో అఖిలపక్ష సంయుక్త మంత్రివర్గాలు నెరవేర్చుతామని వాగ్దానంచేయాలి. కాని ఏకార్యక్రమాన్నికూడా బలమయిన ప్రజాఉద్యమం లేకపోతే, మంత్రివర్గాలు పరిష్కరించలేవు.

కాబట్టి కాంగ్రెసువాదుల కర్తవ్యం: కాంగ్రెసు ప్రజలలో అఖిలపక్ష మంత్రివర్గాలకై ప్రచారంచేయాలి. కాంగ్రెసేతర పార్టీలు, కాంగ్రెస్ సహకారం లేనిదే మంత్రివర్గా లేర్పరచితే బ్రిటిషువారి కీలుబొమ్మలౌతాయని గ్రహించాలి

కాంగ్రెసు నాయకులు తమ మంత్రివర్గాలలో వెంటనే చేరకపోయినను. కాంగ్రెసు సహకారం పొందితేనే, ఇతరపార్టీలు, సంయుక్త మంత్రివర్గాలను పై కార్యక్రమంతో ఏర్పాటు చేయవచ్చు. అయితే కాంగ్రెసు, మంత్రివర్గంలో చేరడానికి నిశ్చయించిన వెంటనే తమ మంత్రివర్గాన్ని రద్దుచేసి కాంగ్రెసుతో కూడిన అఖిలపక్ష మంత్రివర్గంగా ఏర్పడుటకు తమ సంసిద్ధతను ప్రజలముందు వెల్లడించాలి.

తాము మంత్రివర్గాలు ఏర్పాటుచేయడానికి పూనుకొనుచున్నప్పుడు, కాంగ్రెసులో ఏవిధంగాకూడ చీలికలుకలతలు కలిగించకూడదు. అలా కల్గించడం సంయుక్త మంత్రివర్గ నిర్మాణానికి, అది జయప్రదంగా పని సాగించడానికి అడ్డు తగులుతుందనీ గుర్తించేటట్లు చేయాలి.

సంయుక్త మంత్రివర్గాన్ని యేర్పరచడానికి, కాంగ్రెసేతర పార్టీలు గావించే ప్రయత్నాలకు కాంగ్రెసువాదులు అడ్డుపడరాదని ప్రచారం చేయాలి.

సంయుక్త మంత్రివర్గాలు కాంగ్రెసును బలపరుస్తాయి: కాంగ్రెసు నాయకుల విడుదల చేయించుట, ఆహారసమస్యను పరిష్కరించుట వగైరా ప్రజాసమస్యలకొరకు పనిచేయడానికి పూనుకొనే మంత్రివర్గాన్ని కాంగ్రెసువాదులు బలపర్చితే ఆ మంత్రివర్గం ప్రతిష్టంభనను తొలగించి ప్రభుత్వానున్నంది అధికారాన్ని గుంజుకోడానికి యెలా వుపయోగపడుతుందో వారికి నచ్చచెప్పాలి; కాంగ్రెసువాదులు ఆలా చేయక, దాన్ని వ్యతిరేకించుతూ నెగిటివ్ పంథా అవలంబించితే ఆ మంత్రివర్గమే ప్రభుత్వం చేతుల్లో పడి కాంగ్రెసును విచ్ఛిన్నంగావించడానికి, ధ్వంసంచేయడానికి యెలా సాధనమౌతుందో స్పష్టపర్చాలి. అందుచేత కాంగ్రెసువాదులందరూ అఖిలపక్ష మంత్రివర్గాన్ని యేర్పరచడానికి పూనుకోవాలనియు. అది జరిగేలోపల యితరపార్టీలుయేర్పరిచే మంత్రివర్గానికి పూర్తితోడ్పాటుయిచ్చి దానిచేత కాంగ్రెసు నాయకుల విడుదల వగైరా ప్రజాసమస్యల కొరకు పనిచేయించాలనియు, అందుకు ప్రజాభిప్రాయమును, ప్రజాఉద్యమాన్ని నిర్మించాలని కాంగ్రెసువాదులలో ప్రచారం చెయ్యాలి.

కాంగ్రెసువాదులలో బాగా మెజారిటీచేత అఖిలపక్ష మంత్రివర్గాన్ని యేర్పరచడానికి అంగీకరింపచేయకముందే, కాంగ్రెసులో చీలికలు కలుగజేసి యితర పార్టీలు యేర్పరచే మంత్రివర్గాలలో చేరరాదని అలా తయారయ్యే కాంగ్రెసువాదులకు నచ్చజెప్పి కాంగ్రెసులోని ఐక్యతను కాపాడాలి.

ఈపై పద్ధతులలో సంయుక్త మంత్రివర్గాన్ని యేర్పరచుటకు తీవ్రప్రజా ఆందోళన, ప్రజాభిప్రాయమును నిర్మించుటలో పార్టీ సభ్యులు వెంటనే పూనుకోవాలి. ఇది ప్రధాన రాజకీయ కర్తవ్యం. ఇందుకు కేవలం, ఆందోళన గావించినంతమాత్రముననే చాలదు. కాంగ్రెసువాదులను, కాంగ్రెసేతర పక్షాలను ఐక్యపర్చందే యిది సాధ్యంగాదు.

ఇతర కర్తవ్యాలతో పాటు సైన్యాలకు సహాయం చేయడం మనముఖ్య కర్తవ్యం. ఈ నాడు సైనికుల ప్రధాన కార్యం మనల్ని అణచడంగాదు. ఫాసిజంతో పోరాడటం. చైనా బ్రిటన్, అమెరికా సేనలు నేడు దేశంలో ఎందుకున్నాయి? ఫాసిజంతో పోరాడటానికి, సామ్రాజ్యవాదాన్ని రక్షించడానికికాదు. మన దేశాన్ని రక్షించడానికి. ఇండియాను రక్షించడానికే ఈ సేనలని సామ్రాజ్యవాదులు కూడా ప్రచారంచేస్తున్నారు. ఇది, వారికే నష్టం కల్గించింది. సేనల స్వభావాన్నే ఈ ప్రచారం మార్చివేసింది. ఫాసిస్టులదాడినుండి భారత దేశాన్ని కాపాడుతున్నామని, విశ్వమానవ స్వాతంత్ర్యం కొరకు పోరాడుతున్నామని, వారిలో ఒక భావన వ్యాపించింది. రెండోవిషయం, 20 లక్షలమంది రైతుబిడ్డలు కూలీబిడ్డలుగల సైన్యాన్నిమన సైన్యం అనిభావించాలి. ఈ 20 లక్షలమందిలో తగిన (మిగతా 11వ పేజీలో)

Printed and Published by Katragadda Rajagopala Rao at Prajasakti Press, Governorpet, Bezwada.

END OF ISSUE